# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - శనివారం 7 జూన్ 2025 | సంపుటి: 9 | సంచిక: 160 | పేజీలు:12 | వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


## ఖైరతాబాద్ గణేశుడి తొలి(కర్ర) పూజ




ఈ సారి 69 అడుగుల ఎత్తైన విశ్వశాంతి మహాశక్తి గణపతి విగ్రహ ఏర్పాటు 2

## కమల్‌హాసన్ నామినేషన్



2

## 15 రోజులకోసారి క్యాబినెట్

ప్రతీ నెలా మొదటి, మూడో శని వారాల్లో నిర్వహించాలని సీఎం నిర్ణయం

అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగుపెట్టించడానికేనని వ్యాఖ్య

17 నెలల ప్రజా పాలనలో 17 సార్లు మాత్రమే మంత్రివర్గ సమావేశాలు

హైదరాబాద్, మనం బ్యూరో: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతీ నెలా రెండుసార్లు క్యాబినెట్ సమావేశాలు నిర్వహించనుంది. ఈమేరకు 15 రోజులకోసారి మంత్రి మండలి ...మిగతా 2లో

## బక్రీద్ శుభాకాంక్షలు

ముస్లిం సోదరులకు, మనం దినపత్రిక పాఠకులకు, ప్రకటన కర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

- ఎడిటర్



తరతరాల కశ్మీరీల కల సాకారం

# చినాబ్ స్టీల్ బ్రిడ్జ్‌ను ప్రారంభించిన మోడీ

ఈ వంతెనపై నుంచి దూసుకుపోయిన వందే భారత్ రైలులో ప్రయాణించిన మోడీ

- ప్రపంచంలోనే ఎత్తయిన రేల్వే ఆర్చ్ బ్రిడ్జ్ ఇది
- కశ్మీర్ నుంచి కన్యాకుమారి అనేది చినాబ్ బ్రిడ్జ్‌తో వాస్తవ రూపంలోకి వచ్చినట్లయ్యిందని ప్రధాని వ్యాఖ్య






శ్రీనగర్, జూన్ 6: ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చ్ బ్రిడ్జ్.. చినాబ్ ఉక్కు వంతెనను ప్రధాని మోడీ శుక్రవారం ప్రారంభించారు. కట్ ఢా నుంచి కశ్మీర్ కు వందేభారత్ రైలు ప్రయాణించడంతో ఆ వంతెన అందుబాటులోకి వచ్చింది. అత్యంత దుర్లభమైన శివాలిక్, పీర్ పంజాల్ పర్వత శ్రేణుల గుండా కశ్మీర్ లోయకు రైలు ఏర్పాటు చేయాలన్న బ్రిటిష్ కాలం నాటి ప్రణాళిక మోడీ క్రియాశీలతతో పూర్తవడం విశేషం. కట్ ఢా-శ్రీనగర్ మధ్య వందే భారత్ రైలుతో పాటు దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెన (కేబుల్ బ్రిడ్జి)ను ...మిగతా 2లో

## జీ-7కు ఆహ్వానం అందింది

మన ప్రధానికి కెనడా ప్రధాని ఫోన్ 2

## బీఆర్ఎస్ కొరివి దయ్యాలను

# తరిమికొట్టాలె

## అది దయ్యాల రాజ్య సమితి



దేశ పునర్నిర్మాణంలో తెలంగాణ పేద ప్రజలను భాగస్వాములను చేస్త

మూసీ నదిని ప్రక్షాళన చేసి గోదావరి జలాలతో నింపుత

వాసాలమర్రిని దత్తత తీసుకుని ఇండ్లన్నీ కూలగొట్టిండ్రు

టీటీడీ లాగే వైటీడీ బోర్డు ఏర్పాటు చేస్త

భువనగిరి ప్రతినిధి, జూన్ 6 (మనం న్యూస్): భువనగిరి ప్రజలు సహకరిస్తే తెలంగాణను 10 ఏండ్లలో వన్ ట్రిలియన్ ఎకానమీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గం, తిరుమలగిరి గ్రామంలో సుమారు 1051.45 కోట్ల రూపాయల విలువచేసే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ బంగారు తెలంగాణ ముసుగులో పదేండ్లు దోచుకున్న బీఆరెస్ వాళ్లా నన్ను ప్రశ్నించేది, వాసాలమర్రిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇండ్లన్నీ కూలగొట్టారని దుయ్యబట్టారు. పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదు. యాదగిరిగుట్ట వద్ద అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. పాపాలు చేసినందునే మీ పరిస్థితి ఈ విధంగా మారింది. తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకులే చెప్పారు. బీఆర్ఎస్ కాదది దెయ్యాల రాజ్య సమితి అని ఎద్దేవా చేశారు. కొరివి దయ్యాలను తెలంగాణ పొలిమేరల వరకు తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటా....అందుకు కార్యకర్తల సహకారం కావాలని కోరారు. తెలంగాణ పేద ప్రజలు దేశ పునర్నిర్మాణంలో భాగస్వాములు అయ్యేలా నిలబెడతానని, జపాన్, సింగపూర్ సరసన రాష్ట్రాన్ని నిలుపుతానని అన్నారు. దేశంలో వందేళ్లలో ఎవరు చేయని విధంగా మొదటిసారి కులగణను చేపట్టి రాష్ట్రంలో 56.36% బలహీన వర్గాలు ఉన్నారని లెక్కలు తీశామన్నారు. విద్యా, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తున్నామన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడంలో భాగంగా ఉచిత బస్సు ...మిగతా 2లో

## రేవంత్‌తో మీనాక్షి భేటీ

పార్టీ సమావేశాల్లో నేతల అభిప్రాయాలపై వివరణ

తాజా రాజకీయ పరిణామాలు, క్యాబినెట్ విస్తరణపై చర్చ 2

## కేటీఆర్‌కు సుప్రీం నోటీసులు

కాంగ్రెస్ నేత ఆత్రం సుగుణ పిటిషన్‌పై విచారణ

4 వారాల్లో సమాధానం చెప్పాలని ధర్మాసనం ఆదేశం



హైదరాబాద్, మనం ప్రతినిధి: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 వేల కోట్ల అవినీతికి పాల్పడిందంటూ గతంలో తీవ్ర ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈ ఆరోపణలకు సంబంధించి ఆయనపై నమోదైన కేసులో ఈ పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆ పార్టీ నాయకురాలు ఆత్రం సుగుణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్‌పై కేసు నమోదైంది. అయితే, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ కేటీఆర్ తెలంగాణ ...మిగతా 2లో

## మెజార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యేల

# పనితీరు బాగలేదు

ఈ నెలలోనే క్యాబినెట్ విస్తరణ

పీసీసీ కార్యవర్గం కూడా..

కేసీఆర్‌ను రక్షించే విధంగా

ఘోష్ కమిషన్‌కు ఈటల సమాధానం

మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్,మనం బ్యూరో: తెలంగాణ క్యాబినెట్ విస్తరణ, పీసీసీ కార్యవర్గం ప్రకటన ఈ నెలలోనే పూర్తయ్యే అవకాశం ఉందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మెజార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదనీ, వాళ్ల పనితీరును బేరీజు వేసుకోవాలని సూచించారు. శుక్రవారం గాంధీభవన్‌లో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేతలంతా పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని సూచించారు. అధికారంలో ఉన్నప్పుడు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తే పార్టీ మరోసారి అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణం జరగాలనీ, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. ఉచిత బస్సు నుంచి సన్న బియ్యం వరకు అనేక ...మిగతా 2లో

## కణతపై తుపాకీ పెట్టినా

# నిజాలే చెప్త

కాళేశ్వరం ప్రాజెక్టులో నా పాత్ర లేదు • క్యాబినెట్ నిర్ణయాలనే అమలు చేసిన

ప్రాజెక్టు సమాచారమంతా కేసీఆర్, హరీష్ రావు దగ్గరే ఉంది

రూ.63 వేల కోట్లతో తయారైన ప్రతిపాదన రూ.82 వేల కోట్లకు పెరిగింది

పీసీ ఘోష్ కమిషన్ విచారణకు హాజరైన మాజీ మంత్రి ఈటల



2

## బీజాపూర్‌లో మరో ఎన్‌కౌంటర్

తెలంగాణ రాష్ట్ర కమిటి సభ్యుడు అడెల్లు అలియాస్ భాస్కర్ మృతి

వరుసగా రెండో రోజూ ఎదురుకాల్పులు



7

# తగ్గేదేలే

బనకచర్లపై ఎంతవరకైనా పోరాడుతం

నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తం

ప్రాజెక్టు నిర్మాణాన్ని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అడ్డుకోవాలి

సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 2

# పాక్ చేతికి తాళాలు

ఐరాస ఉగ్రవాద నిరోధక కమిటీల్లో ఆ దేశానికి కీలక పదవులు

ఉగ్రవాదానికి కేరాఫ్‌గా ఉన్న దాయాదికి 'భద్రత' కమిటీలకు నాయక బాధ్యతలివ్వడం ఆశ్చర్యం

ఫలించని పాక్ మరో స్కెచ్



న్యూయార్క్, జూన్ 6 : దొంగ చేతికి తాళాలిచ్చినట్టే చేసింది ఐక్యరాజ్య సమితి. ప్రపంచంలోనే ఉగ్రవాదానికి కేరాఫ్‌గా ఉన్న పాకిస్తాన్ కు ఆ ఉగ్రవాదులను కట్టడి చేసే పలు బాధ్యతలను కట్టబెట్టడం ఈ సామెతనే తలపిస్తుంది. ఐరాస భద్రతా మండలి ఉగ్రవాద నిరోధక కమిటీకి వైస్ ఛైర్మన్ గా దాయాది ఎంపికైంది. దీనితో పాటు తాలిబన్ల ఆంక్షల కమిటీ నాయకత్వం కూడా ఆ దేశానికే దక్కడాన్ని ప్రపంచమంతా ఆశ్చర్యపోయి చూస్తోంది. ఈ రెండు కమిటీల్లో లభించిన కీలక పదవులతో ఆ దేశం చాలా మంది ఉగ్రవాదులను నిషేధిత జాబితా నుంచి తప్పించే ప్రయత్నం చేయనుంది. పాక్ నుంచి మనదేశంపైకి చొరబడుతున్న ఉగ్ర సంస్థలకు, ఉగ్రవాదులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకొనే ప్రమాదముంది. మనను రకరకాలుగా ఇరుకున పెట్టే చర్యలనూ చేపట్టవచ్చు. గతంలో నలుగురు హిందువులను ఉగ్రవాదుల జాబితాలో చేర్చేందుకు పాకిస్థాన్ తీవ్రంగా ప్రయత్నించింది. మిగతా దేశాలు.. ఆ ప్రతిపాదన వెనక కుట్రను గమనించి తిరస్కరించాయి. మళ్లీ అలాంటి ప్రయత్నాలకు పాక్ పాల్పడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ...మిగతా 2లో




# చినాబ్ స్టీల్ బ్రిడ్జ్‌ను ప్రారంభించిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

కూడా ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా చినాబ్, అంజీ వంతెనలపై పరుగులు తీసిన వందేభారత్ రైలులో మోడీ ప్రయాణించారు.

### అతన్ని కూడా పొట్టనబెట్టుకున్నారు..

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధాని ప్రసంగిస్తూ.. చినాబ్ వంతెన ప్రారంభోత్సవం జమ్మూకశ్మీర్ పురోగతికి ప్రతిబింబమని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా.. కశ్మీర్లో అభివృద్ధిని ఆపలేరని చెప్పారు. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ లను ప్రస్తావిస్తూ ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పామని పునరుద్ఘాటించారు. 'మన పొరుగు దేశం పర్యాటకానికి, మానవత్వానికి వ్యతిరేకం. మన పర్యాటకాన్ని దెబ్బతీసి పేదల పొట్టగొట్టాలని చూస్తోంది. కుటుంబాన్ని పోషించుకునేందుకు ఆదిల్ హుస్సేన్ గుర్రం మీద పర్యాటకులను తీసుకెళ్లే పని చేసుకునే పోనీవాలా. ఆ రోజు ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడాడు. అతడినీ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకోవడం విచారకరం. కశ్మీర్లో పర్యాటకాన్ని ధ్వంసం చేయాలని, దేశంలో అల్లర్లు సష్టించాలని పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయక ప్రజల ప్రాణాలు పొట్టనబెట్టుకున్నారు. దానికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ తో మన శక్తిని శత్రువుకు చూపించాం. పాక్ నాయకత్వానికి నిద్ర పట్టకుండా చేశాం' అని మోడీ తెలిపారు.

### తరతరాల కశ్మీరీల కలను సాకారం చేసినం..

'భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి చినాబ్ బ్రిడ్జ్ ఒక ప్రతీక. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం పర్యాటక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ బ్రిడ్జ్ నిర్మాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా.. మాతా వైష్ణోదేవి ఆశీర్వాదంతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో భారత రైల్వే నెట్ వర్క్ తో కశ్మీర్ కూడా అనుసంధానమైంది. ఇక కశ్మీర్ నుంచి కన్యాకుమారి అనేది వాస్తవ రూపంలోకి వచ్చినట్లయ్యింది. ఈ రోజు కోసం అనేక తరాలు ఎదురుచూశాయి. సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా 8వ తరగతి నుంచే ఈ ప్రాజెక్ట్ కోసం కలలు కన్నారు. ఇప్పుడు భాజపా ప్రభుత్వం దాన్ని నెరవేర్చింది'' అని ప్రధాని మోదీ

### ఎన్నో విశిష్టతలు దీని సొంతం..

రెలు మార్గం ద్వారా భారత్ లోని మిగతా ప్రాంతాలతో కశ్మీర్ ను అనుసంధానించేందుకు చేపట్టిన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే ప్రాజెక్టులో ఈ వంతెన ఒక భాగం. చినాబ్ నదీ జల మట్టం నుంచి 359 మీటర్ల ఎత్తులో దీన్ని నిర్మించారు. దీని పొడవు 1,315 మీటర్లు. ఇప్పటివరకు చైనాలోని బెయిపాన్ నదిపై ఉన్న షుబాయ్ రైల్వే వంతెన (275 మీటర్లు ఎత్తు) పేరుతో ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. పారిస్ లోని ప్రఖ్యాత ఈఫిల్ టవర్ కన్నా ఇది 30 మీటర్లు ఎక్కువ. అతివేగం, భూకంపాలు, వరదలు, బాంబు పేలుళ్లను సైతం తట్టుకునేలా అత్యాధునిక సాంకేతికతతో దీనిని నిర్మించారు. వంతెన జీవితకాలం దాదాపు 120 ఏళ్లు. దీనిపై గరిష్ఠంగా 100కి.మీ. వేగంతో రైలు వెళ్లే అవకాశం ఉంది. 1.31 కి.మీ. మేర విస్తరించిన దీని నిర్మాణానికి కేంద్రం సుమారు రూ.1,486 కోట్లు ఖర్చు చేసింది. అలాగే 28వేల టన్నుల ఉక్కును వినియోగించారు.

## జీ-7కు ఆహ్వానం అందింది

**ఢిల్లీ, జూన్ 6:** కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్ కు ఆహ్వానం అందింది. ప్రధాని మోడీకి కెనడా ప్రధాని మార్క్ కార్నే ఫోన్ చేసి సదస్సులో పాల్గొనాలంటూ ఆహ్వానించారు. ఈ విషయాన్ని మోడీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. కార్నేతో ఫోన్లో మాట్లాడటం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన ఆయన్ను అభినందించినట్లు తెలిపారు. 51వ జీ-7 సదస్సుకు కెనడా ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటూ వస్తున్నారు.

## ఆగస్టు 3న నీట్ పీజీ పరీక్ష

**ఢిల్లీ, జూన్ 6:** నీట్ పీజీ-25 ప్రవేశ పరీక్షను ఆగస్టు 3న నిర్వహించేందుకు సుప్రీంకోర్టు శుక్రవారం అనుమతి ఇచ్చింది. నేషనల్ ఎగ్జామినేషన్ బోర్డ్ ఈ కొత్త తేదీని ప్రతిపాదించగా సుప్రీం ఓకే చెప్పింది. ఒకే షిఫ్ట్ లో పరీక్షను నిర్వహించాలని ఇటీవల కోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్ఈబీ అభ్యర్థన మేరకు పరీక్ష నిర్వహణ తేదీని జూన్ 15 నుంచి ఆగస్టు 3కు మార్చుకునేందుకు వీలు కల్పించింది.

## కమల్ హాసన్ నామినేషన్

**చెన్నై, జూన్ 6:** విలక్షణ నటుడు, ఎంఎన్ఎం(మక్కల్ నీది మయ్యం) పార్టీ వ్యవస్థాపక నేత కమల్ హాసన్ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి తమిళనాడు సీఎం ఎంకే. స్టాలిన్, మంత్రి ఉదయ నిధి స్టాలిన్ హాజరయ్యారు. ఇటీవల తన చిత్రం 'థగ్ లైఫ్' ఈవెంట్లో కన్నడ భాషపై ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. దాంతో బుధవారం వేయాల్సిన రాజ్యసభ నామినేషన్ ను కమల్ వాయిదా వేసుకున్నారు. అయితే, థగ్ లైఫ్ చిత్రం గురువారం విడుదలవడంతో నేడు నామినేషన్ దాఖలు చేశారు.

## పాక్ చేతికి తాళాలు

(మొదటి పేజీ తరువాయి)

### ఫలించని పాక్ స్కెచ్..

వాస్తవానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఉగ్రవాద నిరోధక కమిటీ ఛైర్మన్ పదవిపై పాక్ కన్నేసింది. చివరకు వైస్ ఛైర్మన్ హోదాతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే తాలిబన్ ఆంక్షల కమిటీ పగ్గాలను దక్కించుకోవడం, ప్రస్తుత సమయంలో పాకిస్థాన్ కు కలిసొచ్చే అంశమే. తాలిబన్లతో ఇస్లామాబాద్ సంబంధాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఇటీవల కాలంలో అఫ్గానిస్థాన్.. భారత్ కు దగ్గరవుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో మనను కాదని తాను ఆఫ్ఘానిస్తాన్ కు దగ్గరయ్యేందుకు ఈ ఆంక్షల కమిటీ ఛైర్మన్ పదవిని పాక్ ఉపయోగించుకోనుంది.

# తగ్గేదేలే



**హైదరాబాద్, మనం బ్యూరో:** అంతర్రాష్ట్ర జల విధానాలు, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తోందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఏపీ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం మంత్రి ఉత్తమ్ మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం గోదావరిపై నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం తెలుపుతూ కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, నిర్మలా సీతారామన్‌కు ఇప్పటికే లేఖలు రాశామని వెల్లడించారు. ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదనీ, వస్తే అన్ని నిబంధనలు పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తామని చట్టం ప్రకారమే ముందుకెళతామని కేంద్ర మంత్రి పాటిల్ హామీ ఇచ్చారని తెలిపారు. ఏపీ ఉల్లంఘనలను పూర్తిగా లేఖల్లో వివరించాం. చట్టవిరుద్ధంగా ఏపీకి కేంద్రం సహకరిస్తుందని అనుకోవట్లేదు. తెలంగాణకు అన్యాయం జరిగితే ఎంత వరకైనా పోరాటం చేస్తాం. వెనక్కి తగ్గేదేలే అని మంత్రి స్పష్టం చేశారు. ఏపీ నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేలా కేంద్ర మంత్రులు అడ్డుకోవాలని కోరుతున్నా...కృష్ణాలో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే బీఆర్ఎస్ పదేళ్లు సహకరించింది. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 724 టీఎంసీలు ఏపీకి వెళితే బీఆర్ఎస్ హయాంలో 1254 టీఎంసీలు తరలించారని ఆరోపించారు. కాళేశ్వరానికి వృథా ఖర్చు చేయకుంటే కృష్ణా ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవి. తుమ్మిడిహట్టి దగ్గర కాకుండా మేడిగడ్డ వద్ద కట్టడం వల్ల రూ.68 వేల కోట్లు కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనపు ఖర్చు అయింది. ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా, కృష్ణా నీళ్లలో అప్పుడు మోసం చేసి ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు నాటకాలు ఆడుతున్నారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## మెజార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యేల పనితీరు బాగలేదు

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అయితే, ప్రభుత్వ పనితీరుకు తగిన ప్రచారం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది ఎమ్మెల్యేలు తమ పనితీరును సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందనీ, స్థానిక ఎన్నికల్లో మెరుగైన ఫలితాల కోసం ఎమ్మెల్యేలు కృషి చేయాలన్నారు. శాస్త్రీయంగా కుల సర్వే చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందనీ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. చిన్నచిన్న సమస్యలు ఉన్నా పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌ను రక్షించేందుకే బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరంపై పీసీ ఘోష్‌కు ఇచ్చిన సమాధానం ఉందని ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం విమర్శించారు.

## రేవంత్‌తో మీనాక్షి భేటీ

**హైదరాబాద్, మనం బ్యూరో:** సీఎం రేవంత్ రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఆమె భేటీ అయ్యారు. గత పది రోజులుగా పార్టీ నేతలతో మీనాక్షి వరుస సమావేశాలు నిర్వహించారు. వారు చెప్పిన సమస్యలు, అభిప్రాయాలను సీఎంకు వివరించారు. పార్లమెంటు నియోజక వర్గాలకు సంబంధించి అలాగే, అసెంబ్లీకి సంబంధించి నేతలతో ఉమ్మడి జిల్లాలకు కొంత మంది పరిశీలకులను నియమించారు. వారందరితో వరుసగా సమావేశమైన మీనాక్షి ఆ సమావేశాల్లో పార్టీ పరిస్థితిపై నేతలు వెలిబుచ్చిన అభిప్రాయాలు, పార్టీ పటిష్ఠతను అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు సమాచారం. మీనాక్షి ఇటీవల కొన్ని నియోజకవర్గాల సమీక్ష సందర్భంగా నేతలు ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకున్నారు. దాంతో పాటు ఆధిపత్య పోరుకు సంబంధించిన ఫిర్యాదులు సైతం ఆమెకు అందాయి. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి జిల్లాలు, నియోజకవర్గాలలో నేతలు సోషల్ మీడియాలో చాలా వీక్‌గా ఉన్నారనీ, చాలా మందికి అసలు సోషల్ మీడియాపై కూడా అవగాహన లేదనీ, ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు కూడా లేవని పేర్కొన్నారు. ఈ విషయాలన్నింటినీ సీఎం రేవంత్ రెడ్డికి వివరించిన మీనాక్షి పరిష్కారమార్గాలను చూపాలని కోరారు.

## ఖైరతాబాద్ గణేశుడి తొలి(కర్ర) పూజ

- ఈ సారి 69 అడుగుల ఎత్తైన విశ్వశాంతి మహాశక్తి గణపతి విగ్రహాల ఏర్పాటు

**హైదరాబాద్, జూన్ 6:** ఖైరతాబాద్ మహాగణపతి ఈ సంవత్సరం భక్తులకు విశ్వశాంతి మహాశక్తి గణపతి రూపంలో దర్శనమివ్వనున్నాడు. ఇక్కడ జరిగే మహాగణపతి 71వ వేడుకలకు నిర్జల ఏకాదశి సందర్భంగా కర్ర పూజ(తొలిపూజ) జరిగింది. ఈ పూజతో, ఉత్సవాలు అధికారికంగా ప్రారంభమైనట్లే భావిస్తారు. ఈ సందర్భంగా, నిర్వాహకులు ఈ ఏటి గణేశుడి విగ్రహం నమూనా చిత్రాన్ని విడుదల చేశారు. ఉత్సవ కమిటీ తెలిపిన వివరాల ప్రకారం.. ఖైరతాబాద్‌లో 69 అడుగుల ఎత్తైన మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు.

## 15 రోజులకోసారి క్యాబినెట్

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం లేకుండా వేగం పెంచాలనీ, అందుకే రెండు మూడు నెలలకోసారి కాకుండా క్షేత్ర స్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా క్యాబినెట్‌లో సమీక్షించాలని నిర్ణయించారు. మంత్రులతో ఎప్పటికప్పుడు చర్చించేందుకు వీలుగా రెండు వారాలకోసారి మంత్రి మండలి సమావేశం ఉండేలా ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. దీంతో ఇకపై ప్రతీ నెలా మొదటి, మూడో శని వారాల్లో క్యాబినెట్ భేటీ నిర్వహించే విధంగ ఆలోచన చేస్తున్నారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఇప్పటి వరకు 17 క్యాబినెట్ భేటీలు జరిగాయి.

# కణతపై తుపాకీ పెట్టినా నిజాలే చెప్త

**హైదరాబాద్, మనం బ్యూరో:** కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్, నిర్మాణం విషయంలో తన పాత్ర ఏమీ లేదని మాజీ మంత్రి, బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. అప్పటి ఆర్థిక శాఖ మంత్రిగా క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలను మాత్రమే తాను అమలు చేశారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ కమిషన్ విచారణకు ఈటల శుక్రవారం హాజరయ్యారు. బీఆర్ఎస్ హయంలో ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన నేపథ్యంలో ఈటలను కమిషన్ ముందుగా సిద్ధం చేసిన ప్రశ్నావళితో విచారించింది. విచారణకు హాజరైన అనంతరం ఈటల మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కాళేశ్వరం సమాచారమంతా అప్పటి సీఎం కేసీఆర్, సాగునీటి శాఖ మంత్రి హరీష్ రావు వద్దనే ఉంది. ఇందులో ఆర్థిక శాఖ పాత్ర పెద్దగా లేదని చెప్పారు. సాగునీటి శాఖ నుంచి వచ్చిన వచ్చిన ప్రతిపాదనల మేరకే నిధులను విడుదల చేసినట్లు స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో నా పాత్రేమీ లేదు. రీ డిజైనింగ్ కోసం క్యాబినెట్ సబ్ కమిటీని కేసీఆర్ ఏర్పాటు చేశారు. దీనికి అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు ఛైర్మన్‌గా ఉన్నారు. నీటి లభ్యత అంశాన్ని దృష్టిలో పెట్టుకుని మేడిగడ్డ ఆనకట్ట నిర్మాణం చేపట్టారని ఈటల వెల్లడించారు. ఆనకట్టల నిర్మాణం సాంకేతిక నిపుణులకు సంబంధించిన అంశం. ఈ నిర్మాణంపై రాజకీయ నాయకులకు ఏమీ తెలియదు. రూ.63 వేల కోట్లతో మొదట కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రతిపాదన చేశారు. ఆ తరువాత అనేక కారణాలతో ప్రాజెక్టు వ్యయం రూ.82 వేల కోట్లకు పెరిగింది. ఇవాళ కమిషన్ ఆర్థికపరమైన అంశాలపై ప్రశ్నలు అడిగింది. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలపై ఆర్థిక శాఖ ప్రమేయం ఉందా? అని అడిగారు. దీనిపై ఆర్థిక శాఖకు ఏమాత్రం సంబంధం లేదు. ఇది పూర్తిగా ఇరిగేషన్ శాఖకు సంబంధించినది. నా కణతపై తుపాకీ పెట్టినా సరే...నిజమే మాట్లాడుతా. తప్పొప్పులు ఎవరివో తెలంగాణ ప్రజలు తేలుస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రిపోర్టులు బయటపెట్టాలి. కాళేశ్వరం అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దని ఈటల పేర్కొన్నారు. కాళేశ్వరం అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దు. ప్రాజెక్టు నష్టాలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ ప్రాజెక్టు తన మానసపుత్రిక అని కేసీఆర్ వందల సార్లు చెప్పారు. తెలంగాణ సమాజం నన్ను 25 ఏళ్లుగా చూస్తోంది. ఏ పార్టీలో ఉన్నా, ఏ పదవిలో ఉన్నా నైతిక విలువలు పాటించానని ఈ సందర్భంగా ఈటల స్పష్టం చేశారు.

### కాళేశ్వరంపై అన్ని కోణాల్లో విచారించిన కమిషన్?..

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ సందర్భంగా పీసీ ఘోష్ కమిషన్ ఈటలను అన్ని కోణాల్లో విచారించినట్లు సమాచారం. సాంకేతిక కమిటీ, క్యాబినెట్ కమిటీ సిఫార్సులు మీకు తెలుసా ? కాళేశ్వరం కార్పొరేషన్‌ను ఎందుకు ఏర్పాటు చేశారు ? రీ డిజైన్ గురించి మీకు తెలుసా ? ప్రాజెక్టు లొకేషన్‌ను తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారు ? బ్యారేజీల నిర్మాణంలో ఆర్థిక క్రమశిక్షణ లోపించిందా ? అని ఘోష్ కమిషన్ ఈటల ప్రశ్నించినట్లు సమాచారం. ఈ ప్రశ్నలకు ఈటల డాక్యుమెంట్ల రూపంలో సమాధానాలిచ్చారు.

## కేసీఆర్‌ను కాపాడుతోంది రేవంతే

- ఇప్పటి వరకు ఒక్క కేసైనా వేయలేదు...ఇదే నిదర్శనం
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్, మనం బ్యూరో:** కేసీఆర్ జైలుకు పోకుండా కాపాడుతోంది సీఎం రేవంత్ రెడ్డేనని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. కేసీఆర్ అవినీతి పాలనపై ఇప్పటి వరకు ఒక్క కేసు కూడా వేయలేదనీ, తన ఆరోపణలకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలపై మొదటి సంతకం చేసిన సీఎం క్యాబినెట్‌లో ఎందుకు ఆమోద ముద్ర వేయలేక పోయారని ప్రశ్నించారు. కేసీఆర్ అవినీతి పాలనపై రేవంత్ సర్కార్ చర్యలు తీసుకోలేకపోతే సీబీఐ విచారణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం అవినీతిలో విజిలెన్స్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను విస్మరిస్తే జరిగే భవిష్యత్ పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రేవంత్ ప్రభుత్వం ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను ఆరు నెలల్లో పూర్తిగా ఇస్తామని హామీ ఇచ్చిందనీ, రైతు భరోసా రూ.9120 కోట్లు ఎగ్గొట్టారని విమర్శించారు. ఈసారి ఖరీఫ్‌లో కూడా భరోసాను ఎగ్గొడతారన్న భయంలో ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.1800 కోట్ల ఆత్మీయ భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలనీ, నిరుద్యోగుల బకాయిలు రూ.25,200 కోట్లను ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## కేటీఆర్‌కు సుప్రీం నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో ఆయనకు అనుకూలంగా తీర్పు వెలువడింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఆత్రం సుగుణ సుప్రీంకోర్టు తలుపు తట్టారు. ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం, ఈ పిటిషన్‌పై ప్రతివాదిగా ఉన్న కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది. అయితే, దీనిపై నాలుగు వారాల్లోగా తమ స్పందన తెలియజేయాలని కేటీఆర్‌ను ఆదేశిస్తూ, తదుపరి విచారణను ధర్మాసనం వాయిదా వేసింది.



## సోయి లేని ప్రభుత్వం..

### దాశరథి శత జయంతిని ప్రభుత్వం నిర్వహించకపోతే? మేమే నిర్వహిస్తం

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్, మనం ప్రతినిధి:** తెలంగాణ మట్టిలో పుట్టిన మాణిక్యం, స్వాతంత్ర్య సమరయోధుడు దాశరథిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత దుయ్యబట్టారు. తెలంగాణ సోయి ఏమాత్రం లేని ప్రభుత్వం తెలంగాణను పాలిస్తుండటం విచారకరమన్నారు. శుక్రవారం దాశరథిని నిర్బంధించిన ఖిల్లా రామాలయంను ఆమె సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. దాశరథి శత జయంతి సందర్భంగా ఆయన గొప్పతనాన్ని రేపటి తరాలకు తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించాలని తాను పలు సందర్భాల్లో ప్రభుత్వాన్ని కోరామన్నారు. అయినా దున్నపోతు మీద వానపడ్డట్టుగా ప్రభుత్వం తీరు ఉందన్నారు. జులై 22న దాశరథి శత జయంతి ఉందని.. ఇప్పటి నుంచి ఆయన జయంతి రోజు వరకైనా ఉత్సవాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. దాశరథి స్ఫూర్తిని ప్రతిబింబించేలా కార్యక్రమాలకు రూపకల్పన చేయాలన్నారు. దాశరథి శత జయంతి ఉత్సవాలపై ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణ ప్రకటిస్తుందో జూలై మొదటి వారం వరకు వేచి చూస్తామన్నారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించకుంటే జులై 21, 22 తేదీల్లో తెలంగాణ జాగృతి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున దాశరథి శత జయంతి వేడుకలు నిర్వహిస్తామన్నారు.

# బీఆర్ఎస్ కొరివి దయ్యాలను తరిమికొట్టాలె

(మొదటి పేజీ తరువాయి)

సౌకర్యం కల్పించడమే కాకుండా, 600 బస్సులను స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇచ్చి వారు వ్యాపార రంగంలో రాణించే విధంగా చేశామని, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, పాఠశాల యూనిఫామ్ కుట్టే బాధ్యతలను మహిళలకు అప్పగించమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, గతం నుండి పేదోడు ఇందిరమ్మ ఇండ్లలోనే ఉంటున్నాడని చెప్పారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామని, ఎట్టి పరిస్థితులలో గంధమల్ల రిజర్వాయర్ ను పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ అన్ని వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునే విధంగా 100 నియోజకవర్గాలలో 20వేల కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని చెప్పారు.ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ప్రైవేట్ రంగంలో లక్ష ఉద్యోగాలు కల్పించామన్నారు. ఆరు నూరైన మూసీ నదిని ప్రక్షాళన చేసి గోదావరి నది జలాలతో మూసిని నింపుతామని తెలిపారు. గత 10 ఏళ్లలో గత ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులపై 2 లక్షల కోట్లు ఖర్చు చేస్తే ఎస్ఎల్బీసీకి, డిండికి నిధులు ఎందుకు ఇవ్వలేదని? ఎందుకు పూర్తి చేయలేదని ?ముఖ్యమంత్రి ప్రశ్నించారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ కు టిటిడి లాగే వైటిడి (యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్)బోర్డ్ ని ఏర్పాటు చేసుకోబోతున్నామని, తిరుపతిలో పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం మాదిరిగానే ఇక్కడ చేపట్టే ప్రభుత్వ వైద్య కళాశాలను యూనివర్సిటీ స్థాయికి తీసుకెళ్తామని, అలాగే విద్యాసంస్థలను యూనివర్సిటీ స్థాయికి తీసుకెళ్లి దేశంలోనే గుర్తింపు ఉన్న యూనివర్సిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. గత ప్రభుత్వం యాదగిరిగుట్ట మీద ఎవరు నిద్రించకూడదని నిషేధం విధిస్తే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ నిషేధాన్ని తొలగించి గుట్టపైకి వెళ్లే విధంగా ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం ద్వారా 80% ప్రజలకు కడుపునిండా అన్నం పెడుతున్నామని, సన్న బియ్యం పై 11,000 కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్కరికి ఆరు కేజీల బియ్యం ఇస్తున్నామని చెప్పారు.దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న గంధమల్ల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను 574 కోట్లతో చేపట్టి పూర్తి చేయనున్నామని, రిజర్వాయర్లో ఎక్కువ గ్రామాలు ముంపునకు గురికాకుండా రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.4 టీఎంసీలకు తగ్గించి 60 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా రూపొందించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ఎస్ఎల్బిసి,డిండి ప్రాజెక్టుల



తో పాటు, కృష్ణా నదిపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రజక్టులను చేపట్టలేదని చెప్పారు.తమ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో నిర్మాణంలో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు .ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునియదిగానీబ కాలువ అన్నింటిని పూర్తి చేస్తామని, అయితే లిఫ్ట్ ఇరిగేషన్ల కింద భూసేకరణను పూర్తి చేసే బాధ్యతను సంబంధిత శాసనసభ్యులు తీసుకోవాలన్నారు.. గత ప్రభుత్వం డిండి కి ఎక్కడినుండి నీరు తీసుకోవాలో గుర్తించలేక పోయిందని, అలాంటిది తాము 1800 కోట్ల రూపాయలతో ఎదుల రిజర్వాయర్ నుండి డిండి ప్రాజెక్టును మొదలు పెట్టబోతున్నమని, తమ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ప్రపంచంలోనే అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి ఎస్ఎల్ బి ని పూర్తి చేస్తామని చెప్పారు. తుమ్మడి హట్టి ప్రాజెక్టుకు నీళ్లు తీసుకువచ్చిన విధంగానే ,గంధమల్లకు నీళ్లు తీసుకువచ్చి సకాలంలో పూర్తి చేస్తామని. చెప్పారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, సన్న బియ్యంతో పేదవాడికి రెండు పూటలా అన్నం పెడుతున్నామని, ఇచ్చిన వాగ్దానాలే కాకుండా, ఇవ్వని వాటిని కూడా నెరవేరుస్తున్నామని, ఆలేరు నియోజకవర్గంలో మిషన్ భగీరథ కింద ప్రతి ఇంటికి మంచినీరు ఇవ్వనున్నమని, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో తాగునీటితో పాటు, ఇండ్లు , డ్రైనేజిలు అన్ని కట్టిస్తామని తెలిపారు.

భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి చేస్తున్న పథకాలను వివరించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నియోజక వర్గంలో ఏ ఎం ఆర్ పి కింద మిగిలిపోయిన 10 కిలోమీటర్ల ఉప కాలువ పనులకు నిధులు ఇచ్చి పూర్తి చేయాలని, తుర్కపల్లి మండలానికి ఇండస్ట్రియల్ పార్కు మంజూరు చేయాలని, గుండాల కాల్వపనులకు నిధులు మంజూరు చేయాలని, బొమ్మలరామారంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు తీర్చాలని, కష్టాల్లో ఉన్న మదర్ డైరీని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి 574.56 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గంధమల్ల రిజర్వాయర్ పనులకు శంకుస్థాపన చేశారు.

200 కోట్ల రూపాయలతో నిర్మించే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి, యాదాద్రి భువనగిరి జిల్లా లో 183 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో ఒకటో వార్డు నుండి 12వ వార్డు లలో 25.5 50 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, బిటి రోడ్లు, స్ట్రాం వాటర్ డ్రైనేజీ పనులకు పనులకు , 7.50 కోట్ల రూపాయల వ్యయంతో కొలనుపాక లో చేపట్టనున్నహెచ్ఎల్ బి నిర్మాణ పనులకు, 6 కోట్ల రూపాయల వ్యయంతో కల్వలలో చేపట్టే హెచ్ ఎల్ బి నిర్మాణ పనులకు, మోట కొండూరు మండల కేంద్రంలో 8.25 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణానికి.. యాదగిరి గుట్ట మండలం దాతర్ పల్లి గ్రామంలో 22.75 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం పనులకు, 21.14కోట్ల రూపాయల వ్యయంతో ఆలేరు నియోజక వర్గంలో సి ఆర్ ఆర్, ఎం ఆర్ ఆర్ పనులతో చేపట్టే బిటి రోడ్ల పనులకు , ఆలేరు మార్కెట్ యార్డులో 2.75 కోట్లు రూపాయల వ్యయంతో చేపట్టనున్న 2500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం పనులకు శంకుస్థాపన చేశారు.

# వాక్ ఇన్ ఇంటర్వ్యూలు..
# బ్యాక్ టూ హోం...

**నిరుద్యోగులతో కార్పొరేట్ సంస్థల చెలగాటం**

## చెప్పేది ఒకటి... అక్కడ ఉండేది మరోకటి
## తప్పుడు సమాచారాలు
## తిప్పలు పడుతున్న నిరుద్యోగులు






హైదరాబాద్, జూన్ 6(మనంన్యూస్): నిరుద్యోగుల జీవితాలతో ఫేక్ఐటీ కంపెనీలు, జాబ్కన్సల్టెన్సీలు చెలగాటం ఆడుతున్నారు. తప్పుడు సమాచారాలు, సంబంధం లేని పోస్టులు పెట్టి నిరుద్యోగులకు ఆశ చూపుతూ వారి భవితంతో చెలగాటమడుతున్నారు. ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని నోటిఫికేషన్లు జారీ చేసి...తీరా అక్కడి వెళ్లాకా మీకు సంబంధించినవి కాదంటూ నిరాశకు గురిచేస్తున్నారు. జాబ్ కొట్టి ఇంటికి ఆసరాగా నిలబడుదామన్న ఆశ వారికి కన్నీళ్లను మిగుల్చుతుంది. పోటీ పడే ప్రపంచంలో జాబ్ వెతుక్కోవడానికి పలు రకాల జాబ్ వెబ్సైట్లను ఆశ్రయిస్తున్నారు. దాన్ని ఆసరాగా తీసుకొని పలు కన్సల్టెన్సీలు అత్యుత్సాహంతో పనికిమాలిన జాబ్నోటిఫికేషన్లు జారీ చేస్తున్నారు. దీంతో జాబ్నోటిఫికేషన్ పడిందని సంబురంతో ఆ కంపెనీకి వెళ్లగా అక్కడ మీ ఎడ్యుకేషన్కు జాబ్ కాదని వేరే ఎడ్యుకేషన్ చేసిన వారికి జాబ్లు కల్పిస్తామని ఆ కంపెనీలు చెప్పడంతో తెల్లముఖం వేశారు. ఇందంతా ఎక్కడో కాదు...గోపన్ పల్లి లోని విప్రో ఐ టి కంపెనీ వద్ద జరిగిన సంఘటన.

**అసలు ఏం జరిగిందంటే...**

కంచి గచ్చుబౌలి గోపన్ పల్లి లోని విప్రో ఐ టి కంపెనీకి సంబంధించి నౌకరి సైట్ లో ఉద్యోగుల భర్తీకి నోటిఫికేషన్ వేసింది. నాన్ వాయిస్ ఉద్యోగానికి 60 పోస్టులు ఉన్నాయంటూ ప్రచారం చేసింది. అయితే జాబ్ నోటిఫికేషన్ పడిందని ఇంటర్వ్యూలకు వందల మంది నిరుద్యోగులు అక్కడికి చేరుకున్నారు. తీరా కంపెనీ యాజమాన్యం నోటిఫికేషన్ బీటెక్ విద్యార్థులు అర్హులు కారని, డిగ్రీ చదివిన వారు మాత్రమే అర్హులని చెప్పారు. మరీ నౌకరి వెబ్సైట్లో ఇలా ఎందుకు పెట్టారని వారిని ప్రశ్నించగా మేము సరిగానే ఇచ్చామని వారు తప్పుగా నోటిఫికేషన్ పెడితే మేమేం చేయాలంటూ బుకాయించారు. పొద్దున్నుంచి తిండిలేక ఉద్యోగం కోసం పడిగాపులు కసిన నిరుద్యోగులు నిరాశతో వెనుదిరిగారు.ఎంతో కష్టపడి జాబ్ వస్తుందన్న ఆశతో ఉన్న వాళ్లకి చివరికి అసహనం, కన్నీళ్లను మిగిల్చాయి. ఇక్కడ తప్పుడు ఎవరిదో తెలియదు కానీ ఇలా తప్పుడు సమాచారాలను పెట్టడం వల్ల నిరుద్యోగులు బలి అవుతున్నారు. ఇలాంటి తప్పుడు సమాచారాలను చేరవేస్తున్న వెబ్సైట్లపై చర్యలు తీసుకోవాలని అక్కడికి వచ్చిన నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

## కబ్జాకు గురి కాకుండా ప్రభుత్వ భూములను కాపాడాలి

- కేవీపీఎస్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్



హుజురాబాద్, జూన్ 6(మనం న్యూస్): జమ్మికుంట మండలం అంకుషాపూర్ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 570లో ప్రభుత్వ భూములను కబ్జాకు గురి కాకుండా కాపాడాలని కోరుతూ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ శుక్రవారం తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి టిడిపి ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి 180 గజాల చొప్పున ప్రభుత్వ భూమిని ఇచ్చినట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం అండదండలతో కొంతమంది వ్యక్తులు నాయకులు ఒక మూటగా ఏర్పడి ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూశారని, కొంతమంది ప్రభుత్వ భూమి భూమిని కబ్జా చేసి అక్రమ కట్టడాలు కడుతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని లేనియెడల కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## భూ భారతి చట్టం రైతులకు వరం



- భూ సమస్యల పరిష్కారం కొరకే భూ భారతి రెవెన్యూ సదస్సులు: తహసీల్దార్ సైదులు

రంగారెడ్డి, జూన్ 6(మనం న్యూస్): అచ్చంపేట మండలంలోని రంగాపూర్ గ్రామంలో శుక్రవారం భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, తెలంగాణ రాష్ట్రానికి భూ వివాద రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడం కోసం భూభారతి చట్టం రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ సైదులు అన్నారు. భూ సమస్యలు ఉన్నవారు దరఖాస్తులు చేసుకున్న వెంటనే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.75 దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఐ శివకుమార్ టైపిస్టు మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్, గంగాధర్, రాము, అంజి, నర్మద, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతోనే భూ సమస్యలు పరిష్కారం



చేవెళ్ల, జూన్ 6(మనం న్యూస్): గతంలో భూ సమస్యలు పరిష్కారం కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ప్రస్తుత భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా ఆ సమస్యలు పరిష్కారమవుతున్నాయనీ తహసిల్దార్ క్రిష్ణయ్య అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి వార్డులో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ భారతి నూతన చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తా మన్నారు. అనంతరం రైతుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి,వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎక్కువగా తప్పుల సవరణలు, విరాసత్, ఇతర అంశాల విష యంలో రెవెన్యూ సదస్సులను సంప్రదిస్తున్నట్టు తెలిపారు. ఈ సదస్సులలో పరిష్కారం అయ్యే అంశాలను ఇక్కడే పరిష్కరించి ప్రొసీడింగ్స్ అందజేస్తున్నట్టు తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, మాజీ వార్డు సభ్యులు రవీందర్ గౌడ్,గ్రామస్తులు జగన్ గౌడ్, సత్యం, నరసింహులు, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు



తంగళ్ళపల్లి, జూన్ 6(మనం న్యూస్): తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మరియు బద్దనపల్లి లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రెండు గ్రామాలలో మొత్తం72 అప్లికేషన్లు రాగా తంగళ్ళపల్లి 17, బద్దనపల్లి 55 వచ్చాయని ఎమ్మార్వో జయంత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దినేష్, మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

- జిల్లా వైద్య అధికారి వెంకటేశ్వర రావు



రంగారెడ్డి, జూన్ 6(మనం న్యూస్): గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా, చురుకుగా ఉంటారని రంగారెడ్డి జిల్లా వైద్య అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం సరూర్ నగర్ లోని పిహెచ్సిలో కరుణోదయ సొసైటీ ఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 55 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతము కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలింతలు రక్తహీనతకు గురవు తుంటారని, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పేద మధ్యతరగతి గర్భిణీలకు కరుణోదయ సొసైటీ ఎన్జీవో శ్రీమంతం చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతినెల తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అర్చన, డాక్టర్ పూర్ణిమ, ఏఎన్ఎంలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెలా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అన్న ప్రసన్న కుమారి**



రామగుండం, జూన్ 6 (మనం న్యూస్): రోగ లక్షణాలు లేకపోయినా ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అన్న ప్రసన్న కుమారి. ఈ మేరకు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం రామగుండం పట్టణ ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ, నిత్యం అపరిశుభ్ర పరిస్థితుల్లో పని చేసే పారిశుద్ధ్య కార్మికులు వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రతి నెలా పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రామగుండం నగర పాలక సంస్థ తరపున ఔట్ పేషంట్ కార్డులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు షాదిక్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, ఎన్వీరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్లు శ్వేత, ఊర్మిళ, ప్రియదర్శిని సానిటరీ జవాన్ సోమేశ్వర్ రెండు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట



రంగారెడ్డి, జూన్ 6 (మనం న్యూస్): సరూర్ నగర్ మండలం కొత్త పేట లో గల నల్ల పోచమ్మ దేవాలయం లో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో టి పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ ,అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ తోట నర్సింహా యాదవ్, వైస్ ప్రెసిడెంట్ తోట కొమురయ్య యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ తోట మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం



రంగారెడ్డి, జూన్ 6(మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో సరూర్నగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ అనురాధ ఘనంగా సన్మానించి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలోనే అత్యుత్తమ నైపుణ్యత గల ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. ప్రభుత్వం కూడా విద్య పై దృష్టి సారించడం వల్ల అత్యుత్తమ ఫలితాలు సాధించగలుగుతున్నామని అన్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 979 మార్కులు సాధించిన మదియా తహసీన్ ను , 950 మార్క్ లు సాధించిన పి. దార్తీ లను సన్మానించారు. ప్రభుత్వ కళాశాలలో బోధన బాగుంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ కళాశాలలోని చేర్పించాలని కోరారు. ప్రతి విద్యార్థి పట్ల అత్యుత్తమ శ్రద్ధ కనబరుస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ కనపరుస్తున్నట్లు తెలిపారు. అడ్మిషన్లు ప్రారంభమయ్యావని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు రామకృష్ణ, చంద్రయ్య, మేరీ ,లలిత తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి



చేవెళ్ల, జూన్ 6(మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల అధికారి ఎల్. పురందాస్ అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊరెళ్ల వార్డులో గల ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో నైపుణ్య అభివృద్ధి పెంపొందించేలా, విద్యార్థులు అన్ని రంగాలలో రాణించేలా బోధనాభ్యాస ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే బోధనాభ్యాసన ప్రక్రియలు, విద్యార్థుల అభివృద్ధి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. వారిలో విశ్వాసం పెంపొందించి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అదనపు సౌకర్యాల కల్పనకు కృషి

- క్రీడలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యత
- సమ్మర్ కోచింగ్ ముగింపు వేడుకలలో మధు యాష్కీ గౌడ్




రంగారెడ్డి, జూన్ 6 (మనం న్యూస్): సరూర్నగర్ స్టేడియంలో క్రీడాకారులకు అదనపు సౌకర్యాల కల్పనకు ప్రభుత్వంతో మాట్లాడుతాను అని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ అన్నారు. శుక్రవారం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో విద్యార్థులకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించడం జరిగిందని వివరించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని వివరించారు. సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో అదనపు సదుపాయాలు కల్పనకు ఏం చేస్తానని ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ తోనూ మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోచ్ల కొరత ఉందని.. రిటైర్డ్ అయిన వాళ్ళ స్థానంలో కొత్త వారిని నియమించే విషయంలో ప్రభుత్వంతో మాట్లాడుతానని పేర్కొన్నారు. సరూర్నగర్ స్టేడియంలో జిమ్ పరికరాల ఏర్పాటు ,యోగా శిక్షకులను ఏర్పాటు చేయిస్తామన్నారు. పది రోజుల్లో స్పోర్ట్స్ కిట్స్ ను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. స్టేడియం చుట్టూ ప్రహరీ నిర్మించే విషయంపై మెట్రో ఎండి ఎన్. వి. ఎస్. రెడ్డి, మధుయాష్కీ ఈ సందర్భంగా మాట్లాడారు.

మద్యం తరంగా ఆగిపోయిన ప్రహరీని పూర్తిస్థాయిలో నిర్మించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించగా ఎండి కూడా అనుకూలంగా స్పందించి వారి అధికారులను పంపిస్తానని పేర్కొనడం జరిగింది. అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్ ఫుట్బాల్, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, బాడ్మింటన్, బాక్సింగ్, స్కేటింగ్ తదితర క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తో కలిసి మధు యాష్కీ మెడల్స్ ను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి , కోచ్ అసోసియేషన్ అధ్యక్షులు దంతి వినోద్ కుమార్ గౌడ్, జనరల్ సెక్రెటరీ జె.రాజశేఖర్ రెడ్డి , కోచ్ లు ఎం.వి ఫణి కిషోర్, స్వర్ణలత, రవీందర్, సైదులు, సాయి రెడ్డి, సమీరా బేగం, రమాదేవి, మార్కెట్ కమిటీ దాము మహేందర్ యాదవ్, శ్రావణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## నీకు నీవే లేకుండా పోతున్నావు



ఎప్పుడుపడితే అప్పుడు
ఎలాపడితే అలా ప్రేమని ఖర్చు పెట్టకు.
కాలానికి పలుచనై పోతావు
అమాంతం దేన్నీ కౌగిలించుకోవద్దు
దూరంపై నమ్మకం ఉంచు
దగ్గరై కొన్ని బలపడతాయి.

లోపల మాటలన్నీ కోసిచ్చి
ఖాళీగా మిగలకు
పరువుకి రెండు మాటలని దాచి ఉంచుకో

బాధ్యత తీరినా
నీకు నీవే చాకిరీలో మునగొద్దు
లెక్కచెప్పే రోజున లెక్కకు రాదిది

సొంత ఇష్టాలతో మాట్లాడుకో
నిజాలు బయటకొస్తాయి
సంతోషాలని పరిచయం చేస్తాయి.

ఇప్పటివరకూ ఖర్చు పెట్టిన
మనసు, కాలం, ప్రేమ తాలూకా మిగిలింది
ఆలోచిస్తే నీకు నీవే లేకుండా పోతున్నావు
ఎప్పుడుపడితే అప్పుడు
ఎలాపడితే అలా ప్రేమని ఖర్చుపెట్టకు.
నీ కోసం కొంత దాచి ఉంచుకో.

**- చందలూరి నారాయణరావు**
9704437247

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు**
**manamlekhalu@gmail.com**
**మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.**
**- ఎడిటర్**

# సాహిత్య యోధుడు దాశరథి రంగాచార్య



తెలంగాణ సాయుధ పోరాటానికి మండే కాగడా అతడు. సాహిత్య సాగరంలో ఎగిసే కెరటం అతడు. తెలంగాణ అస్థిత్వ పోరాటానికి ప్రత్యక్ష సాక్షి అతడు. నవతరాన్ని చరిత్ర పుటల్లోకి తొంగి చూసేలా చేసిన నవలా కారుడు అతడు. మట్టిమనుషుల, మహోజ్వల వారసత్వాన్ని పోరాట పటిమను, ఆత్మార్పణలు, త్యాగాలను, ఆవిష్కరించిన సాహిత్య యోధుడతడు. తెలంగాణ సాంస్కృతిక జీవనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన కథకుడు, చరిత్రకారుడు అతడు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని చూసి జడుసుకొని, ఆమహా చరిత్రను వక్రీకరించి, తెలంగాణ మాట ఎత్తితే పిడుగై ఎక్కడ మీద పడుతుందో అని ప్రశ్నించిన ఆంధ్ర పాలక ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించిన అక్షరాయుధం అతడు. 12 సంవత్సరాల వయసులోనే పాఠశాల నుంచి బహిష్కరించబడిన నిజాం వ్యతిరేకి అతడు. ఎక్కడా చదువు కోవడానికి వీలు లేదని, హుకుం జారీ చేసినప్పుడు, గ్రంథాలయాల్లోనే గడిపిన పుస్తక ప్రేమికుడతడు. వట్టికోట నవలా వారసునిగా, చారిత్రాత్మక జీవన చిత్రాలను, ఈ తరానికి అందించిన, వసుధైకకుటుంబ సాహితీ యోధుడు అతడు. తెలంగాణ యవనిక పై యాసకు జీవం పోసిన విజేత అతడు. ఆదర్శం ఆవేశం, అక్షరం, ఈ మూడు ఉన్నప్పుడే, సమాజమైనా వ్యక్తి అయినా గెలుపుబాటలో పయనిస్తాడని నినదించిన విజేయుడు అతడు. నిజాం పోరాటాన్ని పదునెక్కించిన ఉద్యమ దివిటీ అతడు. నిత్యనూతన మొదుగుపూల బాటవేసి, జీవన వేదం ను ప్రకటించిన మహోన్నతశక్తి అతడు.

తన జీవితమే జనపదంగా ప్రజలను మైమరపించిన మాయ జలతారు అతడు. అవిశ్రాంత అమృత వాక్ ప్రవాహం, కల్గిన ఆ చల్లని ఆ వెన్నెల పేరే.. 'దాశరథి రంగాచార్య'. జననిని, జన్మ భూమిని మరువని దాశరథి రంగాచార్య 1928 ఆగష్టు 24 న నేటి మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరులో, విద్వాన్ వెంకటాచార్య, వెంకటమ్మలకు జన్మించాడు. చిన్నతనంలోనే విప్లవ భావాలు కల్గిన రంగాచార్య పాఠశాల వయసులోనే మనం బానిసలు గా బ్రతుకుతున్నామని, దేవాలయాలలో సమావేశాలు పెట్టి నిజాం దౌర్జన్యాలను ఎండగట్టాడు. ఆనాటి నిరంకుశ ప్రభుత్వం తెలంగాణలో ఎక్కడా చదవడానికి వీలు లేదని బహిష్కరించింది. తన తండ్రి తనను 'రాజద్రోహి' అన్నాడు, దాశరథి రంగాచార్యులు ఎంతగానో మథనపడ్డాడు. ఆంధ్ర మహాసభ ఉద్యమంతో ప్రభావితమైన రంగా చార్యులు కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. ఖమ్మంలో గ్రంథాలయ ఉద్యమాన్ని ఉధృతం చేసిన అతడు, తర్వాత గార్లలో ఎన్నో సమావేశాలు, నిజాం వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించాడు. తదుపరి కాలంలో అతడు హైదరాబాద్ లో చదువుకొనసాగించి న్యాయ శాస్త్రంలో పట్టా పొందాడు. తన సోదరుడు కృష్ణమాచార్యను పోలీసు నిర్బంధంలో భాగంగా జైలులో వేసినప్పుడు ఉద్యమానికి తన అవసరం ఉందని నమ్మి తాను సాయుధ శిక్షణకు వెళ్తున్నానని తన తల్లికి వివరించాడు. తండ్రి కుటుంబ కలహాలతో దూరమయ్యాడు, అన్న జైలు పాలయ్యాడు, ఇంట్లో ముగ్గురు సోదరీమణులు ఇలాంటి పరిస్థితులలో ఎవరూ దేశం కోసం, రాష్ట్ర విముక్తి కోసం ఆలోచించరు. కానీ రంగాచార్య ఉద్యమం అవసరం తనకు ఎంతైనా ఉందని నీలాంటి ఎంతో మంది తల్లులు గర్భశోకాలు అనుభవిస్తున్నారని, అన్న జైలులో క్షేమంగా ఉంటాడని నేను సాయుధ దళంలోకి వెళ్తున్నానని నీకు ఎప్పటికైనా ఒక కొడుకు మాత్రం ఉంటాడని, ధైర్యం చెప్పి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న ధీరత్వం అతనిది.

రంగాచార్య సాయుధ పోరాటంలో ఎన్నో సార్లు పోలీసు తూటాలనుండి తప్పించుకున్నాడు. జైలుకు వెళ్ళాడు. సాయుధ పోరాటంను కళ్ళారా చూసి రజాకార్ల అకృత్యాలకు బలి అయిన విప్లవ వీరుల్ని చూసి గుండెల్లో బడబాగ్ని రగిలింది. పోలీస్ యాక్షన్ అయ్యే వరకు సభలు - సమావేశాలు పోరాటాలతోనే జీవించాడు.



సమాజశ్రేయస్సే నా మతం అని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, మానవత్వంలో సమానత్వాన్ని కోరుకున్న వ్యక్తి దాశరథి రంగాచార్య ప్రతీ కమ్యూనిస్టు నాస్తికుడు కావాల్సిందే కానీ, ప్రతి నాస్థికుడు కమ్యూనిస్టు కాలేడన్నాడు. బైబిల్-వేదాలు-దాస్కాపిటల్‌ను ఒకే చోట పెట్టిన వాణ్ణి , నేను కమ్యూనిస్టును కాదని ఎవరన్నారు అని ప్రశ్నించాడు. తాను ఒక్కడే ఒక సైన్యంగా, వేయిగొంతుకల నినాదంగా ప్రజ్వరిల్లి పోరాటపథాన సాగిపోయిన సైనికుడు రంగాచార్య.

పోలీస్ యాక్షన్ అనంతరం వట్టికోట ఆళ్వారు స్వామి రాసిన ప్రజల మనిషి గంగు నవలల తర్వాత ఆ కోవలో తెలంగాణ మాండలిక యాసలో రచనలు చేయాలని సంకల్పించి చిల్లరదేవుళ్ళు రచించి నవలా కారుడిగా , చిల్లర దేవుళ్ళ రంగాచార్య గాని ప్రఖ్యాతి గాంచాడు. తన సోదరుడు కవితా పంథాను ఎంచుకుంటే తాను మాత్రం, నవల, కథా, పంథాను ఎంచుకొని సాహిత్య రత్నమై వెలుగొందాడు. తాను చేసిన రచనలు అన్నీ విస్తృతమైన పుటలతో నిక్షిప్తమైనవే.సాయుధపోరాటంలో భూస్వాముల, పెత్తందార్ల, దొరల గడీల నుంచి గుంజుకున్న భూములన్నీ, పోలీస్ యాక్షన్ తర్వాత మళ్ళీ ఊర్ల మీద పడి ఏవిధంగా భూమిల్ని లాక్కున్నారనే విషయాన్ని తెలియ జేస్తూ రాసిన నవల జనపథం. 'మోదుగుపూలు' ఆరి పోయేరంగు కాదని, ఒక సారి చూస్తే మనసులో ముద్రించుకునే పువ్వు అని, తెలంగాణ సాంస్కృతిక కలర్ అని చెప్పే రంగా చార్య తన ఆత్మకథను తలపించే విధంగా ఉంటుంది. కానీ ఆత్మకథ రాసుకునేంత గొప్ప వాడిని కాదని వినమ్రంగా చెప్పుతారాయన.

వేదాలు చదివితే అర్థం కావు అనే స్థితి నుండి వేదాలు పఠించండి, అని అందరికి అర్థమయ్యేరీతిలో వేదాల్ని సరళ వచనంలో రాసి లోకానికి అందించాడు. రామాయణం-భారతం-భాగవతాలను తనదైన శైలిలో అనువదించి పాఠకలోకానికి అందించిన మహనీయుడు రంగాచార్య. పుట్టిన ఊరంటే ఎంతో ప్రేమ ఉన్న రంగాచార్య తన గ్రామం గురించి రాసిన కవితాత్మక మాటలు

**'మంచిగంధపు చెక్క మా ఊరు గూడూరు**
**చూడవస్తిరా మీరు చూసి పోలేరు,**
**మనువాడ వస్తిరా మరిచి పోలేరు**
**వెన్నెల చేనుల వసంత పూవులా**
**మోదుగు పూవులా, కంది చేనులా,**
**జనుము చేనులా తోస్తుంది మాఊరు'**

అని ఊరి మీద మమకారాన్ని, ఆప్యాయత, అనురాగాలను మనసు లోతుల్లోనుంచి వచ్చిన మానస తరంగాలుగా ఈ పంక్తులు కనిపిస్తాయి. తనను ప్రభావితం చేసిన వ్యక్తులలో కారల్ మార్క్స్, గాంధీజీ, కృష్ణమాచార్య అని వినమ్రంగా చెప్పుతారాయన. తనకు ఇష్ట రాజకీయ నాయకుడు రావినారాయణ రెడ్డిని ఎంతగానో అభిమానించిన వ్యక్తి రంగాచార్య. 1951-57 వరకు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేసిన రంగాచార్య 1957 చివరలో మున్సిపల్ సూపరిడెంట్‌గా ఉద్యోగంలో చేరాడు. చివరకు తన పదవీ విరమణను 1988లో మున్సిపల్ అస్టెంట్ కమీషనర్ గా పదవీ విరమణ చేశాడు.

**రచనలు :**

1963లో - శ్రీ మద్రామాయణంను తెనుగీకరించి వాల్మీకి రామాయణాన్ని వ్యాఖ్య సహితంగా ప్రచురించారు. 1963లో చైనాలో యుద్ధమేఘాలు కమ్ముకున్న సందర్భంలో 'రణభేరి' కవితా సంకల నానికి సంపాదకుడిగా ఉండి దేశ సౌభ్రాతృత్వాన్ని వేనోళ్ళ పొగిడేలా ప్రచురించాడు. 1971-లో తెలంగాణ ప్రజా పోరాటంలో భాగమైన 'మోదుగుపూలు', 1974లో 'రానున్నది ఏది నిజం' 1976లో 'జనపదం', 1978లో 'శరతల్పం'లో దైవమే మానవుడని విశ్వసించేలారచన చేశాడు. 1988లో పాలకుల అన్యాయాన్ని అసమానతలు రాజకీయ అవినీతిని 'దేవదాసు' ఉత్తరాలతో ప్రశ్నించాడు. 1995లో 'శ్రీమహా భారతం' - 1999లో 'జీవనయానం', 2000లో 'చతుర్వేదసంహిత' అని నాలుగు వేదాలను అక్షరాస్యులకు అందుబాటులో వ్యవహారికంలో చేసిన అద్భుత రచన. 2001లో 'అమృత ఉపనిషత్తు' 2004లో 'అమృతం గమయ' 2010లో 'భారతీయ ఆధ్యాత్మిక వాదం'పై అనేక రచనలు లిఖించిన అక్షరాయుధుడు అతడు. వేదాలను బ్రాహ్మణులే చదవాలి అనే నినాదాన్ని వ్యతిరేకించాడు. అతడు 1969లో రాసిన చిల్లరదేవుళ్ళు నవల నాటకంగా...సినిమాగా ప్రదర్శించబడి, ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు పొందడం వారి రచనా శక్తికి దక్కిన గౌరవం. ఇన్ని రకాలుగా పోరాటంతో పాటు సాహిత్యాన్ని సేద్యం చేసి సరికొత్త గ్రంథాలను, చరిత్ర సత్యాలను నిక్షిప్తం చేసిన రంగాచార్యకు తెలంగాణ ప్రజలు సర్వదా కృతజ్ఞులై ఉంటారు. ఇన్ని రకాలుగా ప్రజాపోరాటాలు, రచనా వ్యాసాంగం చేసి వేద పారాయణం, కమ్యూనిజం, నవల, కథ, కవిత్వ - అనువాద ప్రక్రియలలో అడుగు పెట్టి తెలుగు సాహిత్యానికి శాశ్వత కీర్తిని తెచ్చి పెట్టిన అభ్యుదయ వాది రంగాచార్య . సాహితీ మిత్రుల చేత వెండి కిరీటంతో సన్మానించ బడిన దాశరథి రంగాచార్యులు, అవార్డులకోసం సాహిత్యాన్ని ప్రేమించ లేదని, అక్షర యజ్ఞం చేయడం కోసమే రచనా ప్రక్రియ మొదలుపెట్టాను అని చెప్పిన రంగాచార్య జూన్ 7 - 2015 న ఈ లోకాన్ని వదిలిపెట్టి వెళ్ళాడు. తెలుగు భాష బ్రతికి ఉన్నంత వరకు చిరంజీవిగా, స్మరణీయుడి గా తెలుగు ప్రజలగుండెల్లో జీవించి, తెలుగు సాహిత్యానికి దివిటీగా వెలుగొందుతాడనడంలో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు.

**(నేడు దాశరథి రంగాచార్య వర్ధంతి)**

**- డా. మెంతబోయిన సైదులు**
9010910956

# చేప మందులో సైన్స్ ఉందా?



మృగశిర నెల ప్రారంభం కాగానే ఆస్తమా రోగులు హైదరాబాద్ లోని బత్తిని సోదరులు ఇచ్చే చేప ప్రసాదం కోసం ఎదురు చూస్తారు. ఏటా కొన్ని లక్షల మంది ఈ ప్రసాదాన్ని భారీ క్యూలైన్లలో నిలబడి స్వీకరించారు. ఉబ్బసం(ఆస్తమా) వ్యాధిగ్రస్తులకు ఇది దివ్య ఔషధంగా భావిస్తారు. కొన్ని దశాబ్దాలుగా వాళ్లు ఈ ప్రసాదాన్ని ఉచితంగానే పంపిణీ చేస్తున్నారు. అయితే ఈ ప్రసాదం ఇప్పటికి పలు వివాదాలకు కారణం అవుతుంది. చేప ప్రసాదానికి ఎలాంటి శాస్త్రీయత లేదని కొందరు, అద్భుతంగా పనిచేస్తుందని మరి కొందరు వాదిస్తున్నారు. ఇంతకీ ఇది మెడిసినా.. లేక ప్రసాదమా..? అన్న చర్చ తెరమీదకు వచ్చింది. చేప ప్రసాద పంపిణీని జన విజ్ఞాన వేదిక మొదటి నుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఎలాంటి శాస్త్రీయ నిర్ధారణ లేకుండా చేప ప్రసాదాన్ని అక్రమంగా పంపిణీ చేస్తున్నారనేది వారి ఆరోపణ. దీనిపై 2013లో హైకోర్టును ఆశ్రయించింది. అప్పుడు దీన్ని 'మందు' అని పిలవద్దని హైకోర్టు ఆదేశించింది. దీంతో బత్తిన సోదరులు దీన్ని చేప ప్రసాదం గా వ్యవహరించటానికి అంగీకరించారు. అయితే ఈ చేప ప్రసాదం తయారీ, పంపిణీ పరిశుభ్రమైన వాతావరణంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల పర్యవేక్షణలో జరపాలని కోర్టు ఆదేశించింది. దీన్ని ఎక్కడ పాటించడం లేదు. చేప ప్రసాదాన్ని ఎక్కడా 'చేప మందు'గా ప్రచారం చేయరాదని, వీటిని ఉల్లంఘించిన పక్షంలో సర్కారు వెంటనే చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించింది. అయినప్పటికీ చేప ప్రసాదంపై ఎలాంటి పరిశోధన లేకుండా గుడ్డిగా ప్రతి ఏటా పంపిణీ జరుగుతుంది. ఈ మందులో ఉబ్బసాన్ని తగ్గించే 'మందు' ఏది



లేదని ప్రయోగశాలలో నిర్ధారించబడినది. అయినా ప్రభుత్వం కోట్లు ఖర్చుపెట్టి ఏర్పాట్లు చేయగా.. బత్తని సోదరు ఈ మందు పంపిణీకి సిద్ధమయ్యారు. ఈ ఏడాది జూన్ 8,9 తేదీలలో హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పంపిణి చేస్తారు. దీని కొరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనాలు తరలి వస్తుంటారు. ప్రభుత్వం సైతం అధికారికంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

వాతావరణ పరిస్థితులు, శరీరతత్వం, వయసు రీత్యా మానవులకు అనేక రోగాలు చుట్టుముడుతుంటాయి. ఆధునిక వైద్యం అందుబాటులో ఉన్నప్పటికీ కొన్ని రోగాలు ఏలాంటి మందులకు లొంగకుండా దీర్ఘకాలిక జబ్బులుగా మారుతున్నాయి. ఆస్తమా అనే భయంకరమైన వ్యాధి కూడా ఈ కోవకు చెందినదే. వాస్తవంగా వర్షాకాలం ప్రారంభం కాగానే ఆస్తమా వ్యాధిగ్రస్తులు అనేక అవస్థలు పడుతుంటారు. ఈ సమయంలో ఉపశమనం కోసం ఏ మందు ఇచ్చిన వేసుకునే బలహీనత వారిలో ఏర్పడుతుంది. ఈ క్రమంలో బత్తినిసోదరులు చేప మందు ఏళ్ళ నుంచి పంపిణీ చేస్తున్నారు. ఈ చేప మందులో బ్రతికున్న చేపలు పసుపు పేస్ట్‌తో పూసి నోట్లోకి వదులుతారు. అప్పుడు అవి చనిపోతాయని, దానివల్ల ఎలాంటి ఉపయోగం లేదని వైద్యులు చెబుతున్నారు. ఒకరి నోట్లో చేపను పంపిన తర్వాత అదే చేత్తో మరొకరికి నోట్లో చేప పెడితే దాని వలన అనేక రకమైన వైరల్, బ్యాక్టీరియా వ్యాధులు ఒకరి నుంచి మరొకరికి సంభవిస్తాయని వైద్యులు అంటున్నారు. గతంలో చేప ప్రసాదం కోసం భారీ క్యూలైన్‌లో తొక్కిస్లాట జరిగి ప్రాణాలు పోయిన సందర్భాలున్నాయి. అంతే కాకుండా జనాల రద్దీతో కాలుష్యం ఏర్పడి ఇతర వ్యాధులు కూడా సోకే అవకాశం ఉంది. ఆస్తమా అనేది దీర్ఘకాలమైన జబ్బు, తొలిదశలో గుర్తిస్తే చికిత్స సులువవుతుంది. వీటిని తెలుసుకొని ఆధునిక చికిత్స పొందవలసిన అవసరం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. ఆస్తమాకు ప్రస్తుతమున్న వైద్య విధానంలో ఉపశమనమే తప్ప పూర్తి నివారణ అంత తేలిక కాదంటారు. కావున చేప ప్రసాదం పంపిణిపై ప్రభుత్వం పునరాలోచించాలి. ఏర్పాట్ల కోసం ప్రజా ధనాన్ని వృథా చేయవద్దు. అంతేకాకుండా మత్స్య శాఖ చేప పిల్లల సరఫరాను నిలిపివేయాలి. ఆస్తమా వ్యాధికి అన్ని జిల్లా కేంద్ర, ఏరియా ఆసుపత్రిలో చికిత్స శిబిరాలను ఏర్పాటు చేయాలి. ఇటీవల భారతదేశంలో సుడో సైన్స్ (అసత్య సైన్సు) ప్రచారం విస్తృతంగా పెరుగుతుంది. ఇటీవల పతంజలి ఉత్పత్తులపై తప్పుదారి పట్టించే ప్రకటనలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించినది. ఇలాంటివి ప్రజలను గందరగోళానికి గురిచేస్తాయి. మరోవైపు మృగశిర కార్తి ప్రారంభం రోజు ప్రజలు చేపలు విపరీతంగా తినడానికి తీసుకువెళ్తారు. దీంతో ఆ రోజు చేపల ధరలు భారీగా పెరుగుతాయి. వాస్తవంగా చేపలు తినడం మంచిదే కానీ, ఆ రోజు తినడం వల్ల ఆరోగ్యానికి మంచి జరుగుతుందనుకోవడం పొరపాటే. కావున ప్రజలు శాస్త్రీయంగా ఆలోచించడం నేర్చుకోవాలి. ప్రపంచంలో ఎక్కడలేని చేప ప్రసాదం భారత్ లోనే ఎలా చలామణి అవుతుందో ఒక్కసారి ఆలోచించాలి. ప్రజలు ప్రశ్నించక గుడ్డిగా నమ్మితే ఇలాంటి సాంప్రదాయ వైద్య విధానాలకు ఆదరణ పెరిగి భారత దేశంలో విపరీతంగా మార్కెట్ అవుతున్నాయి. వీటిని వికటించి చాలా మంది చనిపోతున్నారు కూడా. గుడ్డిగా నమ్మడం, మూఢ నమ్మకాలు ప్రోత్సహించడం ప్రభుత్వ విధానంగా ఉండకూడదు. అదేవిధంగా రాజ్యాంగంలో ఆర్టికల్ 51అ(ఏ) ప్రకారం శాస్త్రీయ దృక్పథాన్ని మానవ జిజ్ఞాసని, పరిశోధన, సంస్కరణ స్ఫూర్తి పెంపొందింపచేయాలి.

**(జూన్ 8న చేప ప్రసాదం పంపిణీ)**

**- సంపతి రమేష్ మహారాజ్**
7989579428

# నాణ్యమైన ఆహారమే ఆరోగ్యం

సురక్షిత ఆహారానికి కేంద్ర బిందువు వైజ్ఞానికశాస్త్రమే. సైన్స్ ద్వారానే కలుషిత ఆహారాన్ని గుర్తించడంతో పాటు దానికి సంబంధించిన వ్యాధులను నివారించడం జరుగుతోంది. ప్రమాదకర బ్యాక్టీరియా, వైరస్,పరాన్నజీవులు, విష రసాయనాలతో కలుషితమైన ఆహారం తినడం వల్ల ప్రతి ఏట 600 మిలియన్ల ప్రజలు దాదాపు 200 రకాల రోగాల బారిన పడడం కొనసాగుతున్నది. సురక్షిత ఆహారం ప్రాణాలను కాపాడుతుంది, జబ్బులను నివారిస్తుంది. సురక్షిత ఆహారం అందించడం వల్ల ప్రతి ఏట 4.2 లక్షల మందిని, అందులో 40 శాతం వరకు పిల్లల నిండు ప్రాణాలను కాపాడవచ్చని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

సురక్షిత, కాలుష్య రహిత ఆహార పదార్థాల ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస - ప్రపంచ ఆరోగ్య సంస్థ - ఆహార వ్యవసాయ సంస్థలు సంయుక్తంగా ప్రతి ఏట 07 జూన్ రోజున ప్రపంచ సురక్షిత ఆహార దినోత్సవం నిర్వహించుట ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ సురక్షిత ఆహార దినం ఇతివృత్తంగా సురక్షిత ఆహారం - సైన్స్‌తోనే భద్రత అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

కలుషిత ఆహార సమస్యల పట్ల ప్రజల్లో అవగాహన, అసురక్షిత ఆహారం ద్వారా అనారోగ్యాలు, ఆహార భద్రత పట్ల పలు సంస్థల ఏకీకరణ, కలుషిత ఆహార మూలాలను తెలుసుకొని నిరోధించడం, సురక్షిత ఆహారానికి మార్గాలను వివరించడం లాంటి కార్యక్రమాలను ఈ వేదికగా వివరించడం జరుగుతుంది. ఆహార పదార్థాలు కలుషితం కావడానికి మూలాలుగా వ్యవసాయ క్షేత్రాలు, మార్కెటింగ్ మార్గాలు, పర్యాటకం, ఆహార రవాణా, నిల్వ చేయడం, పంపిణీ, వంట పద్ధతులు, శుభ్రత పాటించకపోవడం, అపరిశుభ్ర నీటి వినియోగం, సరిగ్గా ఉడికించకపోవడం, తినే సమయాల్లో చేతులను శుభ్రం చేసుకోకపోవడం లాంటి ప్రధాన అంశాలు గుర్తించబడ్డాయి.

సురక్షిత ఆహారం కుటుంబ ఆరోగ్యానికి మూలం. అసురక్షితమైనది ఆహారమే కాదని, అది ఒక విషంతో సమానమని తెలుసుకోవాలి. ఈ గంభీరమైన సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వాలు, ఆహారాన్ని పండించే రైతులు, వ్యాపారులు, విద్యావంతులు, విద్యాలయ యువత, వినియోగదారులు, పంపిణీదారులు ఏకమై పోషకాహార నాణ్యతను కాపాడడానికి తగు చర్యలు తీసుకోవాలి. సురక్షిత, పోషక, చవకైన, నమ్మకమైన ఆహారాన్ని పొందడం ప్రతి పౌరుని కనీస మానవ హక్కు అని గుర్తుంచుకోవాలి. సురక్షిత నాణ్యమైన పోషకాహారానికి మూల సూత్రాలుగా శుభ్రత, సరిగ్గా వండడం, సురక్షిత నీటి వినియోగం, ఆహార పదార్థాల శుద్ధి, సరైన ఉష్ణోగ్రతల్లో నిల్వ ఉంచడం లాంటివి పేర్కొనబడ్డాయి. వైజ్ఞానికశాస్త్రంలోని మైక్రోబయాలజీ, ఫుడ్ టెక్నాలజీ, వాతావరణ వైజ్ఞానిక శాస్త్రం, సామాజిక వైజ్ఞానిక శాస్త్రం, సామాజిక శాస్త్రాల సమన్వయంతో ఆహార నాణ్యత, పోషక విలువలను కాపాడడానికి కృషి జరగాలి. ప్రతి ఒక్కరు తమ దినచర్యలో సురక్షిత ఆహారానికి తగు ప్రాధాన్యం ఇవ్వడం, చిన్న చిన్న చర్యలతో పెద్ద పెద్ద రోగాలకు అడ్డుకట్ట వేయడం జరగాలి. మన ఆరోగ్యం, మనం తీసుకునే ఆహార నాణ్యత పైననే ప్రధానంగా ఆధారపడి ఉంటుందని తెలుసుకోవాలి. మన ఆరోగ్యం, మన చేతుల్లోనే, చేతల్లోనే ఉంటుంది. ఎంత తింటున్నామన్నది ముఖ్యం కాదని, ఏం తింటున్నామన్నదే ప్రధానమని తెలుసుకుందాం. తినే రెండు ముద్దలు సుచిగా, రుచిగా, శుభ్రంగా, సురక్షితంగా ఉండే విధంగా జాగ్రత్త పడదాం. ఆహారాన్ని విషతుల్యం చేయకుండా వివిధ దశల్లో తగిన చర్యలు తీసుకుందాం. మన సురక్షిత ఆహారమే మన సంపూర్ణ ఆరోగ్యం అంటూ నినదిద్దాం.

**(07 జూన్ ప్రపంచ సురక్షిత ఆహార దినోత్సవం)**

**- డా. బుర్ర మధుసూదన్ రెడ్డి**
9949700037

# జీవ కోటికి సముద్ర జలమే జీవనాధారం

మానవుడు నివసించే భూగ్రహంపై 29 శాతం మాత్రమే భూమి ఉన్నది.71 శాతం సముద్రము నీరు వుంది మిగిలినదంతా సముద్రపు నీటి ద్వారా ఆవరించబడి ఉంది. ఈ గ్రహంలో జీవులన్నీ ప్రత్యక్షంగా పరోక్షంగా సముద్రాలపై ఆధారపడి జీవిస్తున్నాయి. కడలిని కాపాడుకోవడం అందరి బాధ్యత. జీవరాశికి రక్షణ ఆహార పంటలు పారిశ్రామిక అభివృద్ధికి అవసరమువు జలవనరులను సమకూర్చే సముద్రాలు చెత్తాచెదారంతో నిండిపోతున్నాయి. సాగర జలం బాగుంటేనే సకల జీవరాశులు బాగుంటాయన్న విషయాన్ని ప్రభుత్వాలు ప్రజలు విస్మరించడం పట్ల పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మానవ వికాసంలో సముద్ర వనరుల పాత్ర గురించి ప్రజలకు అవగాహన చైతన్యం కలిగించడానికి ఐక్యరాజ్య సమితి ప్రతి సంవత్సరం జూన్ 8న ప్రపంచ సముద్ర దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. అనేక దేశాలు పారిశ్రామిక వ్యర్థాలను నౌకలలో తరలించి సముద్రాల్లో పడేస్తున్నారు. వేల కొద్ది టన్నుల చెత్త సముద్ర గర్భంలో కలిసిపోయి కాలుష్య కారకాలు పెరిగిపోతున్నాయి. సముద్రాలలో పడేసిన ప్లాస్టిక్ భూమిలో కరగక ఈ ప్లాస్టిక్ కాలుష్యకారకంగా తయారై సముద్రంలో ఉన్న చేపలు ఇతర జీవరాసులు అంతరిస్తున్నాయి. నీటి కాలుష్యం వల్ల జీవ జాతులు అంతరించిపోవడం వల్ల జీవావరణం పర్యావరణం దెబ్బతింటుంది. సముద్రాలను రక్షించే చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయి. ప్రపంచ సముద్ర దినోత్సవం పురస్కరించుకొని ఐక్యరాజ్య సమితి 45 దేశాలకు చెందిన ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తుంది. బ్రెజిల్ లోని రియో డిజనిరో నగరంలో 1992 ఐక్యరాజ్యసమితి సముద్రాలపై అవగాహన పెంచడానికి సదస్సును నిర్వహించింది. 2008లో తొలి సారిగా ప్రపంచ సముద్ర దినోత్సవాన్ని నిర్వహించింది. 'మన సముద్రం- మన బాధ్యత'గా ఈఏడాది అంతర్జాతీయ సముద్ర దినోత్సవం థీమ్‌గా ఎంపిక చేశారు. 2025 సెప్టెంబర్ 25న జరిగే ప్రపంచ సముద్ర దినోత్సవ వేడుకలతో ముగుస్తుంది.

ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం సముద్రం ద్వారా రవాణా జరుగుతుంది. పర్యావరణానికి అతి తక్కువ హాని కలిగించే రవాణా విధానం సముద్రాలపై జరిగే షిప్పింగ్ గుర్తింపు పొందడం గమనార్హం. ప్రపంచంలోనే రోజువారి రొట్టె తయారు చేయడానికి అవసరమైన ధాన్యాన్ని ఓడ ద్వారా మాత్రమే రవాణా చేయగలం. షిప్పింగ్ సముద్ర అంతరిక్షంలో పనిచేస్తున్న అతి పెద్ద రంగం సముద్ర పర్యావరణ పరిరక్షణకు షిప్పింగ్ ఉపయోగపడుతుంది. లక్షలాదిమందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. సముద్రాలు గొప్ప ఆహార వనరు. వాతావరణాన్ని నియంత్రిస్తుంది ఉష్ణోగ్రతలను భూతాపాన్ని నియంత్రించే శక్తి సముద్రాలకు ఉన్నాయి.నీటి వనరుల చుట్టు మన అజాగ్రత్త వల్ల కాలుష్యం పెరిగిపోతుంది. ప్రకృతి విపత్తులుజరిగే అవకాశం ఉంది. ప్రజలకు ఈ విషయాలపై అవగాహన కల్పిస్తారు. సముద్రాల సుస్థిర అభివృద్ధి ద్వారానే ఆర్థిక వ్యవస్థలో సుస్థిరాభివృద్ధి సాధనకు కృషి చేసే విధంగా సదస్సులు చర్చలు సమావేశాలు ర్యాలీలు నిర్వహిస్తారు.

సముద్రం కనీసం 50% ఆక్సిజన్ ఉత్పత్తి చేస్తుందని ఐక్యరాజ్యసమితి డాటా తెలుపుతుంది. మహా సముద్రాలు 30% కంటే ఎక్కువ కార్బన్డయాక్సైడ్‌ను గ్రహిస్తాయి. చెత్త 'మురుగు,చమురు లీకేజీ అవకాశం ఉంది. ఈ విషయాల పట్ల ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి. ముందు జాగ్రత్త లు తీసుకునేట్లు చైతన్య పరచడం ప్రభుత్వాల బాధ్యత. సముద్రాలు ప్రపంచంలో కోట్లాది మందికి జీవనోపాధిని పౌష్టికాహారం అందిస్తూ జీవరాశుల మనుగడకు దోహద పడుతున్నాయి. ప్రపంచ పటంలో 3 వంతులకు పైగా సముద్రాలు విస్తరించి ఉన్నాయి. కాలక్రమేనా అవి కాలుష్యం బారిన పడుతున్నాయి. ప్లాస్టిక్ వినియోగంతో మానవాళి తాను కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుకునట్టుగా వ్యవహరిస్తున్నారని సామాజిక ఆర్థిక శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మానవ శరీర నిర్మాణంలో ప్రోటిన్లు కీలకపాత్ర వహిస్తాయి. అలాంటి ప్రోటీన్లను అందజేసే సత్తా ఒక సముద్ర జీవులకే ఉంది. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సముద్రాలలో ఐదు ట్రిలియన్ మైక్రో ప్లాస్టిక్ ఉన్నాయని వీటిని సముద్ర జీవులు( చేపల వంటివి) మింగడం వాటిని మనం ఆహారంగా తీసుకోవడంతో పలువురు క్యాన్సర్ల పాడిన పడుతున్నారని వైద్య ఆరోగ్య సర్వేలు తెలియజేస్తున్నాయి. 2025 సంవత్సరం నాటికి సముద్రాలలో ప్లాస్టిక్ చేపల నిష్పత్తి ఒకటి నిష్పత్తి1:3 గా ఉంటుందని అంచనాలు తెలుపుతున్నాయి. అనేక దేశాలు వ్యర్థ జలాలను సముద్రంలోకి విచక్షణ రహితంగా వదులుతున్నాయి. విశ్వవ్యాప్తంగా సముద్రంలో కలుస్తున్న డ్రైనేజీ వాటర్‌లో 70% శుద్ధి చేయనందున సముద్ర జలాలు కలుషితమవు తున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్ర జలాల్లో పారవేస్తున్న దేశాల్లో భారత్, చైనా వాళ్లు ముందు వరసలో ఉండటం శోచనీయం. మన దేశంలో పాలీన ప్లాస్టిక్ వియోగం 15 మిలియన్ టన్నులు. ఇది 2050నాటికి 20 మిలియన్ల టన్నులు అవుతంది. 2050 నాటికి సముద్ర జలాల్లోని ప్లాస్టిక్ వస్తువులను తొలగించక పోతే సముద్రాల్లో ఉండే చేపల బరువు కన్నా ప్లాస్టిక్ వ్యర్థాల బరువు ఎక్కువ ఉంటుందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి పర్యావరణ రక్షణకు సముద్రాల రక్షణకు సమగ్రమైన చట్టాలు రూపొందించి అమలు చెయ్యాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కడలిని కాపాడితేనే మానవ మనుగడ సాధ్యమౌతుంది అన్న వాస్తవాన్ని గ్రహించి సముద్ర జలాలను కాలుష్యం కాకుండా తక్షణ కార్యాచరణ ప్రణాళిక లను అమలు చెయ్యాలి. పౌరసమాజం, మహిళా, యువజన సంస్థలు సామాజిక సేవా సంస్థలు సముద్ర జలాల రక్షణ వినియోగం ప్రయోజనాల మీద ప్రజలకు అవగాహన కలిగించాలి.

**(జూన్ 8 ప్రపంచ సముద్ర దినోత్సవం)**

**- నేదునూరి కనకయ్య**
9440245771

# త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల పనులు మొదలు చేయించాలి

- నిర్మాణాలకు ఇసుక ఉచితం
- ఎస్ హెచ్ జీ సభ్యులకు రుణాలు ఇప్పిస్తాం
- నిర్మాణాలపై ప్రతి వారం సమీక్ష
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల, జూన్6 (మనం ప్రతినిధి) :** ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారితో త్వరితగతిన పనులు మొదలు చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లాలోని ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1413 ఇండ్లు గ్రౌండింగ్ కాగా, మిగతావి కూడా త్వరగా చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఆయా గ్రామాల వారిగా కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటివరకు గ్రౌండింగ్ పై ఆరా తీశారు. ఇండ్ల మార్క్ ఔట్ లో ఉత్తమ పనితీరు చూపుతున్న పంచాయతీ కార్యదర్శులను అభినందించారు మిగతావారు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. పేదలు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని వివరించారు. మొదటి విడుతలో ఇంటి స్థలాలు ఉన్న వారికి రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు దశల్లో అందజేస్తున్నదని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని, బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని వెల్లడించారు.మంజూరు పత్రాలు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించేలా ఏర్పాట్లు చేస్తుందని వివరించారు. నిర్మాణానికి డబ్బులు లేని మహిళా సంఘాల సభ్యులకు గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా రూ. లక్ష రుణం అందిస్తామని, అందిస్తామని తెలిపారు. బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఫోటో తీసి అప్లోడ్ చేయించాలని పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి డబ్బులు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సహాయంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో ఇంటి నిర్మాణానికి దాదాపు పది ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటుందని ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శులు తమ తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి ఇసుక తరలించి ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాల వారిగా గ్రూపులు పెట్టాలని, జిల్లాలోని ఆయా గ్రామాల వారిగా లబ్ధిదారులతో వాట్సాప్ గ్రూపులు పెట్టాలని సూచించారు . ఆ గ్రూపుల్లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తెలియజేయాలని పేర్కొన్నారు.

**సెగ్రిగేషన్ షెడ్లు, కంపోస్టు షెడ్లు వినియోగించాలి**

జిల్లాలోని అన్ని సెగ్రిగేషన్ షెడ్లు, కంపోస్టు షెడ్లు వినియోగించాలని డీఆర్డీఓ శేషాద్రి సూచించారు. వర్మీ కంపోస్ట్ తయారీ పై వివరాలు ఇవ్వాలని పేర్కొన్నారు. వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతలు వినియోగంలోకి వచ్చేలా పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని. జిల్లాలో నూతనంగా ఏర్పడిన ఐదు గ్రామపంచాయతీల్లో కంపోర్టు షెడ్లు నిర్మించే ఏర్పాట్లు త్వరలో చేస్తామని తెలిపారు.

# మోడీ నాయకత్వంలో దేశం సురక్షితం



- బిజెపి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎరబెల్లి సంపత్ రావు

**హుజురాబాద్, జూన్ 6 (మనం న్యూస్) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో సురక్షితంగా వుందని బిజెపి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎరబెల్లి సంపత్ రావు అన్నారు. బిజెపి హుజరాబాద్ పట్టణ వర్క్ షాప్ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ముందుగా బిజెపి శ్రేణులు పార్టీ జెండా ఎగరవేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ... వికషిత్ భారత్ అమృతకాలం సేవా, సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రతి బిజెపి కార్యకర్త మోడీ ప్రభుత్వం చేసిన సేవలను ప్రజలకు తెలియజేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు మారణ హోమం సృష్టించి 26 మంది అమాయక ప్రజలను చంపి భారతదేశ ఆడ బిడ్డల సింధూరాన్ని తీసేసారని ఆవేదన వ్యక్తం చేశారు. దుశ్చర్యకు పాల్పడిన తీవ్రవాదాన్ని అంతమొందించడం కోసం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రపంచం మొత్తం ఆశ్చర్యపోయేలా కేవలం 23 నిమిషాలలోనే మన జవాన్లకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పాకిస్తాన్ మరియు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి, వందలాది మంది ఉగ్రవాదులను మట్టుపెట్టారని, మన జవాన్ల వీరత్వం, భారత దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పామని అన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ దేశాన్ని ఆర్థికంగా దెబ్బతీయడం కోసం సిందూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసారని సంపత్ రావు గుర్తు చేశారు. భారత దేశంలో తయారైన సైనిక సంపత్తి, సాంకేతిక పరిజ్ఞానం, మన దేశ శాస్త్రవేత్తల గొప్పతనాన్ని ఈ యుద్ధం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. దేశ పౌరుల ప్రాణాలను కాపాడడానికి వీరోచితంగా పోరాటం చేసిన జవాన్ లను చూసి ప్రతి భారతీయుడు గర్వంగా సెల్యూట్ చేస్తున్నారని, ప్రతి భారతీయుడు జవానులకు రుణపడి ఉండాలని కోరారు. ప్రపంచం మొత్తం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి భారత సైన్యం చేసిన యుద్ధం నమ్మకం, ప్రోత్సాహం ఇచ్చిందని తెలిపారు. 11 సంవత్సరాల కాలంలో పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక రకాల ప్రజా సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధి సాధించిందని సంతోషం వ్యక్తం చేశారు. బిజెపి కార్యకర్తలు ఇప్పటినుండి వార్డులలో తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే, నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు సూచించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని సంపత్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, పట్టణ మాజీ అధ్యక్షుడు గంగి శెట్టి రాజు, మాజీ కౌన్సిలర్ పైల వెంకట్ రెడ్డి నల్ల సుమన్ కో కన్వీనర్ బొరగల సారయ్య, కొలిపాక వెంకటేష్, సీనియర్ నాయకులు యాంసాని శశిధర్, నరాల రాజశేఖర్, సబ్బని రమేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పొందేలా ప్రత్యేక శ్రద్ధతో బడి బాట నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల, జూన్6 (మనం ప్రతినిధి) :** జిల్లా వ్యాప్తంగా తేదీ జూన్ 6 నుండి 19 వరకు జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంపొందించడం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి బాల, బాలిక తప్పనిసరిగా పాఠశాలల్లో ఎనరోల్ అయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బడిబాట కార్యక్రమం నిర్వహణ పై కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, అంగన్వాడి ఆయా ఏఎన్ఎం వివోఏలు కలిసి ఒక టీమ్ గా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలల్లో విద్యార్థులుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా బాలికల ఎనరొల్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్ నూతన ఉపాధ్యాయుల ద్వారా అందిస్తున్న మెరుగైన నాణ్యమైన విద్యా బోధన, వసతులు ఉచిత పుస్తకాలు యూనిఫామ్ మధ్యాహ్న భోజనం వివిధ పోటీ పరీక్షలు జేఈఈ నీట్ ఎంట్రన్స్ పరీక్ష కోచింగ్ డిజిటల్ క్లాస్ రూమ్ తరగతులు, విశాలమైన ప్లే గ్రౌండ్ మొదలగు వివరాలు తల్లిదండ్రులకు వివరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాల బాలికలు ఎక్కడ డ్రాప్ ఔట్ కాకుండా చూడాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సైతం బడిబాట కార్యక్రమంలో పాల్గొంటూ బాలికలు ఎక్కడ విద్యకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులకు విద్య పట్ల ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి ముగిసిన తర్వాత కూడా ఇంటర్ చదివేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మండల సూపర్వైజర్ వారి పరిధిలో గల బాలికల పై శ్రద్ధ వహిస్తూ వారు చదువు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పట్టణాలలో వార్డు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ బాల కార్మికులు తప్పకుండా చర్యలు తీసుకోవాలని, పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలలో నమోదు కావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిశ్రమలు, హోటల్స్, ఇటుక బట్టీలను తనిఖీ చేసి ఎవరైనా బాల కార్మికులు కనిపిస్తే వారిని వెంటనే పాఠశాలల్లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. వలస కూలీల పిల్లలు సైతం పాఠశాలలో నమోదయ్యేలా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీల కింద నమోదై జాబ్ కార్డ్ కలిగిన ప్రతి కుటుంబంలో పిల్లలు చదువుకుంటున్నారో లేదో పరిశీలించాలని, పిల్లలు చదువుకొని పక్షంలో వెంటనే వారిని ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులుగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, జిల్లా వైద్య అధికారి రజిత, విద్యాశాఖ అధికారులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వెల్ఫేర్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**కాల్వ శ్రీరాంపూర్, జూన్ 6 (మనం న్యూస్) :** రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం లోని మూలసాల గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు, కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామపంచాయతీ లో₹ నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసిల్దార్ రాజయ్య, కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జగదీశ్వర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకి ఫీజు మినహాయించాలి




- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మొండయ్యకు వినతి

**కరీంనగర్ టౌన్, జూన్ 6 (మనం న్యూస్) :** కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు మినహాయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీరామ్ మొండయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ... జర్నలిస్టులు సరైన వేతనాలు లేక కనీస ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అనేక మంది జర్నలిస్టులు విద్యార్థుల ఫీజులు చెల్లించలేని పరిస్థితులలో ఉన్నారన్నారు. జిల్లాలో అనేకమంది విలేకరులు జర్నలిజంలో నిబద్ధతతో పని చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో గుర్తింపు పొందిన జర్నలిస్టు పిల్లలకు జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యా ఫీజు మినహాయింపు కల్పించాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించే విధంగా ఆదేశాలు జారీ చేసి జర్నలిస్టులకు అండగా నిలవాలని డిఈవో కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి చట్ల శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేద నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి



**చిగురు మామిడి, జూన్ 6 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ మంజూరి పత్రాలవిషయంలో కొంతమంది నాయకులు, అధికారులతో కుమ్మక్కయ్యి పేదల జీవితాలతో ఆడుకుంటున్నారని చిగురుమామిడి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరై స్థానిక ఎంపిడివో కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ నేపథ్యంలోకొత్త శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు మామిడి అంజయ్య తో సంయుక్తంగా శుక్రవారం మాట్లాడుతూ అర్హులైన పేదనిరుపేదలకు కాకుండా కేవలం కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం, దానికి అధికారులు వంత పాడడం సరియైన పద్ధతి కాదని వారు అన్నారు. ఎంతో పారదర్శకంగా ఎంపిక చేయాల్సిన అధికారులే ఇలా కాంగ్రెస్ నాయకుల మాటలు విని తప్పిదాలు చేయడాన్ని బి ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు.అలాగే రాజీవ్ యువ వికాసం విషయం లో కూడా చాలా తప్పిదాలు చేశారు అన్నారు. ఇప్పటికైనా అనర్హులుగా ఉన్నటివంటి వాళ్ళని గుర్తించి నిజమైన అర్హులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నాయకులని అధికారులని ఎక్కడిక్కడ ముట్టడిస్తాం అని హెచ్చరించారు. కాగా ధర్నా విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఎస్సై శ్రీనివాస్ చేచేపట్టారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం,మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య, మాజీ మండల అధ్యక్షులు కృష్ణమాచారి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, సర్పంచుల ఫోరమ్ మండల మాజీ అధ్యక్షులు జక్కుల రవీందర్, సర్పంచ్లు సన్నీళ్ల వెంకటేశం, బెజ్జంకి లక్ష్మణ్, బోయిని శ్రీనివాస్,ఎంపిటిసి ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షులు సంపత్ రెడ్డి, గీట్ల తిరుపతి రెడ్డి, బుర్ర తిరుపతి, తోడేటి శ్రీనివాస్, కత్తుల రమేష్, నాగేల్లి రాజిరెడ్డి, రావుల ఎంకన్న, నారాయణ, పిల్లి వేణు, బిల్లా వెంకట్ రెడ్డి,సన్నీళ్ల మల్లేశం, బోయిని రమేష్, నాయకులు మహంకాళి కొమురయ్య, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్,మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి




- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్

**కాల్వ శ్రీరాంపూర్, జూన్ 06(మనం న్యూస్) :** ఆయిల్ పామ్ సాగు కు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రోజున జిల్లాలో ఆయిల్ ఫామ్ మొదటి పంటగా 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మొదటి ఆయిల్ ఫామ్ గెలల కోతకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు రైతులందరూ ముందుకు రావాలని, ఆయిల్ ఫామ్ సాగు తో రైతులకు అనేక లాభాలు ఉన్నాయని అన్నారు. ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన పత్తి శ్రీనివాసరెడ్డి అనే రైతు సెప్టెంబర్ 2011లో 2.50 ఎకరాలలో 150 చెట్లు నాటడం జరిగిందని, నాలుగు సంవత్సరాల తర్వాత కోతకు రావడం జరిగిందని, ఇదే స్ఫూర్తిని తీసుకొని మిగతా రైతులకు కూడా ఆయిల్ ఫామ్ ఏర్పాటుకు ముందుకు రావాలని అన్నారు. రైతుల సమస్యలు ఏమైనా ఉంటే తమకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు కలెక్టర్ సూచన మేరకు ఉపాధి హామీ పథకంలో కూడా అంతర కృషికి కలుపు తీయడం చేర్చాలని, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని త్వరగా ప్రారంభించాలని రైతులు కలెక్టర్ కు విన్నవించారు. రైతుల సమస్యల మేరకు కోతకు పూర్తయిన ఆయిల్ ఫామ్ రైతులకు త్వరగా డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో వచ్చే సంవత్సరం మార్చిలోగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పూర్తి అవుతూ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గేలల కోత పూర్తయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి తీసుకెళ్తున్న వాహనానికి జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. మరియు శ్రీనివాస్ రెడ్డి పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కను నాటారు. ఈ ఆయిల్ ఫామ్ తోట వేసినందుకు శ్రీనివాసరెడ్డి దంపతులను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించారు.

ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, తహసిల్దార్ జగదీశ్వర్ రావు, ఆయిల్ ఫామ్ కంపెనీ సీఈవో కేసు కళ్యాణ్ కర్, ఆర్టికల్చర్ అధికారి మహేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కవ్వాల్ టైగర్ జోన్‌లో ప్రభుత్వ న్యాయవాదుల పర్యటన

**జన్నారం,జూన్6,(మనం న్యూస్) :** కవ్వాల్ టైగర్ జోన్‌లో శుక్రవారం ఉదయం హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది మహేశ్ రాజుతో పాటు వివిధ కోర్టుల్లో పని చేస్తున్న 12 మంది ప్రభుత్వ న్యాయవాదుల బృందం పర్యటించింది.టైగర్



జోన్ లోని జన్నారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఉన్న గొండుగూడ, బైసన్ కుంట,సోలార్ బోర్వెల్స్,మల్యాల వాచ్ టవర్ ప్రాంతాల్లో సఫారి వాహనం ద్వారా పర్యటించి అడవి అందాలతో పాటు వన్యప్రాణులను తిలకించారు. అడవుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా న్యాయవాదుల బృందంకు ఫారెస్ట్ ఆఫీసర్లు వివరించారు. కవ్వాల్ టైగర్ జోన్ పర్యటన తమకు ఎంతో అనుభూతినిచ్చిందని ఇక్కడి అందాలు చాల ముచ్చటగా ఉన్నాయని న్యాయవాదులు తెలిపారు.వారి వెంటతాళ్లపేట రేంజ్ ఆఫీసర్ సుస్మారావు. జన్నారం డీఆర్ వో మమత,బీట్ ఆఫీసర్ లాలుబాయి తదితరులున్నారు.

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు




**కరీంనగర్ టౌన్, జూన్ 6 (మనం న్యూస్) :** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ... మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమి లేదన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కరీంనగర్, హుజురాబాద్ లో ఇచ్చిన ఇళ్ళ స్థలాల సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి చట్ల శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కలెక్టర్‌ను అభినందించిన మంత్రి సీతక్క

**కరీంనగర్, జూన్ 6(మనం ప్రతినిధి) :** కరీంనగర్ జిల్లాలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శుక్రవారం సభ మంచి కార్యక్రమమని, మహిళా సమస్యల పరిష్కార వేదికగా ఉన్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని పంచాయతీరాజ్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణపై హైదరాబాద్లోని రాజేంద్రనగర్ లో గల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఈనెల 4, 5న 'మేధో మథన సదస్సు' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు సంబంధించిన మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు అభివృద్ధి ప్రగతి నివేదికను వివరించగా కరీంనగర్ జిల్లాలో అమలు చేస్తున్న 'శుక్రవారం సభ' గురించి కరీంనగర్ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మహిళల ఆరోగ్యం, పోషకాహార స్థితిని మెరుగుపరిచేందుకు, వివిధ సామాజిక సమస్యల పరిష్కారానికి ఈ సభ ఏ విధంగా ఉపకరిస్తుందో తెలియజేశారు. 'మేధో మథన సదస్సు'కు హాజరైన



మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క, ప్రభుత్వ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ శుక్రవారం సభ ప్రజెంటేషన్ ను తిలకించి అభినందించారు. శుక్రవారం సభను అన్ని జిల్లాల్లోనూ అమలు చేస్తే మంచి ఫలితాలొస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం సభ విధివిధానాలను, రాష్ట్రంలో అమలు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సిడిపిఓలు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయిని కలెక్టరేట్లో శుక్రవారం సత్కరించారు.

# రేవంత్ రెడ్డిని మించిన ఉత్తం కుమార్ అబద్ధాలు

- రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపింది బిఆర్ఎస్
- నీతి అయోగ్ లో సీఎం ఎందుకు మాట్లాడలేదు?
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



**దుబ్బాక, జూన్ 06, మనం న్యూస్ :** అబద్దాలు మాట్లాడడంలో సీ.ఎం. రేవంత్ రెడ్డిని మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మించిపోయారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. శుక్రవారం దుబ్బాక పట్టణంలోని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డితో కలిసి వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. కృష్ణా నది జలాల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు వాడనంత తక్కువ నీళ్లు వాడింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ఆంధ్రాకు దాసోహం చేసి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్ లో పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అంటూ మండిపడ్డారు. తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీఎంసీలు తక్కువ వాడిన చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి అయ్యుండి గోదావరి బనకచర్ల మీద ప్రిపేర్ కాలేదు అంటు ఎంత బాధ్యత రాహిత్యంగా ఉన్నావ్ స్టడీ చేయలేదని మాట్లాడటం నిర్లక్ష్యం కాదా... కేబినెట్ లో బనకచర్ల గురించి మాట్లాడేందుకు సమయం లేదా? ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉంటుందా అని అన్నారు. కేబినెట్ మీటింగ్లో ఐదు గంటలు కమిషన్లు, పర్సెంటీజీలు, హైకమాండ్ కు పంపే మూటల గురించి మాట్లాడారా అని ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో ఓ వైపు నీళ్ల కరువు ఉంటే 400 టీఎంసీల గోదావరి జలాలను అక్రమంగా ఏపీకి తరలిస్తుంటే గుడ్లు అప్పగించుకొని చూస్తారా అని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. నీతి అయోగ్ లో సీఎం ఎందుకు మాట్లాడలేదు అని, దీనిపై ఉత్తం కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అపెక్స్ కమిటి అనుమతి లేకుండా, అంతర్ రాష్ట్ర అనుమతి లేకుండా, గోదావరి ట్రిబ్యునల్ అనుమతి లేకుండా ప్రాజెక్టు కడుతుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆరోపించారు. కృష్ణా నదిలో న్యాయమైన వాటా కిందకి వదిలింది మీరు, గోదావరి బనకచర్ల కడుతుంటే చేతులు కట్టుకొని చూస్తున్నది మీరు, శ్రీశైలం రైట్ కెనాల్ లైనింగ్ జరుగుతుంటే ఆపకుండా చూస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని అన్నారు. బిఆర్ఎస్ లైనింగ్ పనులు ఆపిస్తే ఇప్పుడు మీరు వచ్చాక మొదలు పెట్టారు. తక్షణం ఆ పనులను నిలిపి వేయించాలని డిమాండ్ చేస్తున్నామని రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే బిజేపీ పెదవి విప్పడం లేదు అన్నారు.

రాష్ట్రం స్పందించకుంటే సుప్రీం కోర్టుకు బిఆర్ఎస్ వెళ్తుందని చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటికీ ఆ మాటకు కట్టుబడి ఉన్నామని అన్నారు. కేంద్రం అడిషనల్ ఎఫ్ఆర్బీఎం, 40 వేల కోట్లు కేంద్రం ఈ ప్రాజెక్టుకు నిధులు ఇస్తున్నది, లేఖలు రాసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. భారత దేశంలో ఐదు డీఏలు పెండింగ్ లో ఉన్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణదాని కోసం 5 గంటలపైగా కేబినెట్ చర్చ ఎందుకు సీపీఎస్ టు ఓపీఎస్ అని హామి ఇచ్చి మాట తప్పారని, రెండో డీఏ వచ్చే ఏప్రిల్ లో ఇవ్వడం అంటే, మరో డీఏ యాడ్ అవుతుందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని ఉద్యోగుల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఓల్ పెన్షన్ స్కీమ్ తీసుకురావాలనీ, బీఆర్ఎస్ ఇచ్చిన దాని కంటే ఎక్కువ పీఆర్సీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ అక్రమ పనులు ఆపడం లేదు. గోదావరి బనకచర్ల అక్రమ ప్రాజెక్టును ఆపడం లేదు. ఉత్తం కుమార్ రెడ్డి చిల్లర మాటలు మానాలి, బనకచర్ల ప్రాజెక్టు ఆపే ప్రయత్నం చేయాలన్నారు. కేసీఆర్ కొట్లాడి, కేంద్రం మీద ఒత్తిడి చేసి సెక్షన్ 3 సాధించారని, గంధమల్ల ప్రాజెక్టు అంటే కాళేశ్వరంలో అంతర్భాగమన్నారు. కాళేశ్వరం కూలితే గంధమల్లకు గోదావరి జిలాలు ఎట్ల వస్తాయి.నువ్వు ఇన్ని రోజులు చేసిన ప్రచారం శుద్ధ తప్పు అని తేటతెల్లమైందన్నారు. వారు చేసింది అదంతా గోబెల్స్ ప్రచారం మూసీలో గోదావరి నీళ్లు పోస్తా అంటవు, ఎట్ల సాధ్యమైతది రేవంత్ రెడ్డి అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కొబ్బరికాయ కొట్టే గంధమల్లకు నీళ్లు ఎట్ల వస్తయి. కాళేశ్వరం కాదా సమాధానం చెప్పు. నువ్వు మూసీలో పోస్తానంటున్న నీళ్లు కాళేశ్వరంవా కావా సమాధానం సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు.రాష్ట్ర ప్రజలను, ప్రభుత్వ ఉద్యోగులను నిరాశ పరిచింది కేబినెట్ నిర్ణయాలు అని అన్నారు.

## నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోంది



- కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిరాల, జూన్ 6 (మనం న్యూస్) :** జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 321 కేంద్రాలు ద్వారా 29 వేల 645 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 98 వేల 307 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 345 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కరీంనగర్లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 22 మిల్లులకు తరలించడం జరుగుతుందని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు 10 నుండి 20 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, రైతు పండించిన ధాన్యం నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత యాసంగి 2023-24 సీజన్లో 1 లక్షా 55 వేల 67 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, యాసంగి 2024-25 సీజన్లో లక్షా 98 వేల 307 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, గతంతో పోలిస్తే ఈ సీజన్లో 78శాతం అంటే 53 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం రైతుల నుండి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా ముగించడం జరిగిందని తెలిపారు.

# పెద్దమ్మ పెద్దిరాజుల ఆశీస్సులు అందరిపై ఉండాలి

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

దౌల్తాబాద్, జూన్ 06, మనం న్యూస్: పెద్దమ్మ పెద్దిరాజుల ఆశీస్సులు అందరిపై ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం నూతనంగా పెద్దమ్మ పెద్దిరాజుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య. శుక్రవారం మండల పరిధిలోని మాచినపల్లి గ్రామంలో ముదిరాజ్ కుటుంబ సభ్యులు నూతనంగా పెద్దమ్మ పెద్దిరాజుల దేవాలయాన్ని నిర్మించుకొని పెద్దమ్మ పెద్ద రాజుల విగ్రహ ప్రతిష్టను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు పండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్టేనని ఆయన అన్నారు. అనంతరం బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు భూషణం ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి పడడంతో గాయాలైన విషయం తెలుసుకొని వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, రాయపోల్ బీ ఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజిరెడ్డి, నాగరాజ్, రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అందరికీ సమాన విద్యావకాశాల కోసం ఉల్లాస్



**కొండపాక, జూన్ 6(మనం న్యూస్) :** సంపూర్ణ అక్షరాస్యత కోసం ఉల్లాస్ కార్యక్రమం జరుగుతుందని వయోజన విద్యా ప్రాజెక్టు ఉమ్మడి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ రామేశ్వర్ అన్నారు. కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామంలో జరుగుతున్న బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించి అనంతరం ఉన్నత ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉల్లాస్ కార్యక్రమాన్ని వివరించారు. డి ఆర్ డి ఎ, మెప్మా, సెర్ఫ్ శాఖల సహకారంతో మహిళలందరికీ చదువు నేర్పించడమే ధ్యేయమన్నారు.

ఉల్లాస్ ఆప్ లో పేర్లు నమోదు చేసి అనంతరం వారికి వాలంటీర్ల ద్వారా బోధన చేయడం జరుగుతుందన్నారు. 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులకు చదువు అందించే సంపూర్ణ అక్షరాస్యతగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. సమాజంలోని అందరికీ చదవడం, రాయడంలో అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని దీనిలో మనమంతా కలిసి అన్ని వయసుల వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వం ఏర్పరిచిన కార్యక్రమాన్ని అందరూ చదువుకునేలా కృషి చేయాలన్నారు. ఉల్లాస్ అనేది అందరికీ జీవితకాల అభ్యాసమని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో పదో తరగతి వరకే చదివి నిలిపివేసిన వారు ఆపై చదువులు సైతం నిలిపివేసిన వారు ఓపెన్ స్టడీ సిస్టంలో పూర్తి చేయవచ్చని ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కొనేలా సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజ్ బహదూర్, ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా పథకం అమలులో దేశానికే ఆదర్శం సింగరేణి

- సింగరేణి బాటలో పలు రాష్ట్రాల్లో ప్రమాద బీమా పథకం అమలు
- కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు పంపిణీ కార్యక్రమంలో సీఎండీ ఎన్.బలరామ్




మంచిర్యాల, 6,జూన్ ( మనం న్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా అమలు జరుపుతున్న కోటి రూపాయల ప్రమాద బీమా పథకం ఈ రోజు దేశానికే ఆదర్శప్రాయం అయిందని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ .బలరామ్ అన్నారు. ఇటీవల ప్రమాదంలో మృతిచెందిన మణుగూరుకు చెందిన ఈపీ ఆపరేటర్ మూల్ చంద్ విశ్వకర్మ సతీమణి హరిదేవి విశ్వకర్మకి శుక్రవారం హెడ్డాఫీసులో కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎండీ తన సందేశం ఇచ్చారు. మణుగూరులో ప్రమాదంలో మృతి చెందిన మూల్ చంద్ విశ్వకర్మకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కార్పోరేట్ శాలరీ అకౌంట్ ఉందని, ఈ నేపథ్యంలో ఆయన కుటుంబానికి కోటి రూపాయల బీమా వర్తించిందన్నారు. దేశంలో ఏ ఇతర రాష్ట్రాలు, ప్రభుత్వ సంస్థల్లో లేని విధంగా సింగరేణి సంస్థ తొలిసారిగా బ్యాంకుల వారితో మాట్లాడి గరిష్టంగా కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని అమలు జరపడం జరిగిందని, దీనివల్ల ప్రమాద బాధిత మృతుల కుటుంబీకులకు ఆర్థికంగా గట్టి భరోసా లభిస్తోందన్నారు.

సింగరేణిలో అమలు జరుగుతున్న ఈ ప్రమాద బీమా పథకాన్ని అసోం, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాలతో పాటు కోల్ ఇండియాలో కూడా అమలులోకి తీసుకువ చ్చారన్నారు. బీమా రంగంలో విప్లవాత్మక పథకానికి మన రాష్ట్ర ప్రభుత్వ చొరవ, సింగరేణి ముందడుగే కారణమన్నారు. ఉద్యోగులు సుఖసంతోషాలతో ఉండాలని సంస్థ ఎప్పుడూ ఆశిస్తుందని, అయితే అనుకోని ప్రమాదాల వల్ల ఉద్యోగి మృతి చెందితే ఒక్కసారిగా ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో, బ్యాంకు వారితో మాట్లాడి శాలరీ అకౌంటు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు జరపడం జరిగిందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా 40 లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా పథకాన్ని అమలు జరుపుతున్నామన్నారు. కొత్తగూడెంలో మృతుడి కుటుంబీకులకు డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ మరియు పర్సనల్ కే వెంకటేశ్వర్లు, ఎస్.బి.ఐ. డీజీఎం సత్యనారాయణ కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును శ్రీమతి హరిదేవి విశ్వకర్మకు అందజేశారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం(ఐఆర్, పీఎం) కవితా నాయుడు , జీఎం(ఆర్సీ) కుమారి నికోలస్, జీఎం(వెల్ఫేర్) జి.వి.కిరణ్ కుమార్, హెచ్ వో డీ (ఈఈ సెల్) ఎ.జె.ఎం.మురళీధర్, గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘం నాయకులు ఎస్వీ రమణ మూర్తి, ఎస్.పీతాంబరరావు, సునీల్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏరువాక ముందే రైతు భరోసా

- సేంద్రియ వ్యవసాయం చేయాలి
- కేంద్రం నుంచి ఎరువుల సప్లై లేదు
- హుస్నాబాద్‌లో గోదాములు కడుతాం
- వచ్చే నెలలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- దిగుమతి నుంచి ఎగుమతి చేసేలా రైతులు ఎదగాలి
- రైతును రాజకీయానికి వాడుకోవద్దు
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు
- గౌరవెల్లి ప్రాజెక్టుతో సస్యశ్యామలం
- మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్,జూన్ 6,(మనం న్యూస్) :** ఈ సారి ఏరువాక ముందే రైతు భరోసా డబ్బులను రైతు ఖాతాల్లో జమ చేయాలని ముఖ్య కార్యదర్శికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన రైతు మహోత్సవం(కిసాన్ మేళా)ను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అంతకుముందు ఎడ్ల బండ్ల పై మంత్రులు అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ఒక్కో స్టాల్‌ను సందర్శించారు. ఆనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి రూ.35 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమచేసారని కొనియాడారు. ఆర్థికపరమైన వెసులుబాటు లేకపోయినా, కష్టాలున్నా రైతాంగాన్ని ఆదుకున్నామని తెలిపారు. ఉపన్యాసాలు ఇవ్వడానికో..

రాజకీయ విమర్శలు చేయడానికో రైతు మహోత్సవాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, యాంత్రీకరణ, విత్తనాలు, వ్యవసాయ పద్ధతులు, పంటల మార్పిడి, సేంద్రీయ పద్ధతిలో చేస్తే ఏ రకంగా ఆ పంటలకు డిమాండ్ వస్తుందో తెలుసుకోవచ్చు అన్నారు. ఎరువులు ఎక్కువ వేస్తే వచ్చే అరిష్టాలెంటో రైతాంగానికి పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలన్నారు. రైతులకు అవగాహన లేకపోవడంతో మాతాతలు, తండ్రులు చేసిన వ్యవసాయం చేసుకుంటే ఆ కుటుంబాల జీవితాలు అరకొరగానే ఉంటాయన్నారు. ఆదాయంలో ముందుకు రాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. భూమి ఎలాగు పెరగదు..

మన ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. వ్యవసాయం పెరగాలంటే ఈ ప్రపంచానికి కావాల్సిన వస్తువులను పండించాలన్నారు. మానవవాళికి కావాల్సినటువంటి పంటలను నాణ్యతతో పండించాలని తెలిపారు. గతంలో 2 కిలోల యూరియా వాడితే ప్రస్తుతం 150 కిలోల యూరియాను ఉపయోగించి పంటలను పండించడం రైతాంగానికి అరిష్టం అన్నారు. పురుగు మందులు అధికంగా వాడి పంటలను పండించడం వలన పక్క దేశాలు, రాష్ట్రాలు మన పంటలు పరీక్షిస్తే పనికిరాదని కొనుగోలు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేసారు. మన తాతలు పండించిన పంటలాగా సేంద్రీయ ఎరువులను న్యాచరల్ ఫార్మింగ్, సేంద్రీయ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, పశువుల పెంటతో చేసే వ్యవసాయాన్ని మరిచిపోయామన్నారు. మన పంటలకు బయటి దేశాల్లో గిరాకీ రావడం లేదన్నారు. మనం ఏ పంట పండించినా ఇతర దేశాలు కొనాలంటే అది వాళ్లకు అనుకూలంగా ఉంటే తప్ప మందులు ఎక్కువ వాడితే పంటలను కొనడంలేదన్నారు. రైతులకెమి కావాలో ప్రభుత్వం దృష్టికి రావడానికి రైతు మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.

శాస్త్రవేత్తలే మీ గ్రామాలకు వస్తున్నారని..వారి యొక్క పరిజ్ఞానం రైతులకు చేరడంలేదనే గ్రామాల్లోకి శాస్త్రవేత్తలను పంపడం జరిగిందని ఇప్పటికే 1000 గ్రామాలు పూర్తి అయ్యాయి అన్నారు. మిగతా గ్రామాలకు కూడా శాస్త్రవేత్తలు తిరుగుతున్నారని తెలిపారు. ప్రకృతి సిద్ధంగా, సేంద్రియ ఎరువులతో పంటలను పండిస్తే ఎక్కువ డిమాండ్ ఉంటుందన్నారు. శాస్త్రవేత్తలనే మీ దగ్గరికి పంపిస్తున్నామని..చరిత్రలో ఎక్కడ లేదని రైతాంగానికి కావాల్సిన కార్యక్రమాలు ప్రభుత్వ చేపడుతుందన్నారు. రైతులు పండించిన పంటను దాచుకోవాలంటే హుస్నాబాద్‌లో గోదాములు లేవని జిల్లా కలెక్టర్ స్థలమిస్తే వెంటనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, అగ్రికల్చర్ డైరెక్టర్ గోపీ, హర్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్‌బాషా, వ్యవసాయ కమీషన్ సభ్యురాలు భవానిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు కంది తిరుపతిరెడ్డి, బోయిని నిర్మల, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, డైరెక్టర్లు బొంగోని శ్రీనివాస్, బాలయ్య, శ్రీనివాస్, తదితరులున్నారు.

**వచ్చే నెలలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తాం**

ఆయిల్ ఫాం ప్యాక్టరీ కూడా మీ జిల్లాలోనే ఉందని..రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రాజెక్టు అన్నారు. 60 టన్నులతో మొదలుపెట్టామని 90 నుంచి 120 టన్నుల దాక కెపాసిటిని పెంచుకుని రిఫైండ్ చేసేది కూడా తెలంగాణలో లేదన్నారు. దానిని కూడా ఇక్కడ నర్మెట్టలో ఏర్పాటు చేసి రాబోయే నెలలోనే ఆ ప్రాజెక్టును ప్రారంభిస్తామని స్పష్టం చేసారు. తెలంగాణ 33 జిల్లాల్లో 31 జిల్లాల్లో ఆయిల్‌ఫామ్ పంటను సాగు చేసుకోవడానికి అనుమతులు తీసుకువచ్చామన్నారు. మూడో సంవత్సరం నుంచి ఆదాయం వస్తుందని రైతులు చెబుతున్నారని ఈ మూడు సంవత్సరాల్లో కూడా అంతరపంటలు వేసుకుంటే ఆదాయం వస్తుందన్నారు. కేంద్ర సర్కార్ పై ఒత్తిడి తీసుకువచ్చి ఆయిల్‌ఫామ్ మీద సుంకాలు తగ్గేలా చూసామన్నారు.

**కేంద్రం నుంచి ఎరువుల సప్లై లేదు..**

కేంద్ర సర్కార్ నుంచి పూర్తి స్థాయిలో ఎరువుల సప్లై లేదన్నారు. యూరియా, డిఏపి అడుగుతున్న రెండు, మూడు నెలలుగా కావాల్సినంత రాలేదన్నారు. 9 వతేదీన మంత్రి దగ్గరికి వెళ్లి తప్పకుండా మనకు కావాల్సిన ఎరువులన్ని బఫర్ స్టాక్ పెట్టుకోవాలని చెబుతామన్నారు. విత్తనానికి సంబంధించి ఏ లోటు లేకుండా అన్ని రకాల విత్తనాలను సిద్ధంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఏ కార్యక్రమానికైనా ప్రభుత్వం ముందు ప్రణాళికతో ముందుకెళ్తున్నామని చెప్పారు.

**రైతును రాజకీయం వాడుకోవద్దు.....**

రైతును కొన్ని పార్టీలు రాజకీయం కోసం వాడుకుంటున్నాయని మంత్రి తుమ్మల మండిపడ్డారు. రైతును రాజకీయంగా వాడుకోవాలని చూస్తే మీ జీవితానికి, పార్టీకి మంచిది కాదన్నారు. రైతు కష్టాన్ని రాజకీయంగా మలుచుకుని మీరు రాజకీయంగా బాగుపడాలంటే ఏ రాజకీయ పార్టీకి సాధ్యం కాదన్నారు. రైతు ఆత్మస్థైర్యాన్ని పెంచి నమ్మకం కలిగించాలన్నారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలన్నీ కలిసి రైతను కడపులో పెట్టుకుని కన్నకొడుకుగా చూస్తే తప్ప రైతు నిలబడలేడన్నారు. హుస్నాబాద్ రైతులు ఫరిడవిల్లాలన్నదే మంత్రి పొన్నం కోరిక అని ఆయన తెలిపారు.

**గౌరవెల్లి ప్రాజెక్టుతో సస్యశ్యామలం....**

**- మంత్రి పొన్నం ప్రభాకర్**

గౌరవెల్లి ప్రాజెక్టుతో ఈ ప్రాంతమంతా సస్యశ్యామలవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ ఎత్తైన ప్రాంతం, ఇక్కడ తొండలు గుడ్లు పెట్టే ప్రాంతంగా ఉండే అన్నారు. గతంలో డా.వై.ఎస్.ఆర్.శంకుస్థాపన చేసిన గౌరవెల్లి ప్రాజెక్టు ఇప్పుడు సీఎం రేవంత్ సహకారంతో కాలువలను వేగంగా పూర్తి చేస్తున్నాం అన్నారు. వ్యవసాయంలో ఆధునిక, సాంకేతిక యంత్రాలు, కిసాన్ మేళా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సిద్దిపేట, కరీంనగర్, హన్మకొండ, వరంగల్ జిల్లాల రైతులు పాల్గొని అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు.

# ఉబ్బసానికి చేప ప్రసాదంతో ఉపయోగం నిల్

- ఉబ్బస వ్యాధిగ్రస్తులకు శాస్త్రీయ వైద్యం ప్రభుత్వ కర్తవ్యం
- జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ వైద్యుల ఉద్ఘాటన

**ఖమ్మం, జూన్ 6(మనం న్యూస్) :** ఉబ్బసానికి చేప ప్రసాదం వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదని, దీని వల్ల అనేక దుష్ఫలితాలు ఒనగూరుతాయని ఖమ్మానికి చెందిన ప్రముఖ వైద్యులు పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని యుటిఎఫ్ కార్యాలయంలో చేపప్రసాదం-ఉబ్బసానికి ముందు కాదు' అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ వైద్యులు




సి.భారవి, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్వివి గణేష్బాబు, కొప్పు ధనమూర్తి, గోపగాని సురేందర్ పాల్గొని ప్రసంగించారు. ఉబ్బసం అనే వ్యాధి చాలా మందికి అనాదిగా ఉందని, సాధారణంగా వేసవి కాలం నుండి వర్షాకాలానికి మారే క్రమంలో అనేక ఎలర్జీలతో పాటు శ్వాస సంబంధమైన ఎలర్జీలు కూడా వస్తుందని, ఉబ్బసం ప్రధానం

గా వాయు సంబంధ కాలుష్యాల వల్ల సోకే వ్యాధి అని పేర్కొన్నారు. ఊపిరితిత్తుల్లో తయారయ్యే మ్యూకస్ గొంతు ద్వారా తరచూ రావడం జరుగుతుందన్నారు. ఈ మ్యూకస్ లేదా తెమడను చేప తింటుందనే అపోహ ప్రల్లో నాటుకపోయిందని, దీనిని ఆసరాగా చేసుకుని అనేక ప్రాంతాల్లో చేప ప్రసాదం పేరుతో ఇవ్వడమనేది పెద్దమూఢనమ్మకంగా వక్తలు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.మోహన్, కె.రామారావు, కోశాధికారి టి.శివన్నారాయణ, సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు, ఎస్వి ఆర్ పురుషోత్తమరావు, టి.రాఘవయ్య, ఆర్.శ్రీరాములు, డాక్టర్ సుబ్బారావు, జిల్లా నాయకులు నామా పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.



**చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదు : సి.భారవి, ప్రముఖ వైద్యులు**

చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదని ప్రముఖ వైద్యులు సి.భారవి పేర్కొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆస్మా అనేది దీర్ఘకాలిక వ్యాధి అని, దీనికి చేప ప్రసాదం ఇవ్వడం వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదని అన్నారు. ఈ ప్రసాద పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందించడం సరైంది కాదన్నారు. దీనిపై జెవివి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటివి విరివిగా నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.

**చేపప్రసాదంతో ఒక్క శాతమూ ఉపయోగం లేదు : ఎస్.వెంకటేశ్వర్లు, ప్రముఖ వైద్యులు**



ఉబ్బస రోగులకు ఇచ్చే చేపప్రసాదంతో ఒక్క శాతమూ ఉపయోగం లేదని ప్రముఖ వైద్యులు ఎస్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదన్నారు. చేప ప్రసాదం తీసుకోవడం వల్ల ఉబ్బసం తగ్గకపోకపోవడంతో పాటు అనేక దుష్ఫలితాలు ఉంటాయన్నారు. ఆస్మాకు దీర్ఘకాలిక వైద్యం ఉందని, ప్రజలు అపోహ పడి చేప ప్రసాదం తీసుకుని అనేక దుష్పరిణామాలకు లోను కావద్దని సూచించారు.

**చేప ప్రసాదంతో నష్టం : కొప్పు ధనమూర్తి, ప్రముఖ వైద్యులు**

ఉబ్బస రోగులకు ఇచ్చే చేపప్రసాదంతో నష్టం వాటిల్లుతుందని ప్రముఖ వైద్యులు కొప్పు ధనమూర్తి పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధి అయిన ఆస్మాకు శాస్త్రీయత ఉన్న మందులు ఉన్నాయన్నారు. చేప ప్రసాదానికి శాస్త్రీయత లేదన్నారు. బతికున్న చేపను నోట్లో వేయడం వల్ల అది కడుపులోకి పోకుండా ఊపిరితిత్తుల్లోకి వెళ్తే ప్రాణాలు పోయే ప్రమాదముందని అన్నారు. దీని వల్ల నష్టమే అధికమన్నారు.





**చేపప్రసాదానికి శాస్త్రీయత లేదు : ఎస్వివి కిషోర్బాబు, ప్రముఖ వైద్యులు**

చేప ప్రసాదానికి శాస్త్రీయత లేదని ప్రముఖ వైద్యులు ఎస్వివి కిషోర్ బాబు పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేప ప్రసాదం వల్ల జబ్బు తగ్గకపోగా రోగం పెరిగే అవకాశముందన్నారు. ఆస్మాకు ప్రత్యేక ముందు కనిపెట్టారని, ఇది దీర్ఘకాలిక వ్యాధి అని అన్నారు. అశాస్త్రీయమైన మందులు వాడవద్దని సూచించారు. చేపప్రసాద పంపిణీకి ప్రభుత్వం ప్రోత్సహించడం సరైంది కాదని అన్నారు.

**చేపప్రసాద నష్టాలపై అవగాహన పెంచాలి: గోపగాని సురేందర్, ప్రముఖ వైద్యులు**



చేప ప్రసాదం వల్ల జరిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ప్రముఖ వైద్యులు గోపగాని సురేందర్ పేర్కొన్నారు. జెవివి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న జెవివి కార్యక్రమాల వల్ల ప్రసాదానికి వెళ్లే జనాభాను తగ్గించగలిగామన్నారు. ఇంకా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రీయత లేని ప్రసాదం వినియోగించడం వల్ల అనేక దుష్ఫలితాలు కలుగుతాయన్నారు.



# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
- బడుల ప్రారంభం నాటికి పనులు పూర్తి కావాలి
- నవోదయ పాఠశాల పనులు పరిశీలన...
- జవహర్ నవోదయ పాఠశాల జిల్లాకు రావడం అదృష్టం...

**కరకగూడెం, జూన్ 6(మనం న్యూస్) :** గ్రామంలోని పిల్లలు అందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులతో నాణ్యమైన విద్యను అందిస్తామని, డబ్బు ఖర్చు చేసి విద్యను కొనుక్కోవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరకగూడెంలో జరిగిన బడిబాట కార్యక్రమానికి సంబంధించిన గ్రామ సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. ఎన్నో ప్రయాసలకు ఓర్చి ప్రభుత్వ పాఠశాలలను సౌకర్యవంతంగా తీర్చిదిద్ది నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్న సందర్భంలో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వాటిని బలోపేతం చేయవలసిన అవసరం ఉందని అన్నారు.

**ఈ విద్యా సంవత్సరమే నవోదయ విద్యాలయం ప్రారంభం**

ఈ విద్యా సంవత్సరం కరకగూడెంలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. దీనికి సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయని, వేరువేరు ప్రదేశాల నుండి ఈ విద్యాలయంలో విద్యార్థులు ప్రవేశం పొందుతారు కావున వారిని కూడా మన సొంత పిల్లల్లాగానే ఆదరించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని,నవోదయ విద్యాలయం ద్వారా దేశంలోనే అత్యంత నాణ్యమైన విద్యను భద్రాద్రి జిల్లా విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులోకి రావడం మన జిల్లా అదృష్టమని అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుకు జరుగుతున్న వసతులను పరిశీలించి జూన్ 12వ తేదీ కల్లా అన్ని రకాల పనులను పూర్తి చేసి పాఠశాలల సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ.నాగరాజు శేఖర్, ఎంపీడీవో దేవ వర కుమార్,కరకగూడెం మండల విద్యాధికారి జి.మంజుల, ఎంపీఓ మారుతి, విద్యాశాఖ ఇంజనీరింగ్ డీఈ, ఏఈ,కార్యదర్శులు, మండల సమాఖ్య సభ్యులు, అంగన్వాడి సభ్యులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ పార్క్‌లో మరో ఎన్ కౌంటర్

- తెలంగాణ రాష్ట్ర కమిటి సభ్యుడు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మృతి
- వరుసగా రెండవ రోజూ ఎదురు కాల్పులు





**చర్ల, జూన్ 6 (మనం న్యూస్) :** ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యం వరుస ఎన్ కౌంటర్లతో దద్దరిల్లుతోంది. గురువారం బీజపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తెంటు లక్ష్మి నర్సింహాచలం అలియాస్ సుధాకర్ మృతి చెందిన 24 గంటలలో సరిగ్గా అదే ప్రాంతంలో శుక్రవారం జరిగిన మరో ఎన్ కౌంటర్ లో అగ్రనేత రూ. 25 లక్షల రివార్డు కలిగిన తెలంగాణ మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటి సభ్యుడు, ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మృతి చెందాడు. మావోయిస్టులు పెద్ద ఎత్తున సమావేశం అయ్యారన్న సమాచారంతో మూడు రోజుల క్రితం డి ఆర్ జి, ఎస్ టి ఎఫ్, కోబ్రా బలగాలు నేషనల్ పార్క్ అడవులను చుట్టుముట్టాయి. ఈ క్రమంలో సుధాకర్ మృతి చెందగా మరికొంత మంది తప్పించుకుపోయారు. వీరికోసం అలుపెరగకుండా గాలిస్తున్న భద్రతా బలగాలకు శుక్రవారం మావోయిస్టులు తారసపడటంతో మారోమారు హోరాహోరీగా కాల్పులు చోటుకున్నాయి. ఈ కాల్పులలో ఆడెల్లు మృతి చెందగా అతడి మృత దేహంతో పాటు ఏకే 47 ను భద్రతా బలగాలు స్వాదీన పరుచుకున్నాయి. భద్రతా బలగాలు, మావోయిస్టుల నడుమ రాత్రి పొద్దుపోయే వరకు కాల్పులు జరిగాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నట్లు పోలీసులు తెలిపారు.

ఛత్తీస్‌ఘడ్, ఒడిషా, మహారాష్ట్ర, ఇంద్రావతి నది సరిహద్దులోని సుమారు వెయ్యి హెక్టార్ల విస్తీర్ణంలో నేషనల్ పార్క్ విస్తరించి ఉండటంతో భద్రతా బలగాలకు కూంబింగ్ క్లిష్టంగా మారింది. ఇదిలా ఉండగా ఆడెల్లు అదిలాబాద్ జిల్లా బోధ్ మండలం పోచిర గ్రామానికి చెందిన వాడు. ఆయన 1995 లో మావోయిస్టు పార్టీలో చేరి పలు విధ్వంసకర సంఘటనలో పాల్గొన్నాడు. గత కొన్నేల్లుగా మావోయిస్టు పార్టీ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూనే రాష్ట్ర కమిటి సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. రెండు రోజుల వ్యవధిలోనే ఇద్దరు అగ్రనేతలు మృతి చెందడం మావోయిస్టు పార్టీని కలవరపాటుకు గురిచేస్తోంది. అగ్రనేతల ఎన్ కౌంటర్లకు నిరసనగా ఈ నెల 10 వ తేదీన భారత్ బంద్ కు మావోయిస్టులు పిలుపు నిచ్చిన నేపథ్యంలో వరుస ఎన్ కౌంటర్లతో దండకారణ్యం అట్టుకుతోంది. మావోయిస్టు పార్టీ సైతం గురువారం రాత్రి జాతీయ రహదారిపై భైరాంఘడ్ వద్ద లారీని తగుల బెట్టడంతో పాటు బస్ లోని ప్రయాణికులను కొద్దిసేపు తమ అధీనంలో ఉంచుకొని విడిచిపెట్టారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతం నివురుగప్పిన నిప్పులా మారింది. మరోవైపు దండకారణ్యంలో పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ పోలీసులు అప్రమత్తమయ్యారు. పలు ప్రాంతాలలో వాహన తనిఖీలను నిర్వహిసుండటంతో పాటు గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసారు.

# చిన్నారుల కళ్లలో ఆనందమే లక్ష్యం

- 2 వందల మంది రక్తదానం చేయడం హర్షణీయం
- పుట్టినరోజు పిలుపుతో వందల మంది రక్తమివ్వడం గర్వకారణం
- ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు
- శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి



**ఖమ్మం, జూన్ 6(మనం బ్యూరో) :** తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కళ్ళలో ఆనందాన్ని చూడటమే లక్ష్యంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు 'శ్రీ బాలాజీ ఎస్టేట్స్' అధినేత వత్సవాయి రవి అభిప్రాయపడ్డారు. రవి జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 'సంకల్ప' స్వచ్ఛంద సంస్థ నేతృత్వంలో చేపట్టిన ఈ శిబిరంలో 200 మంది శ్రీ బాలాజీ ఎస్టేట్స్ మార్కెటింగ్ సిబ్బంది, ఉద్యోగులు, అభిమానులు తరలి వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వత్సవాయి రవి మాట్లాడుతూ తన పుట్టిన రోజును పురస్కరించుకుని ఇచ్చిన ఒకే ఒక్క పిలుపును అందుకుని వందలాది మంది రక్తదానం చేయడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. ఇది హర్షించదగిన పరిణామమన్నారు. తలసేమియా వ్యాధితో ఎంతో మంది చిన్నారులు నిత్యం నెత్తుటి యుద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. బాల్యంలోనే పసిపిల్లలు బలిపీఠం ఎక్కు కూడదని సంకల్పంతోనే ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అలాంటి పిల్లలకు రక్తం ఇచ్చి కాపాడటం మనందరి కర్తవ్యంగా భావించాలని తెలిపారు. అందుకే తన జన్మదిన వేడుకల్లో ఆడంబరాలకు బదులుగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని భావించినట్లు స్పష్టం చేశారు. 'సంకల్ప' స్వచ్ఛంద సంస్థ సహకారంతో చేపట్టిన ఈ రక్తదాన శిబిరానికి వందలాదిగా తరలిరావడం శుభ పరిణామం అన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తులను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా తల సేమియా పిల్లలకు రక్తం ఎక్కించడంతో పాటు మెడిసిన్స్ అవసరం కూడా అధికంగా ఉంటుందని బావించి శ్రీ బాలాజీ ఫౌండేషన్ తరపున 2 లక్షల రూపాయలు విరాళంగా చెక్కు రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు



పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. అనంతరం వత్సవాయి రవి జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రేణుక రవి, కొనిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు, ప్రధాన కార్యాలయం ఇన్ చార్జ్ పోగుల రవికుమార్, సంకల్ప స్వచ్ఛంద సంస్థ పౌండర్ అనిత, రవి కుమార్, డాక్టర్ నారాయణ మూర్తి, కార్యాలయం సిబ్బంది, మార్కెటింగ్ సిబ్బంది, సంకల్ప ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పై అభ్యంతరాలు

- కలెక్టర్ ను కలిసిన బిఆర్ఎస్ పార్టీ నేతలు

**కరీంనగర్,జూన్6(మనం ప్రతినిధి) :** కరీంనగర్ నగరపాలక సంస్థలో ప్రకటించిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పై అభ్యంతరాలు, తెలుపుతూ బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ పమేల సత్పతి ని కలిసి వినతిపత్రం అందజేశారు.



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్తగా కలిసిన గ్రామపంచాయతీలను కలుపుకొని ఏర్పడిన నగరంలోని డివిజన్ల పునర్విభజన లోపభుయిష్టంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉందని మీకు విన్నపిస్తూ మున్సిపల్ రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరులో లోపాలను వివరించారు. సంబంధిత ప్లానింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించకుండా విభజనను భౌగోళిక నైసర్గిక స్వరూపంలో కాకుండా ఇంటి నెంబర్ల వారీగా కాగితాలపై విభజన ప్రక్రియ కొనసాగించారన్నారు. స్థానిక ప్రజల జీవన విధానాలపై ఎలాంటి అవగాహన లేకుండా ప్రజలు ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా విభజించడం కరీంనగర్ అస్తిత్వాన్ని విచ్ఛిన్నం చేసేదిగా ఉందన్నారు.ఇలా విభజించడం వలన మానవ సంబంధాల మధ్య విభేదాలు ఏర్పడడంతో పాటు మౌలిక సదుపాయాల నిర్వహణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, విద్యుదీపాల ఏర్పాటు, అభివృద్ధి పనుల తారతమ్యాలు తలెత్తి ప్రజలకు తరచూ ఇబ్బందులు ఉంటాయని విన్నవించారు. నగర పాలక సంస్థ ప్రకటించిన 66 డివిజన్లలో తెలిపిన ఇంటి నెంబర్లకు సంబంధించిన ఓటర్ల సంఖ్య పూర్తిగా అసంబద్ధంగా ఉంది. ఆసలైన ఓటర్ల సంఖ్య సుమారు 3,35,592 గా లెక్కలు చూపారన్నారు. డివిజన్ వైజ్ గా చూపించిన ఓటర్ లిస్టులో చాలా తేడాలు ఉన్నాయి ప్రతి డివిజన్లో ఐదువేల ఓటర్లు ఉండే విధంగా చూపించినారు కానీ కొన్ని డివిజన్లో 2000 మరియు 3000 మాత్రమే ఉన్నాయి మరికొన్ని డివిజన్లో 7000 మరియు 8000 ఉన్నాయి ఇవి ఏవి కూడా పట్టించుకోకుండా మున్సిపల్ రెవెన్యూ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు వారి ఇష్టానుసారంగా డిలిమిటేషన్ ప్రక్రియ చేశారన్నారు. డీలిమిటేషన్ పై వెంటనే విచారణ జరిపించి తప్పుడు సమాచారంతో కరీంనగర్ నగరంలో ఉన్న ప్రజలను నాయకులను ఆందోళనకు గురిచేసిన అధికారులపై చర్య తీసుకోవాలి అని విన్నవించారు. సంబంధిత డివిజన్ల విభజన ప్రక్రియ చేపట్టడానికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం 100 ఫీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ ఉండడం సరికాదనీ అయినా చాలా డివిజన్లో 100 ఫీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ వచ్చేలా అధికారులు ప్రక్రియ నిర్వహించారన్నారు. ఇది నియమావళికి పూర్తిగా విరుద్ధమని కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమం లో పలువురు బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జిలు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చింతల్ టాణ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ప్రభుత్వ విప్

**వేములవాడ,జూన్ 6(మనం న్యూస్) :** ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం వేములవాడ అర్బన్ మండలం చింతల్టాణా గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో మంజూరి అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా కొనసాగుతున్నాయని,రాష్ట్రంలోని నిరుపేదలు గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందనీ తెలిపారు.గత ప్రభుత్వం పది సంవత్సరాలపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందనీ తెలిపారు.మంజూరైన లబ్ధిదారులు సొంత ఇంటి కల నెరవేరబోతున్నందుకు సంతోషంగా ఇంటి నిర్మాణాలు చేపట్టారనీ అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం



పేదోడికి గొప్ప వరం లాంటిదనీ ఇల్లు లేని వారికి ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. లబ్ధిదారులు అందరు త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టి స్వంత ఇంటి కల సాకారం చేసుకోవాలని పిలుపునీచ్చారు.లబ్ధిదారులు మాట్లాడుతూ

గతంలో ఇందిరమ్మ కాలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, గత పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం డబులు బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదని వాపోయారు.మళ్లీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో నేడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో సొంత ఇల్లు ఉందన్న సంతృప్తి కలుగుతోందన్నారు.

# బడి బాట ప్రారంభం




**మధిర, జూన్ 6(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బడిబాట షెడ్యూల్ లోని మొదటి రోజైన శుక్రవారం గ్రామసభను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బి శంకర్ రాజు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఎన్ వెంకయ్య, ఎస్.కె అఫ్రట్ జీవా, యన్ భవాని, ఆర్ సంతోష్ కుమార్ బాలికల ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతి బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిన్ని ఉపాధ్యాయులు, ఎంపీపీ ఎస్ గరల్స్ పాఠశాల పరిధిలోని 4 అంగనవాడి సెంటర్ల కార్యకర్తలు రాణి, లత, సామ్రాజ్యం, పద్మ, ప్రజాప్రతినిధులు మరియు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లి దండ్రుల సమక్షమున నిర్వహించారు. మన హైబిటేషన్ లోని 5 + వయసు గ్రూప్ పిల్లలు అందరూ మన పాఠశాలలో చేను విధంగా కృషి చేయాలి.

అని అందరికి విన్నవించారు.. ఏ- అంగన్ వాడీ సెంటర్లలలో వున్న 5, వయసు గ్రూప్ పిల్లల వివరాలు సేకరించినాము. 7 జూన్ నుండి 19/06/2025 వరకు జరుపుకోబోయే కార్య క్రమాలలో అందరూ బాధ్యతగా పాల్గొనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవ్వడానికి కృషి చేయాలని విజ్ఞప్తిం

చేశారు. కార్య క్రమానికి విచ్చేసిన వారిచే బడిబాట ప్రతిజ్ఞ చేయించి బడిబాట విశిష్టతను తెలియజేసినట్లుప్రధానోపాధ్యాయులు శంకర్ రాజు తెలిపారు.

# నాడు ఎన్టీఆర్ నాటిన ఆయిల్ ఫామ్ మొక్క

- నేడు రైతుల ఇంట సిరుల పంట..
- గడ్డిపాటి సత్యనారాయణ .తెలుగురైతు అధ్యక్షులు

**దమ్మపేట, జూన్ 6: (మనంన్యూస్) :** ఆనాడు మహానుభావుడు అన్న నందమూరి తారకరామారావు నాటిన ఆయిల్ ఫామ్ మొక్క మహావృక్షమై.ఎన్ని తుఫాన్ లు వచ్చినా ఎంతమంది నరికినా మళ్ళీ మళ్ళీ లేచి నిలబడి తెలుగువారి ఇంట సిరుల.వర్షం కురిపిస్తున్న ఆయిల్ ఫామ్ తెలుగువారి ఇళ్లలో వంటల కు రుచి చూపిస్తూ ఈరోజు.రైతులు తలెత్తుకు తిరిగే విధంగా తెలుగు రాష్ట్రాల రైతులు నిలబడ్డారంటే ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తుండటం వలన నాడు అన్న





నందమూరి తారక రామారావు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.పెదవేగి మండలం సీతారాంపురం గ్రామా లో ఉండవల్లి ఇంద్రా రావు అనే రైతు పొలంలో మొట్టమొదటి ఆయిల్ ఫామ్ మొక్క ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు అన్న నందమూరి తారకరామారావు నాటిన మొక్క మహా వృక్షమై దినదనాభివృద్ధి చెందుతుంది రైతులకు లాభాలు అందిస్తున్న ఆయిల్ ఫామ్ పంటను నేడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ ఫామ్ పంటపై ప్రత్యేక దృష్టి సారించి రైతులకు పట్టాదారు పాసుబుక్కు లేకపోయినా సాదా కాయతాల మీద మొక్కలు మరియు డ్రిప్పు పరికరాలు ఎరువులు సబ్సిడీ పై అందే విధంగా కృషి చేస్తున్నారని తెలుగు రైతు అధ్యక్షుడు గడ్డిపాటి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పాలమూరు-రంగారెడ్డి ని పూర్తి చేసి, బీడు భూములను సస్యశ్యామలం చేస్తాం

- **బీఆర్ఎస్ పాలనలో నీళ్లు రాలేదు, నిధులు ఆవిరి అయ్యాయి**
- **గత పాలకులు దొంగల్లా అందిన కాడికి దోచుకున్నారు**
- **ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం**
- **దేవరకద్ర బహిరంగ సభ లో డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క మల్లు**

**మహబూబ్ నగర్, జూన్ 6(మనం బ్యూరో) :** వెనుకబడిన పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేస్తాం, అందుకు కావలసిన నిధులు సంపూర్ణంగా విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో 12 విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన అనంతరం స్థానికంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆర్ ఆర్, భూ సేకరణకు సంబంధించిన నిధులు వెంటనే విడుదల చేస్తాం, నార్లాపూర్, ఏదుల రిజర్వాయర్ల మధ్య ఉన్న గ్యాప్ ను పూరించేందుకు అవసరమైన నిధులు విడుదల చేస్తాం. ఉద్దండపూర్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి 70 కోట్లు కావాలి అంటే వాటిని వెంటనే విడుదల చేశాం, భవిష్యత్తులో ఎన్ని నిధులు అవసరమైతే అన్ని నిధులు విడుదల చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గత పాలకులు దొంగల మాదిరి అందిన కాడికి దోచుకున్నారు, ఇప్పుడు దయ్యాల ఇక హట్టహాసం చేస్తున్నారు, నాటి పాలకులకు ప్రజలపై ప్రేమ లేదని వారి కుటుంబ సభ్యులే వాస్తవాలను బయటపెడుతున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. నిజమైన ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకు, ప్రజలకు నిధులను ఖర్చు పెడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ తెలంగాణ రాష్ట్రం ప్రపంచం తోనే పోటీపడేలా పరిపాలన చేస్తుంది, ప్రపంచం మొత్తం తెలంగాణ వైపు చూసేలా పాలనను కొనసాగిస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు అండదండలు ఉండాలని కోరారు. వ్యాపారాలు, కాంట్రాక్టులు చేయాలనుకుంటే ఎమ్మెల్యేలు కావాల్సిన అవసరం లేదని.. ప్రజల గొంతుకై శాసనసభలో మాట్లాడి ప్రజల అవసరాలను తీర్చి ప్రజాస్వామ్యంలో ఓటు విలువ పెంచే ఎమ్మెల్యేలను ఎన్నుకున్నందుకు మహబూబ్నగర్ ప్రజలను డిప్యూటీ సీఎం అభినందించారు. మాది ప్రజా ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆశయాలే నిజంగా పనిచేస్తాం, వారి ఆశయాలే మా లక్ష్యంగా పరిపాలన అందిస్తాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. కృష్ణా నది ఒడ్డున ఉన్న పాలమూరు బిడ్డలు ఆ నీళ్లను వారి భూముల్లో పారించుకునేందుకు ప్రత్యేక రాష్ట్రం తీసుకొని వచ్చారు, అయితే 10 ఏళ్ల కాలంలో గత పాలకులు ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వలేదని విమర్శించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఆనాడు చేపట్టిన జూరాల, కోయిల్ సాగర్, బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేశామని గుర్తు చేశారు. నాటి కాంగ్రెస్ పాలకులు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అనుమతిస్తే 2015 జూన్ మాసంలో కరివేన ప్రాజెక్టు దగ్గర నాటి సీఎం కేసీఆర్ పునాది వేసి మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తాను అని హామీ ఇచ్చారు, పది సంవత్సరాలు అయిన నీళ్లు ఎందుకు పారించలేకపోయారని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. ఎన్నికల ముందు హడావుడిగా నార్లాపూర్ వద్ద పంపు స్విచ్ ఆన్ చేసి వెంటనే ఆఫ్ చేసి అద్భుతం చేశాం, పాలమూరు బంగారం అయ్యిందని అరచేతిలో వైకుంఠం చూపారు, చందమామ కథలు వినిపించారని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల పాటు నిరుద్యోగుల ఆశలు ఆవిరి అయ్యాయి, వారి కళలను నిజం చేసేందుకు ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 56వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది మరో 30 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు రాని యువత వారి కాలపై వాళ్లు నిలబడేందుకు ఎనిమిది వేల కోట్లతో ఐదు లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం అనే పదాన్ని త్వరలో ప్రారంభించబోతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సోనియాగాంధీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం అడవి బిడ్డల కోసం వారు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇచ్చారు. గిరిజన బిడ్డలు సాగు చేసుకునేందుకు పోతే వారినీ ట్రాక్టర్లు, బుల్డోజర్లతో గత పాలకులు తొక్కించారు, అడ్డం పోయిన గిరిజన మహిళలను చెట్టుకు కట్టేసి కొట్టిన చరిత్ర గత పాలకులు ది అని డిప్యూటీ సీఎం భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం రాగానే గిరిజన బిడ్డలు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతికేలా ఇందిరా సౌర గిరిజల వికాసం అనే పథకాన్ని తీసుకువచ్చాం అన్నారు. రాష్ట్రంలోని గిరిజనుల ఆధీనంలో ఉన్న 6.70 లక్షల ఎకరాల్లో ఉచితంగా బోరు బావులు, సోలార్ పంపు సెట్లు, అవకాడో వంటి మొక్కలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.



# తన భూమిని కబ్జా చేశారంటూ ఫిర్యాదు

**సూర్యాపేట, జూన్ 6 (మనం ప్రతినిధి) :** సూర్యాపేట రూరల్ పరిధిలోని తమ భూమిని కబ్జా చేసేందుకు ముప్పిడి సుధాకర్ అనే వ్యక్తి గతంలో పోలీస్ అని.. ఇప్పుడు మంత్రి పీఏ అంటూ బేధింపులతో ఈరోజు ఉదయం మరోమరు దాడికి పాల్పడినట్లు బాధితులు ఔట విజయలక్ష్మి, ఔట నాగయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. .గత కొంత కాలంగా సూర్యాపేట మండల పరిధిలోని బాలెంల శివారులో గల ధళితులమైన మా భూమిపై కన్నేసి కబ్జాచేయాలని చూస్తున్నారని.. ఇప్పటికే అనేక మార్లు పోలీసులకు పిర్యాదు చేసినట్లు వెల్లడించారు.ఆ భూమికి సంబంధించిన భూ యజమాని బ్రతికుండగానే చనిపోయారని చిత్రీకరణ చేసి అక్రమంగా పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. ఆయన ఇటీవల కోర్టు కేసులో వున్న భూమి దగ్గరకు వెళ్లి బాధిత రైతులను ఈ భూమి నాది అని.. నా కుమారుడు ఇప్పుడు తెలంగాణ మంత్రి దగ్గర పిఏ అంటూ.. ఇప్పుడు మీరు ఎం చేయలేరంటూ బాధిత రైతులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా అట్టి భూమి దగ్గర అనేక సార్లు కిరాయి మూకలకు మధ్యం తాపిస్తూ మరణాయుదాలతో సంచరిస్థూ.. అసాంఘిక కార్యక్రమాలకు పాలపడుతూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితులు వాపోయారు గతాలోనూ గ్యాంగ్స్టర్ నయిం అనుచరులతో సంబంధాలున్నాయని బెదిరించారన్నారు. అదే సమయంలో అతనిపై స్థానిక రూరల్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు అయిందని గుర్తు చేశారు. అంతేకాకుండా తామూ పోలీస్ లమని తమ వాహనానికి పోలీస్ స్టిక్కర్ వేయించుకొని తిరిగారన్నారు. ప్రస్తుతం తనకు అందరి మంత్రులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని.వారికి తానే పిఏ అంటూ.. ఏ ఏరియాకు వెళితే ఆ ఏరియా మంత్రి పేరు చెప్పి బెదిరిస్తున్నారన్నారు. కాగా బాలంల గ్రామ శివారులో గల భూమి వివాదంలో ఉండగా ఈరోజు ఆయన ముఠా సభ్యులతో కలిసి అట్టి భూమిని కౌలుకి చేస్తున్న రైతు నాగయ్య, మహిళలని చూడకుండా ఔట విజయలక్ష్మి తో పాటు ఆమె వెంట ఉన్న మహిళలపై దాడి చేశారన్నారు. దీంతో ఈ సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ భూమిని కబ్జా చేసేందుకు దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.



**ఆత్మహత్యనే శరణ్యం...**

వారసత్వంగా 70 ఏళ్ల నుండి ఈ భూమినీ సేద్యం చేసుకుంటూ జీవిస్తున్నామని తన మరిది అయినా అవుట నాగయ్య కు కౌలుకు ఇవ్వడం జరిగిందని దీంతో భూమిని సేద్యం చేసుకుంటున్న నాగయ్య వద్దకు వచ్చి నోటి కొచ్చినట్టుగా దుర్భాషలాడుతూ ఈ భూమి నాది అంటూ ముప్పిడి సుధాకర్ అనే బెదిరింపులకు పాల్పడుతున్నారని.. ఈ నేపథ్యంలో కౌలు రైతు నాగయ్య భయపడుతూ ఉండటంతో తానే స్వయంగా వచ్చి తన భూమిపై విత్తనాలు వేసుకుంటుండగా మళ్లీ యధావిధిగా అల్లరి మూకలను వెంటపెట్టుకొని వచ్చి చంపుతానని బెదిరిస్తున్నాడని భూమి యజమానురాలు విజయలక్ష్మి తెలిపింది దీంతో తరచూ జరుగుతున్న ఈ ఘర్షణ సంఘటనలపై పలుమార్లు సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితురాలు పేర్కొన్నారు. అయినా న్యాయం జరగటం లేదని ఈసారైనా సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని లేకుంటే మా కుటుంబానికి ఆత్మహత్యే శరణ్యం అని మీడియా ముందు వాపోయారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు బిపి షుగర్ మందులను అందుబాటులో ఉంచాలి



**మంచిర్యాల, జూన్ 6 (మనం న్యూస్) :** సింగరేణిలో ఉన్న విశ్రాంత ఉద్యోగులకు బిపి, షుగర్ మందులను ఏరియా ఆసుపత్రితో పాటు డిస్పెన్సరీలలో అందుబాటు లో ఉంచాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, సింగరేణి ఏరియాలోని ఏరియా ఆసుపత్రులలో, కొన్ని డిస్పెన్సరీలలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ప్రతి నెల ఇచ్చే బీపీ ,షుగర్ ,గుండె, లివర్ తదితర వ్యాధులకు సంబంధించి మందులను సకాలంలో ఆసుపత్రి సిబ్బంది ఇయ్యడం లేదన్నారు. మందులు ఇవ్వకపోవడం మూలాన సింగరేణి విశ్రాంత కార్మికులు చాన ఇబ్బందులు పడుతున్నారన్నారు.అతి తక్కువ పెన్షన్ పొందుతున్న మాజీ ఉద్యోగులు ప్రతి నెల బయట మెడికల్ షాపులలో వందలాది రూపాయలు ఖర్చు చేసి మందులు కొనలేక చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇకనైనా గౌరవ సింగరేణి సి అండ్ ఎండీ , సింగరేణి సీఎంఓ లు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఆసుపత్రిలో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం కోరుతున్నదన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, నాయకులు పి.రాంరెడ్డి, అడిచర్ల రాజేశం,చారి ,పర్వతాల యాదవ్ ,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక భద్రత అవగాహన సదస్సు



**రామగుండం, జూన్ 06 (మనం న్యూస్) :** జిడికే ఓసిపి-5 మైన్ ఆవరణలో ప్రత్యేక భద్రత అవగాహన సదస్సులో భాగంగా జూన్ నెల ప్రమాదరహిత నెలగా చేసుకోవాలని కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ ఎస్ మధుసూదన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్మికులు పనిచేసేటప్పుడు తీసుకోవలసిన రక్షణ సూత్రముల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆర్జీ-1 ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎస్ సాయి ప్రసాద్, ఓసిపి-5 ప్రాజెక్ట్ ఆఫీసర్ కె చంద్రశేఖర్, అఫీషియటింగ్ మేనేజర్ పొనుగోటి శ్రీనివాస్ లు మాట్లాడుతూ... కార్మికులు పనిలో తీసుకోవలసిన జాగ్రత్తలు నియమం నియమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఓసిపి-5 అధికారులు గంధం రాములు ఆఫ్ లోడింగ్ ఇంచార్జి, మహేష్ బేస్ వర్క్షాప్ ఇంచార్జి, ఏఐటియూసి పిట్ సెక్రెటరీ గుర్రం ప్రభుదాసు, యూనియన్ నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## 11 ఏళ్లలో భారతదేశ దిశ దశ మార్చిన మోడీ సర్కార్

**చొప్పదండి, జూన్ 6(మనంన్యూస్) :** ఎన్నో చారిత్రక విజయాలతో మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం... సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తెలిపారు. 2014,2019, 2024లో వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం భారత దేశ దిశా దశ మార్చిందని , గత 11 ఏళ్లలో దేశం కోసం ఎన్నో అద్భుతాలు చేపట్టి చారిత్రక విజయాలతో ముందు కొనసాగుతుందని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో మండల (వర్క్ షాప్) కార్యశాలలో ముఖ్యఅతిథిగా హాజరైన బోయిన్పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం - సంకల్పంతో సాకారం పేరిట చేపట్టే వివిధ కార్యక్రమాల కోసం శుక్రవారం రోజున చొప్పదండి బిజెపి శ్రేణులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన , నిర్ణయాత్మక నాయకత్వంలో , వికసిత్ భారత్ లక్ష్య సహకారం దిశగా ఆత్మవిశ్వాసం తో, ఎన్నో చారిత్రక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంత పాలన పూర్తి చేసుకుంటున్న శుభ



సందర్భంలో ఉన్నామని తెలిపారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, అదేవిధంగా ఆపరేషన్ సింధు లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం... సంకల్పంతో సాకారం పేరిట చేపట్టాల్సిన ప్రోగ్రాంలను బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ముఖ్యంగాజూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 15 వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, తల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను ఉన్నాయని, పార్టీ సూచన పత్రంలో ఉన్న అన్ని కార్యక్రమాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , ప్రధాని మోదీకి అభినందనలు తెలియజేస్తూ , ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధాని మోదీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, ఎంపిటిసిల మండల అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, తోట కోటేష్ సర్పంచ్ గుంట రవి, బిజెపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి, విలాసాగరం అంజయ్య, బద్దన పెల్లి రాజేందర్, ఎడ్ల సురేష్, ముద్దం చందు, దయ్యాల శేఖర్ ,దామెర మధుసూదన్ రెడ్డి, జక్కుల అంజయ్య, మడ్డి పరశురాములు, తాటికొండ కుమార్, దూస చిరంజీవి, గసికంటి రవి, మండల సతీష్, మారుతి, తిరుపతి, కుక్కల అంజయ్య , తమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటను విజయవంతం చేయాలి

- **తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి**
- **పాఠశాల ప్రారంభం రోజే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు**
- **జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, జూన్ 06(మనం ప్రతినిధి): బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మండల విద్య అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బందితో బడిబాట, అంగన్వాడి బాట కార్యక్రమం పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6 నుండి 19 వరకు బడిబాట నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు బడిబాట కార్యక్రమంలో చేపట్టాల్సిన అంశాల్ని తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి గ్రామంలో బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో, ఆరేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించేట్లు చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గురించి తెలియజేయాలని, విభిన్న రంగాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను, వారు రాణిస్తున్న తీరును వివరించాలని సూచించారు. అంగన్వాడీలో కొత్త సిలబస్



ప్రకారం శిక్షణ పొందిన టీచర్ల ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, చక్కటి ప్లే స్కూల్ మెటీరియల్ తో పాటు, యూనిఫామ్, పోషకాహారం వంటివి అందజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీ విస్తృత సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి చిన్నారులను అంగన్వాడిలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాలల్లోని సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్ ప్రదర్శన, కరపత్రాల పంపిణీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని అన్నారు. విద్యావాహిని వాహనాల ద్వారా, వివిధ రకాల ప్రసారమాధ్యమాల ద్వారా విద్యాశాఖ సేవలు ప్రతీ ఇంటికి చేరే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్స్ ఇప్పటికే మండలాల నుండి పాఠశాలలకు చేరాయని, పాఠశాల ప్రారంభం రోజు ప్రతి విద్యార్థికి అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసి అర్హత కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్చుకునే విధంగా ఐసిడిఎస్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని అన్నారు. బడి ఈడు పిల్లలు, బడి మానేసిన దీర్ఘకాలికంగా బడికి రాని పిల్లలను గుర్తించి స్వయం సహాయక సంఘాల సాయంతో ప్రభుత్వ పాఠశాలలో వారిని నమోదు చేయించాలని అన్నారు. ఐదు నుండి 14 సంవత్సరాల బడి బయట పిల్లలను గుర్తించాలని, బాల కార్మికులను గుర్తించి వెంటనే పాఠశాలలోని చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి ఆంజనేయులు, సిడిపిఓలు మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## భవిష్యత్ భద్రత కొరకే జర్నలిస్టులకు ఇన్సూరెన్సులు

- **ఐజేయు అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్**

**మెట్పల్లి,జూన్ 6 ( మనం న్యూస్) :** భవిష్యత్ భద్రత కొరకే జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ లు అని. టి యు డబ్ల్యూ జే ( ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజిమ్ లు అన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులందరికీ ఇ - శ్రమ్ కార్డు ఇన్సూరెన్సులు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇ-శ్రమ్ కార్డ్ చాలా ఉపయోగం అన్నారు. దేశంలో అధిక శాతం మంది భవన నిర్మాణం వంటి రంగాల్లో పనిచేస్తున్నారని. వీరికి పి ఎఫ్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు ఉండవన్నారు. ఏళ్ల తరబడి అదే పనిచేస్తున్నా గ్రాడ్యుటీ అంటేనే తెలియదన్నారు. ఇటువంటి శ్రమ జీవుల భవిష్యత్ భద్రత కోసం, వృద్ధాప్యంలో ఎదురయ్యే ఆర్థిక సవాళ్లను



అధికగమించేందుకు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకమే ఈ ఇ-శ్రమ్ కార్డ్ అని అన్నారు. దీని ద్వారా కార్మికులు దురదృష్టవశాత్తు ప్రమాదానికి లోనై పాక్షిక వికలాంగులుగా మారితే లక్ష, మరణం సంభవిస్తే 2 లక్షల వరకు బీమా లభిస్తుంది అని అన్నారు.కేవలం ఇన్యూరెన్స్ మాత్రమే కాకుండా వారి పిల్లలకు ఉచిత సైకిళ్లు, పనిముట్లు, కుట్టు మిషన్లు వంటి ఇతర ఆర్థిక సహాయాలు ఈ పథకం కింద అందుకోవచ్చు అన్నారు. కార్మిక శాఖ నిర్వహిస్తున్న ఈ పథకంలో చేరేందుకు 16 నుంచి 59 ఏళ్ల వయస్సున్న వ్యక్తులు అర్హులు కాబట్టి టీయూడబ్ల్యూజేఐజేయు ప్రింట్ మీడియా సభ్యులందరికీ ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు దాసం కిషన్, గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంధ్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ , విజయసాగర్, సభ్యులు బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థలోలో ప్లాస్టిక్ వినియోగంపై సంపూర్ణ నిషేధం

- **ఛైర్మన్ అండ్ ఎం డీ. ఎన్.బలరాం**




**మంచిర్యాల, జూన్ 6(మనం న్యూస్) :** సింగరేణి సంస్థలో లో ప్లాస్టిక్ వినియోగంపై సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు ఛైర్మన్ అండ్ ఎం డీ. ఎన్.బలరాం తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం అనే నినాదం తీసుకున్నారని, దీనిని అనుసరిస్తూ సింగరేణి హైదరాబాద్ కార్యాలయం తో పాటు సింగరేణి లోని అన్ని ఏరియాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్ణంగా నిషేధిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరామ్ సంచలన ప్రకటన చేశారు. ముఖ్యంగా ప్లాస్టింగ్ బాటిల్స్ ను మొత్తానికే వినియోగించొద్దని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థలో ఇప్పటికే పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపడుతున్నామని, కొన్నిచోట్ల ప్లాస్టిక్ ను వాడటం మానేశారని ,అయినప్పటికీ ఈ ఏడాది ఇచ్చిన ప్రపంచ పర్యావరణ నినాదాన్ని అనుసరించి సింగరేణి కార్యాలయాలు, గనులు, డిపార్ట్ మెంటులలో ప్లాస్టిక్ తో తయారుచేసిన బాటిల్స్, ప్లేట్లు, వస్తువులు తదితరాలపై ఇక సంపూర్ణ నిషేదాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. సంస్థలోని అధికారులను, కార్మికులు, ఉద్యోగులు దీనికి సహకరించాలని, తమ ఇంటి వద్ద కూడా ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని సూచించారు. పర్యావరణం పట్ల అభిమానంతో తాను ఇప్పటికే సింగరేణి వ్యాప్తంగా 19 వేల మొక్కల్ని నాటానని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని సంస్థ డైరెక్టర్లు, ఇతర కార్మికులు కూడా మొక్కలు నాటడం ప్రారంభించారని, ఇది ఎంతో సంతోషకరమని, ప్రతి ఒక్కరూ కనీసం 3 మొక్కలు నాటాలని, అటువంటి ఆసక్తి గల వారికి సింగరేణి సంస్థ ఉచితంగా మొక్కలు పంపిణీ చేస్తుందని తెలిపారు. సింగరేణి సంస్థ కు ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గని ఉన్న అంగుల్ ప్రాంతంలో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నట్టు స్థానికులు తెలియజేశారని , కనుక అక్కడ కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి సింగరేణి సంస్థ సంసిద్ధమవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్ ) ఎస్ డీ ఎం. సుభాని, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్ ) ఎన్.వి. రాజశేఖర్ రావు, ఇంకా వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. పర్యావరణం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి ఛైర్మన్ బహుమతుల్ని అందజేశారు. అలాగే కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యోగులకు జ్యూట్ బ్యాగుల్ని పంపిణీ చేశారు.

# కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు పెద్దపీట..

- సన్నబియ్యం పంపిణీ హర్షణీయం
- జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్



**కామారెడ్డి, జూన్ 06 ( మనంప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'ఉచిత సన్న బియ్యం పథకం' ప్రారంభించి ప్రజాపాలన లో పేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తంచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట పడటమే కాకుండా, పేదలకు సన్నబియ్యం అందుతోందన్నారు.

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా అధికారంలోకి రాగానే ఒక్కో పథకాన్ని అమలు చేస్తు రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమం దిశగా అడుగులు వేస్తోందన్నారు 2025 ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు ఉచితంగా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారని, పేదవాడి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదని అన్నారు. ప్రజాపాలనలో కుటుంబంలో ఒక్కో వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందిస్తూ పేద ప్రజల కడుపు నింపుతొందన్నారు. ఉచిత సన్నబియ్యం పంపిణీ పేద ప్రజలకు ఉపశమనం కలిగించే పథకంగా నిలుస్తోందని, పేదల ఆత్మగౌరవానికి ఈ పథకం ప్రతీకగా నిలవడమే కాకుండా పేదలకు పెద్దపీట వేసిందనడానికి ఇదే నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం పదేళ్ళలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని, ప్రజా పాలనలో ధరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ నూతనంగా రేషన్ కార్డులు మంజూరు కావడం, మూడు నెలల రేషన్ ఉచిత సన్న బియ్యం ఒకేసారి జూన్ నెలలో అందించడం పట్ల సామాన్య ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో యోగా అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి, జూన్ 06 ( మనంప్రతినిధి):** అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం యోగ అవగాహన మరియు సాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, టిజివోస్ జిల్లా కార్యదర్శి సాయిరెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి ముఖ్యమైన అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., నిత్యజీవితంలో యోగాన్ని భాగంగా చేసుకోవాలని, శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత కోసం యోగ సాధన తప్పనిసరి అని, ప్రస్తుతం కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలని, అలాగే వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్యాంశంగా, ఆయుర్ చైతన్యం ఆయుర్వేద మరియు పంచకర్మ వైద్యశాల ప్రోప్రైటర్ డాక్టర్



చైతన్య సురేష్ సహకారంతో యోగ శిక్షకులు మరియు యోగ సాధకులకు ప్రత్యేకంగా రూపొందించిన స్పాన్సర్డ్ టీ-షరట్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జివో సహాధ్యక్షులు చక్రధర్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ గణేష్,టీఎన్జివో సంయుక్త కార్యదర్శి నరసింహులు ,జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్, ఆయుష్ వైద్యాధికారులు డా. వెంకటేశ్వర్లు, డా. దేవయ్య, డా. విజయ, డా. చైతన్య, డా. నసీం సుల్తానా,ఆయుష్ పారామెడికల్ సిబ్బంది శ్రీనివాస్, మహమ్మద్ బైగు, కిషోర్,యోగ శిక్షకులు, ఇతర శాఖల అధికారులు మరియు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో భారీగా హోంగార్డ్ల బదిలీ

- ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి క్రైమ్, జూన్ 06 ( మనం న్యూస్) :** కామారెడ్డి జిల్లాలో హోంగార్డులను బదిలీ చేస్తూ ఎస్పీ రాజేష్ చంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. దీర్ఘకాలికంగా ఒకేచోట పనిచేస్తున్న వీరిని ట్రాన్స్ఫర్ చేస్తూ ఆదేశాలిచ్చారు. అనంతరం హోంగార్డులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. హోంగార్డుల విల్లింగ్ స్టేషన్లు, వారి సీనియారిటీని, ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ట్రాన్స్ఫర్స్ చేశామని తెలిపారు. కౌన్సిలింగ్ పద్ధతిలో పారదర్శకంగా బదిలీలు నిర్వహించామని పేర్కొన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా, స్వయంగా ఆఫీసులో వచ్చి తనను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో ఉద్యోగం క్రమశిక్షణతో కూడినదని ఎస్పీ గుర్తు చేశారు. హోంగార్డులను జనరల్ డ్యూటీ, బ్లూ కోట్స్, ట్రాఫిక్ వంటి విభాగాల్లో నియమించామని చెప్పారు. వారు తమ కేటాయించిన విభాగాల్లో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, ఆర్వోలు నవీన్ కుమార్, కృష్ణ, హోంగార్డ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 24 కేసులలో నాన్ బెయిల్ వారెంట్ ఉన్న పాత నేరస్థుడి అరెస్ట్

**నిజామాబాద్, జూన్ 06 ( మనం బ్యూరో):** 24 కేసులలో నాన్ బెయిల్ వారెంట్ ఇష్యూ అయి తిరుగుతున్నటువంటి పాత నేరస్థుడిని పట్టుకున్నట్టు నిజామాబాదు సి.సి.ఎస్ ఎసిపి నాగేంద్ర చారి తెలిపారు. కామారెడ్డి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నటువంటి మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా దేగ్లూర్ తాలూకా ఖానాపూర్ గ్రామానికి చెందిన బబ్లు బాలాజీ గైక్వాడ్ అలియాస్ ధన్న బాబు అరెస్టు చేసినట్లు తెలిపారు.



బబ్లూ కోసం పోలీసులు గత కొన్ని సంవత్సరాలుగా ఎంత గాలించినా చిక్కడం లేదు. బబ్లూ పై ఇప్పటి వరకు 24 వారెంట్లు ఇష్యూ కావడం కాగా నిజామాబాద్ పరిసర ప్రాంతాల్లో నేరాలు చేయడానికి తిరుగుతున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య కు సమాచారం రాగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం నిజామాబాదు సి.సి.ఎస్ పోలీసులు బబ్లూను చాకచక్యంగా పట్టుకొని కామారెడ్డి పోలీసు వారికి అప్పగించారు. పాత నేరస్తుడుని పట్టుకోవడంలో నిజామాబాద్ సిసిఎస్ ఏసిపి కె. నాగేంద్ర చారి, సీసీఎస్ సీఐ సురేష్ లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య అభినందించారు.

## జాతీయం- అంతర్జాతీయం

# హార్వర్డ్లో విదేశీ విద్యార్థుల ప్రవేశం నిలిపివేత

**న్యూయార్క్, జూన్ 6 :** హార్వర్డ్ యూనివర్సిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ విధించిన ఆంక్షలను ఫెడరల్ కోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, హార్వర్డ్ విశ్వవిద్యాలయం మధ్య విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో హార్వర్డ్లో చదవాలనుకొనే విదేశీ విద్యార్థుల వీసాలపై ఆంక్షలు విధిస్తూ ట్రంప్ జారీ చేసిన ఉత్తర్వులకు బ్రేక్ పడింది. ఆయన ఉత్తర్వులను ఫెడరల్ కోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. ట్రంప్ ఆంక్షల



ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ న్యాయస్థానంలో సవాల్ చేసింది. దీనిపై విచారణ జరగ్గా.. ట్రంప్ ప్రకటనను తాత్కాలికంగా నిషేధిస్తున్నట్లు కోర్టు తీర్పునిచ్చింది. ఈసందర్భంగా అధ్యక్షుడి ఉత్తర్వులు అమల్లోకి వస్తే హార్వర్డ్కు కోలుకోలేని దెబ్బ తగులుతుందని జడ్జి అల్లిసన్ బరోస్ వ్యాఖ్యానించారు. దీనిపై తదుపరి విచారణ ఈనెల 16కి వాయిదా వేశారు.

# సెక్స్ కుంభకోణంలో నిందితుడితో ట్రంప్నకు సంబంధాలు

- నేను లేకుంటే ఓడిపోయేవారే
- మస్క్ సంచలన ఆరోపణలు
- ఎలాన్ మస్క్.. ఓ 'అక్రమ గ్రహాంతరవాసి'
- స్టీవ్ బెనాన్ సంచలన వ్యాఖ్యలు

**వాషింగ్టన్, జూన్ 6 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్నకు సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్స్టెన్తో సంబంధాలు ఉన్నాయని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఆరోపించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ల మధ్య విభేదాలు తీవ్రతరమయ్యాయి. రిపబ్లికన్ ట్యాక్స్ బిల్లును టెస్లా అధినేత వ్యతిరేకించడంతో వీరి మధ్య దూరం పెరిగింది. ఈక్రమంలో ట్రంప్పై మస్క్ సంచలన ఆరోపణలు చేశారు. అతిపెద్ద బాంబు పేల్చాల్సిన సమయం ఆసన్నమైందంటూ మస్క్ ఎక్స్లో ఒక పోస్టు పెట్టారు. అందులో సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్స్టెన్కు సంబంధించిన దర్యాప్తు ఫైళ్లలో ట్రంప్ పేరు కూడా ఉందని ఆరోపించారు. అందువల్లే దర్యాప్తులో వెల్లడైన విషయాలను ఇప్పటివరకు బహిరంగంగా బయటపెట్టలేదని విమర్శించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో దీనికి సంబంధించిన నిజానిజాలు బయటపడతాయన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ను అభిశంసించాలంటూ ఒక నెటిజన్ పెట్టిన పోస్టును మస్క్ సమర్థించారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్తో ఆ స్థానాన్ని భర్తీ చేయాలని ఆ పోస్టులో ఉంది. దీన్ని మస్క్ రీ పోస్టు చేసి.. అవును అని రాసుకొచ్చారు.

కాగా.. అమెరికాలోని అతిపెద్ద సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్స్టెన్ 2019లో హఠాత్తుగా జైల్లోనే అనుమానాస్పదంగా మృతి చెందాడు. అతడికి క్లింటన్, ట్రంప్, ప్రిన్స్ ఆండ్రూ, మిషెల్ బ్లూమ్బెర్గ్ వంటి వారితో సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు కోర్టు పత్రాల్లో వెల్లడైందని ఓ వార్తాపత్రిక నివేదించింది. ఈక్రమంలో జెఫ్రీ మరణం తర్వాత కేసుకు సంబంధించిన దర్యాప్తు ఫైళ్లను బయటపెట్టాలని కొంతమంది డిమాండ్ చేశారు. అందుకు తనకు ఎలాంటి ఇబ్బంది లేదని ట్రంప్ గతేడాది అధ్యక్షుడిగా ఎన్నిక కాకముందు పేర్కొన్నారు. ఆ సమయంలోనే జెఫ్రీ ఎప్స్టెన్తో తనకు ఎలాంటి సంబంధం లేదని, అతడికి చెందిన ప్రైవేటు విమానంలో తాను తిరగలేదని స్పష్టం చేశారు.

తన మద్దతు లేకుంటే 2024 అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్, రిపబ్లికన్





పార్టీ నేతలు ఓటమి పాలయ్యేవారని ఎలాన్ మస్క్ వ్యాఖ్యానించారు. సెనెట్లో రిపబ్లికన్లు 51-49తో ఉండేవారు అని ఆయన గురువారం స్పష్టం చేశారు. రిపబ్లికన్ ట్యాక్స్ బిల్లును మస్క్ వ్యతిరేకించడంతో తాను అసంతృప్తికి గురయ్యానని, శ్వేతసౌధంలో తన స్నేహితుడు లేకపోవడం విచారకరమని ట్రంప్ అంతకు ముందు వ్యాఖ్యానించారు. తాను ఎన్నికల్లో విజయం సాధించడానికి మస్క్ అవసరం లేదని స్పష్టం చేశారు. మస్క్ లేకుండానే పెన్సిల్వేనియాలో తాను గెలిచేవాడినని తెలిపారు. మస్క్ వ్యాపారాలకు ఉపయోగపడే ప్రభుత్వ కాంట్రాక్టులకు, రాయితీలకు కోత వేస్తానని ట్రంప్ హెచ్చరించారు. అదే సమయంలో మస్క్ వరుసగా ఎక్స్లో స్పందించారు. కొత్త పార్టీ పెట్టవచ్చా అని అభిమానులను ప్రశ్నించారు. '80శాతం మందికి ప్రాతినిధ్యం వహించేలా అమెరికాలో కొత్త పార్టీ పెట్టడానికి ఇది సమయమేనా..' అని అడిగారు.

కాగా... ట్రంప్నకు అత్యంత సన్నిహితుడు, గతంలో శ్వేత సౌధం సలహాదారుడిగా పని చేసిన స్టీవ్ బెనాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మస్కు ఓ అక్రమ గ్రహాంతరవాసిగా అభివర్ణించారు. వెంటనే అయన్ను దేశం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. అధ్యక్ష ఎన్నికలకు ముందు ట్రంప్, మస్క్లు చెట్టపట్టాల్ వేసుకొని తిరిగిన ఈ ఇద్దరూ భిన్న ధృవాలుగా మారిపోవడం చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ట్రంప్నకు అత్యంత సన్నిహితుడు, గతంలో శ్వేత సౌధం సలహాదారుడిగా పని చేసిన స్టీవ్ బెనాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మస్కును ఓ అక్రమ గ్రహాంతరవాసిగా అభివర్ణించారు. వెంటనే అయన్ను దేశం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మస్కుకు చెందిన స్పేస్ఎక్స్ సంస్థను సీజ్ చేయాలని అమెరికా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బెనాన్ అక్కడి మీడియాతో మాట్లాడుతూ.. ''అమెరికా ప్రభుత్వం మస్క్ ఇమ్మిగ్రేషన్ అంశంపై విచారణ చేపట్టాలి. ఎందుకుంటే ఆయన వేరే గ్రహం నుంచి అక్రమంగా అమెరికాకు వచ్చినట్లున్నారు. వెంటనే ఆయన్ను దేశ బహిష్కరణ చేయాలి'' అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. తక్షణమే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ విడుదల చేసి.. స్పేస్ఎక్స్ సంస్థపై చర్యలు తీసుకోవాలన్నారు. అర్థరాత్రిలోగా ఆ సంస్థను సీజ్ చేయాలని కోరారు. అంతేకాకుండా అమెరికా రక్షణశాఖ కార్యాలయం పెంటగాన్ నుంచి చైనాకు సంబంధించిన కీలక సమాచారాన్ని మస్క్ తస్కరించేందుకు ప్రయత్నించారని బెనాన్ తీవ్ర ఆరోపణలు చేశారు. మస్క్కు భద్రత నిలిపివేయాలని, అంతేకాకుండా ఆయనకు చెందిన సంస్థలతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు.

**మోడీజీ సీజ్ఫైర్ చేయండి**
**'ట్రంప్-మస్క్' పై పేలుతున్న మీమ్స్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్, ఎలాన్ మస్కల మధ్య తలెత్తిన వివాదం చర్చనీయాంశంగా మారింది. వీరి మధ్య విభేదాలకు సంబంధించిన మీమ్స్ నెట్టింట వైరల్గా మారుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్,ఎలాన్ మస్క మధ్య బంధం బీటలు వారింది. డోజ్ శాఖ నుంచి వైదొలిగిన మస్క్ .. ట్రంప్పై సంచలన ఆరోపణలు చేస్తున్నారు. ఈక్రమంలోనే వీరి మధ్య వివాదాన్ని తగ్గించేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ జోక్యం చేసుకోవాలంటూ సోషల్ మీడియా వేదికగా మీమ్స్ హల్చల్ చేస్తున్నాయి. ఇటీవల భారత్- పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దీనికి తానే కారణమంటూ ట్రంప్ పాడిన పాటే పాడుతున్నారు. తాజాగా మస్క్, ట్రంప్ మధ్య విభేదాల నేపథ్యంలో.. మోడీ ఇందులో జోక్యం చేసుకొని వీరి మధ్య కాల్పుల విరమణ ఒప్పందం చేయాలంటూ నెటిజన్లు మీమ్స్ వేస్తున్నారు. ఒక నెటిజన్ ఏకంగా మోడీ పేరుతో ఖాతా తెరిచి ఒక పోస్టు పెట్టాడు. అందులో 'భారత్ మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ చర్చల తర్వాత ట్రంప్, మస్కల మధ్య తక్షణ కాల్పుల విరమణకు అంగీకారం వచ్చింది. ఇందుకు నేను ఎంతో సంతోషిస్తున్నా. గొప్పగా ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్న ఇద్దరికి అభినందనలు' అని రాసుకొచ్చారు. ఇది ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అవుతోంది.

# నేను పారిపోయానంతే.. దొంగను కాను : విజయ్ మాల్యా

**బెంగళూర్, జూన్ 6 :** ఓ పాడ్కాస్ట్లో పాల్గొన్న మాల్యా తాను అరెస్టు అయ్యే పరిస్థితులు ఉన్నాయి కాబట్టే భారత్ను వీడానని అన్నారు. బ్యాంకులకు రూ.వేల కోట్లు ఎగవేసి విదేశాల్లో దాక్కొన్న బిలియనీర్ విజయ్ మాల్యా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనీలాండరింగ్ కేసులో అరెస్టయ్యే పరిస్థితులు ఉన్నాయి కాబట్టే తాను దేశాన్ని వీడానని పేర్కొన్నారు. దొంగతనం చేయలేదని.. అసలు దొంగతనం ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. తాను భారత్ నుంచి పారిపోయానని.. కానీ దొంగను కానని అన్నారు.

''భారత్ నుంచి వెళ్లిపోయినందుకు నన్ను దేశం నుంచి పారిపోయిన వ్యక్తి అని పిలవండి. కానీ దొంగ అని ముద్ర వేయకండి. ముందస్తు ప్రణాళికలో భాగంగానే 2016లో నేను భారత్ నుంచి విదేశాలకు వెళ్లాను. కొన్ని కారణాల వల్ల తిరిగి రాలేకపోయాను. ఈ దొంగతనం అనే విషయం ఎక్కడి నుంచి వచ్చింది. భారత్లో న్యాయమైన విచారణ, గౌరవప్రదమైన జీవితం ఉంటుందని హామీ ఇస్తే దేశానికి తిరిగి వచ్చే విషయం గురించి ఆలోచించేవాడిని.. కానీ ఆ విధంగా ఉండదని నాకు తెలుసు'' అని మాల్యా అన్నారు.



కింగ్ఫిషర్ ఎయిర్లైన్స్ పునర్నిర్మాణ ప్రణాళికతో తాను అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీని సంప్రదించి.. తాను సమస్యల్లో ఉన్నట్లు ఆయనకు చెప్పానని మాల్యా అన్నారు. ఈ ఆర్థిక మాంద్యంలో పని చేయలేనని.. అందుకుగాను కింగ్ఫిషర్ ఎయిర్లైన్స్ విమానాల సంఖ్యను తగ్గించాలని, ఉద్యోగులను తొలగించాలని భావిస్తున్నట్లు తెలిపానన్నారు. అయితే ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోవద్దని, బ్యాంకుల నుంచి మద్దతు లభిస్తుందని ప్రణబ్ ముఖర్జీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అనంతరం పలు ఆర్థిక ఇబ్బందుల వల్ల తాను దేశాన్ని వీడాల్సి వచ్చిందని తెలిపారు. కింగ్ఫిషర్ ఎయిర్లైన్స్ రుణాల విషయంలో మోసం చేసినట్లు విజయ్ మాల్యా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దేశం విడిచి వెళ్లిపోయిన ఆయన మార్చి 2016 నుంచీ బ్రిటన్లో నివసిస్తున్నారు. మాల్యాను భారత్కు రప్పించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్న విషయం విధితమే. తాను తీసుకున్న రుణాలకు అనేక రెట్లు బ్యాంకులు తన నుంచి వసూలు చేశాయని.. అందుకు సంబంధించిన అకౌంట్ స్టేట్మెంట్లను అందించాలని కోరుతూ ఆయన ఇటీవల కర్ణాటక హైకోర్టును (ఓ్చట్సు్జు్చ ఏజీజూి ఇౌ్టు) ఆశ్రయించారు.

# దేశంలో 5 వేలు దాటిన కొవిడ్ కేసులు

- కోవిడ్ మృతుల సంఖ్య 55

ఢిల్లీ, జూన్ 6: దేశంలో ప్రస్తుతం 5,364 కొవిడ్ యాక్టివ్ కేసులు ఉన్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. దేశంలో కొవిడ్ వ్యాప్తి రోజురోజుకీ పెరుగుతోంది. తాజాగా ఈ వైరస్ బారిన పడినవారి సంఖ్య ఐదు వేలు దాటింది. ఇప్పటివరకు కొవిడ్తో దేశవ్యాప్తంగా 55 మంది మరణించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ తాజా డేటా ప్రకారం.. జూన్ 6న ఉదయం 8 గంటల వరకు దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 5,364లకు చేరింది. గత 24 గంటల్లో 498 కొత్త కేసులు నమోదవగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరణించిన వారిలో ఇద్దరు కేరళకు చెందినవారు కాగా.. పంజాబ్, కర్ణాటకలలో ఒక్కొక్కరు ఉన్నారు. కేరళలో అత్యధికంగా 1,679 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, పశ్చిమబెంగాల్, ఢిల్లీ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

కేసుల సంఖ్య వేగంగా పెరుగుతుందని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ.. అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసర వైద్య సదుపాయాలు, ఆక్సిజన్ సహా అవసరమైన వైద్య సామగ్రిని ఏర్పాటుచేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచించింది. వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు అప్రమత్తంగా ఉంటూ.. తగిన



జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

**రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా..**

డేటాబోర్డులో వెల్లడించిన సమాచారం ప్రకారం.. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 5,364 గా ఉండగా, కేరళలో అత్యధికంగా 1,679 కేసులు నమోదయ్యాయి. గుజరాత్ 615, పశ్చిమబెంగాల్ 596, ఢిల్లీ 592, మహారాష్ట్ర 548, కర్ణాటక 451, తమిళనాడు 221, ఉత్తరప్రదేశ్ 205, రాజస్థాన్ 107, హరియాణా 78, ఆంధ్రప్రదేశ్ 62, బిహార్ 37, మధ్యప్రదేశ్ 36, ఛత్తీస్గఢ్ 24, ఒడిశా 23, పంజాబ్ 21, పుదుచ్చేరి, సిక్కింలలో ఒక్కో రాష్ట్రంలో 12 చొప్పున కేసులు, అస్సాం 10, గోవా, ఝార్ఖండ్ 8, జమ్మూకశ్మీర్ 7, తెలంగాణ 5, ఉత్తరాఖండ్ 3, చండీగఢ్ 2, త్రిపుర, హిమాచల్ప్రదేశ్లో చెరో ఒకరు కోవిడ్ బారినపడినట్లు తెలుస్తోంది. అరుణాచల్ ప్రదేశ్, మిజోరాంలలో ఎటువంటి కేసులు నమోదు కాలేదు.

# మహిళలు పొట్టి దుస్తులు ధరించడాన్ని నేనొప్పుకోను

## మధ్యప్రదేశ్ మంత్రి వివాదాస్పద వ్యాఖ్య

**ఇండోర్, జూన్ 6 :** మధ్యప్రదేశ్కు చెందిన బీజేపీ సీనియర్ నేత, రాష్ట్ర కేబినెట్ మంత్రి కైలాశ్ విజయ్ వర్గీయ గురువారం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మహిళలు పొట్టి దుస్తులు ధరించడాన్ని తాను ఆమోదించబోనని, విదేశీ ఆచారమైన ఈ ధోరణి భారత సంప్రదాయానికి విరుద్ధమని అన్నారు. మహిళను దేవతా రూపంగా తాను చూస్తానని చెప్పారు. ఇండోర్లో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక బీజేపీ నేత ఒకరు క్లుప్తంగా చేసిన ప్రసంగాన్ని అభినందిస్తూ.. నాయకుల చిరు ప్రసంగాలను మహిళల పొట్టి దుస్తులతో పోల్చే విదేశీ సామెత అనుచితమంటూ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

నిండైన దుస్తులతో సింగారించుకునే మహిళను మనం అందానికి ప్రతిరూపంగా చూస్తామని, విదేశాల్లో మహిళలు ఎంత తక్కువ దుస్తులు ధరిస్తే అంత అందమైనదిగా చూస్తారన్నారు. మంత్రి మాటలకు సభికులు నవ్వులు, చప్పట్లతో స్పందించారు. చాలాసార్లు అమ్మాయిలు తనతో సెల్ఫీలు దిగేందుకు వస్తారని, ముందు నిండుగా దుస్తులు ధరించి తర్వాత సెల్ఫీలకు రావాల్సిందిగా తాను వారికి చెబుతుంటానని కైలాశ్ విజయ్వర్గీయ అన్నారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది.

# జపాన్ మూన్ మిషన్ విఫలం

**టోక్యో,జూన్ 6 :** జపాన్కు చెందిన ఓ ప్రైవేటు కంపెనీ చేపట్టిన జాబిల్లి యాత్ర విఫలమైంది. చంద్రుడిపై తొలిసారి అడుగుపెట్టేందుకు ప్రైవేట్ అంతరిక్ష సంస్థ 'ఐస్పేస్' మూన్ మిషన్ను ప్రయోగించింది. అయితే, జాబిల్లిపై దిగే సమయంలో 'రెసిలెన్స్' ల్యాండర్తో సంబంధాలు తెగిపోవడంతో ప్రయోగం విఫలమైంది. జూన్ 6, 2025 ఉదయం 8:00 గంటలకు ల్యాండర్తో కమ్యూనికేషన్ ఆగిపోయినట్లు ఐస్పేస్ మిషన్ కంట్రోలర్లు వెల్లడించారు. వాటిని తిరిగి పునరుద్ధరించడం అసంభవమని.. దీంతో మిషన్ను ముగించామని పేర్కొన్నారు. దీనికి గల కారణం ఏంటనే విషయాన్ని తెలుసుకోవడం కోసం ప్రయత్నిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు తకేషి హకమడ తెలిపారు. రెసిలెన్స్ ల్యాండర్ను ఈ ఏడాది జనవరిలో స్పేస్ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ నుంచి ప్రయోగించారు. దాదాపు ఐదు నెలల పాటు ప్రయాణించిన ఈ వ్యోమనౌక మే నెలలో చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశించింది. ప్రణాళిక ప్రకారం ఈ ల్యాండర్ జాబిల్లి ఉపరితలంపై ఉన్న 'మేర్ ఫ్రిగోరిస్' అనే పాయింట్ వద్ద సాఫ్ట్ ల్యాండ్ అవ్వాలి. అయితే రెసిలెన్స్ కక్ష్య నుంచి విడిపోయి గమ్యస్థానానికి వెళ్లిన తర్వాత మిషన్ కంట్రోలర్లు ల్యాండర్తో కమ్యూనికేషన్ను కోల్పోయారు. కాగా.. ఐస్పేస్ జాబిల్లి యాత్రకు యత్నించడం ఇది రెండోసారి. 2023లోనూ ల్యాండర్ను పంపించగా.. అది విఫలమైంది. ఇక, జాబిల్లిని చేరుకున్న అయిదో దేశంగా జపాన్ ఇప్పటికే గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే.

# మోడల్ అంగన్వాడి కేంద్రంగా తీర్చిదిద్దాలి

- అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో కూడిన విద్యను భోదించాలి
- ఇంటి స్థలం ఉన్నట్రాన్స్ జెండర్స్ కి ఇందిరమ్మ ఇల్లు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట, జూన్ 6 (మనం ప్రతినిధి):** ప్రాజెక్ట్ కి ఒక్క మోడల్ అంగన్వాడీ కేంద్రం తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నందు జరిగిన సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 6 ప్రాజెక్ట్ లు ఉన్నాయి అని ప్రాజెక్ట్ కి ఒక్క అంగన్వాడీ కేంద్రాన్ని ప్రైవేట్ ప్లే పాఠశాలలకి దీటుగా అంగన్వాడీ కేంద్రాలు తీర్చేదిద్దెంకు ఒక్కొక్క సెంటర్ కి 2 లక్షల చొప్పున మొత్తం 12 లక్షలు రూపాయలు మంజూరు చేయటం జరుగుతుందని వీటిని పంచాయతీ రాజ్ ఇంజనీర్ల ద్వారా అంచనా విలువలు తయారుచేపించుకొని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టాలని సూచించారు.

వీటితో పాటు అంగన్వాడీ సెంటర్లకి త్రాగునీరు, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటి లాంటి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.వేసవి సెలవులు అనంతరం అంగన్వాడీ కేంద్రాలలో పరసరాలు, టాయిలెట్స్ పరిశుభ్రం చేపించాలని, అన్నారు. టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ లకి ఏమైనా మరమ్మత్తులు ఉంటే ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీర్ అధికారులతోచేపించాలనిసూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో రేషన్ పరిశీలించుకోవాలని తెలిపారు.బడిబాట కార్యక్రమం తోపాటు అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులు ప్రీ స్కూల్ లో చేరేలా ప్రచారం చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్న పిల్లలని భయ పెట్టకుండా క్రమశిక్షణ, పెద్దలని గౌరవించటం, ఆటపాటలతో కూడిన విద్యను ప్రణాళికలో భాగంగా భోదించాలని అన్నారు .మంచి ఆక్టివిటీస్ చేసిన టీచర్లకి జిల్లాలో ముగ్గురికి ప్రశంస పత్రం తో పాటు, బహుమతి ఇస్తామని స్పష్టం చేశారు.నిర్మాణం పూర్తి అయినా అంగన్వాడీ కేంద్రాలను పంచాయతీ రాజ్ ఇంజనీర్ అధికారులు నుండి స్వాధీనం చేసుకొని త్వరగా ప్రారంభించి అందుబాటులోకి తీయనుకోనిరావాలని వెల్లడించారు. ఇంటి స్థలం ఉన్న ట్రాన్స్ జెండర్స్ లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని అలాంటి వారిని గుర్తించాలని అధికారులకి సూచించారు.

ట్రాన్స్ జెండర్స్ కొరకు సూర్యాపేట పట్టణంలో టైలరింగ్ సెంటర్ ఏర్పాటు చేయటం జరిగిందని దాని ద్వారా ఆర్థిక లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు వృద్ధా ఆశ్రమం, చిల్డ్రన్ హోమ్, సఖి సెంటర్ లలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో పది మంది ఉద్యోగులు ఉంటే అంతర్గత విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని దానికి సంబంధించి అన్ని కార్యలయాలకి సర్క్యులర్ జారీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో డి డబ్ల్యూ ఓ నరసింహారావు, సి డి పి ఓ లు రూప, శ్రీవాణి, శ్రీజ, పారిజాత,నిర్మల, కిరణ్మయి,సూపర్ వైజర్లు చంద్రిక, అరుణ, సునీత,డి సి పి ఓ రవి,మహిళా సాధికారత కో ఆర్డినేటర్ చైతన్య, సఖి ఇంచార్జి హేమలత,ఎఫ్ ఆర్ ఓ వినోద్, పోషణ్ అబ్యాన్ కో ఆర్డినేటర్ కృష్ణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అనంతరం పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారుల తో డి ఎం ఎఫ్ టి.,వివిధ గ్రాట్ల అబివృద్ది పనుల పురోగతి పై చర్చించి త్వరితగతిన పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ. వివి అప్పారావు, ఆర్ అండ్ బి ఈ ఈ సీతరామయ్య, పిఆర్ ఎస్ఈ.కె. రామచంద్రా రెడ్డి, ఈఈ వెంకటయ్య, ఈఈ మాధవి,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. భూ భారతి తో మెరుగైన సేవలు

రెవిన్యూ సదస్సులు ద్వారా పరిష్కారం రేషన్ పంపిణిని, పల్లే ప్రకృతి వనం పరిశీలించిన అదనపు కలెక్టర్ భూ భారతి ద్వారా రైతులకి మెరుగైన సేవలు అందించటం జరుగుతుందిని ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేయనుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం నూతనకల్ మండలం తాళ్ళసింగారంలో జరుగుతున్న రెవిన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

తాళ్లసింగారం గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సుల ద్వారా 233 మంది ధరఖాస్తులు సమర్పించారాని అదనపు కలెక్టర్ తెలిపారు. రెవిన్యూ సదస్సులలో రైతులు తమ భూములకి సంబందించి అన్ని సర్టిపికెట్లు జత చేసి భూ సమస్యలను ధరఖాస్తు రూపంలో సమర్పించాలని తదుపరి అధికారులు క్షేత్ర స్థాయి లో విచారణ చేసి సమస్య పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు.నూతనకల్ మండలం సోమ్లాతండా గ్రామంలోని రేషన్ దుకాణం అదనపు కలెక్టర్ సందర్శించి ప్రజలు ఇబ్బందిపడకుండా ప్రభుత్వం ఆదేశాల ప్రకారం సన్నబియ్యం మూడు నెలలకి సరిపడేవి ఒక్కేసారి పంపిణి చేయాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. తదుపరి గ్రామంలోని పల్లెప్రకృతి వనంని సందర్శించి పండ్ల మొక్కలు ఎక్కువగా నాటలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో, తహసీల్దార్ శ్రీనివాస్, కార్యదర్శి వెంకన్న అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్యూరెన్స్ చెక్ అందించిన ఎస్పి




**సూర్యాపేట జూన్ 6 (మనం ప్రతినిధి) :** పోలీస్ సాలరీ ప్యాకేజీ యస్ బి ఐ బ్యాంక్ అంకౌంట్ ఇన్స్యూరెన్స్ ద్వారా 10 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ చెక్. తిరుమలగిరి పోలీస్ స్టేషన్ నందు పని చేస్తూ అకాలంగ మరణించిన హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుటుంభానికి ఇన్స్యూరెన్స్ చెక్ ను శుక్రవారం ఎస్పి నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయం లో అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా . పోలీసు లకు ప్రత్యేక సాలరీ ప్యాకేజీ ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా పోలీసు సిబ్బంది సాధారణ మరణం సంభవిస్తే ఈ పోలీస్ సాలరీ ప్యాకేజ్ అకౌంట్ ద్వారా 10 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ అందించడం జరుగుతుందన్నారు ఈ స్కీం ద్వారా మరణించిన రమేష్ కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల చెక్కు అందజేయడం జరిగినది అని, ఈ స్కీం పోలీసు కుటుంబాలకు ఎంతగానో ఆర్థిక బాసట నిలుస్తుంది అని ఎస్పి అన్నారు. ప్రమాదం వల్ల మరణిస్తే సిబ్బంది కుటుంభానికి 1 కోటి రూపాయల ఇన్సురెన్స్ ఈ ప్యాకేజీ నందు కలదు. సిబ్బంది అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ స్కీం ను రూపొందించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రవిందర్ రెడ్డి, ఏ వో.మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్, మహిళా యస్ ఐ మౌనిక, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూర్యాపేట రీజినల్ మేనేజర్ అనిల్ కుమార్, చీఫ్ మేనేజర్ విద్యాసాగర్, చీఫ్ మేనేజర్ మోహన్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి

బక్రీద్ పండుగ సందర్భంగా శుక్రవారం జిల్లా ఎస్పీ నరసింహ ముస్లిం సోదరి, సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిధిలోని ఈద్గలు, మసీద్ ల వద్ద రక్షణ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు . ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తీసుకోవడం జరిగినది, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ప్రధాన చౌరస్తాలో పోలీసు పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

ప్రజలందరు సోదర భావంతో తమ పండగలు సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు. సామాజిక మధ్యమాలు ఫేస్బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ మొదలగు వాటిలో ఇతరులను కించపరిచే విధంగా పోస్టులు చేయరాదని ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా పోస్టులు పెట్టరాదు అని సోషల్ మీడియా పై పోలీసు వారి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎవరైనా అనుచిత పోస్టులు పెడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. శాంతి భద్రతలు పరిరక్షించడంలో పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బడిబాట కార్యక్రమం



**త్రిపురారం, జూన్ 6 (మనం న్యూస్) :** త్రిపురారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం శనివారం నిర్వహించారు.ప్రాథమిక, ప్రాథమికఉన్నత పాఠశాలలతో పాటు తెలంగాణ మోడల్ స్కూల్,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కొరకు గ్రామస్థాయిలో గ్రామసభలు వివిధ స్థాయి అధికారులతో మరియు గ్రామంలో ఉన్న గ్రామ పెద్దలు యువకులు అందరితో గ్రామసభ ఏర్పాటు చేసుకుని ప్రాథమిక స్థాయిలో ఐదు నుంచి పది సంవత్సరాల పిల్లలను మరియు ప్రాథమికోన్నత స్థాయి ఉన్నత స్థాయిలో ఐదు నుంచి 14 సంవత్సరాల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండలంలోని అందరు ప్రధానోపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామ సభను ఏర్పాటు చేసుకోవడం జరిగినది. బడిబాటలో భాగంగా పెద్ద దేవులపల్లి గ్రామంలో గ్రామ సభను ఉద్దేశించి ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందజేయబడుతుందని,ప్రభుత్వ పాఠశాలలోనే ఉచిత పాఠ్యపుస్తకాలు,రెండు జతల యూనిఫాంసు మధ్యాహ్న భోజనము వారానికి మూడుసార్లు గుడ్లు మూడుసార్లు రాగి జావా పిల్లల్లో రక్తహీనత లోపించకుండా మధ్యాహ్న భోజనం అందిస్తూ నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలోనే అందిస్తున్నామని అదేవిధంగా గత సంవత్సరం వరకు ఉన్నత పాఠశాల బాల బాలికలకు ఉచిత నోటు పుస్తకాలు అందించడం జరిగినది.కానీ ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రాథమిక స్థాయి పాఠశాలల్లో కూడా ఉచిత నోటు పుస్తకాలు అందించడం జరుగుతుంది.కావున మండలంలోని విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించి మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా నాణ్యమైన విద్యను పొందే విధంగా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని గ్రామసభలలో చెప్పుకోవడం జరిగినది వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు ఐదు రోజుల కెపాసిటీ బిల్డింగ్ పై శిక్షణను అందించి ప్రతి విద్యార్థి లెర్నింగ్ లో తరగతికి అనుగుణంగా సాధించే విధంగా కృషి చేయాలని,బడి బయట ఉన్న పిల్లలు బడిలో ఉండే విధంగా పిల్లలు ఉండే చోటు పాఠశాలలే అని అదేవిధంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు భవిత సెంటర్లో విద్య అందించబడుతుందని చెప్పడం జరిగినది.అదేవిధంగా రేపటినుండి కూడా ప్రతి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు డోర్ టు డోర్ సర్వే నిర్వహించి 13వ తారీకు నాడు జరిగే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని కూడా గ్రామస్థాయిలో అందరి సహకారంతో పెద్ద ఎత్తున అక్షరాభ్యాసం కావించి మండలంలో ఎక్కువగా విద్యార్థులను నమోదు చేయాలని జీరో నమోదు ఉన్న పాఠశాలలను కూడా విద్యార్థుల నమోదుకు కృషి చేయాలని తెలియచేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమావత్ రవి,ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు అంబటి రాము,అంబటి సోమన్న రాములు, ఉపాధ్యాయులు రామారావు లక్ష్మయ్య,గోవర్ధన్ రెడ్డి, సైదులు, మధుసూదన్,అంజయ్య,జ్యోతి, కొండయ్య,లక్ష్మమ్మ, సతీష్, వెంకటయ్య పాల్గొనడం జరిగినది మండలంలోని వివిధ పాఠశాలల్లో కూడా ప్రధానోపాధ్యాయని అంజి కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడలో రాణించాలి



- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్

**నడిగూడెం, జూన్ 6(మనం న్యూస్) :** చదువుతోపాటు యువకులు కూడా క్రీడల్లో రాణించాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలో స్థానిక బాలుర పాఠశాలలో 40 రోజుల నుండి వేసవి కాల క్రీడా శిక్షణ తరగతులు ముగిశాయి. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఉత్తమ్ పద్మావతి యువసేన తరపున మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాట్లు చేశారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ మానసికంగా శారీరకంగా ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని క్రీడల్లో కూడా ఉద్యోగ అవకాశాలు ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఓటమి ఎన్నో పాఠాలు నేర్పిస్తుందని చిన్నతనం నుండి గెలుపు ఓటములను స్వీకరించి జీవితంలో సవాలులను స్వీకరించి క్రమశిక్షణతో మంచి స్థాయిలోకి రావాలన్నారు. యువత మద్యపానం, ధూమపానం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంతోమంది క్రీడాకారులు శిక్షణ ఇస్తూ క్రీడాకారులు క్రీడల్లో ఉద్యోగాలు ఉపాధి రంగాలలో రాణించటానికి కృషి చేస్తున్న పల్లపు నాగేశ్వరావును అభినందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీరాజుద్దీన్, ఇంతియాజ్, శ్రీధర్, యువకులు శ్రీకాంత్, కరుణాకర్, హరీష్, సాయి, వెంకటేష్, వంశీ, సమాద్, సాయి, మహేష్, మధు, షకీల్ తదితరులు ఉన్నారు.

# పండుగలా బడిబాట ఉత్సవాలు

**నేరేడుచర్ల, జూన్ 6 మనం న్యూస్ :** నేరేడుచర్ల పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన పాఠశాలలో సమన్వయ సమావేశం నిర్వహించారు ముఖ్య అతిధిగా తాసిల్దార్ సురిగి సైదులు గౌడ్ అతిథులుగా పుర ప్రముఖులు కొనతం చిన్న వెంకటరెడ్డి, ధనుంజయ నాయుడు, కొదమగుండ్ల నగేష్, వాసా కరుణాకర్ చిలకరాజు శ్రీను, సమభావన సంఘ ప్రతినిధులు, అంగన్వాడి టీచర్లు,మెప్మా ఆర్పిలు, తల్లిదండ్రులు,యువకులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనిన ఇట్టి సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందని,అనుభవజ్ఞులు అంకితభావం కలిగిన ఉపాధ్యాయుల బోధన, క్రమశిక్షణ, క్రీడలు, సాంస్కృతిక అంశాలయందు అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నారని ప్రభుత్వం అనేక వసతులు సదుపాయాలు విద్యార్థులకు కల్పిస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. పట్టణ పురవీధుల్లో నిర్వహించిన బడిబాట భారీర్యాలీనందు ప్రముఖ డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ బృందం డప్పుకళాప్రదర్శన అందర్నీ అలరించింది.



# ప్రభుత్వ పాఠశాలతోనే విద్యార్థులకు గుర్తింపు




**మునుగోడు, జూన్ 06(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో, భాగంగా గ్రామ సభ నిర్వహించారు, ప్రధానోపాధ్యాయులు సుంకరి భిక్షం గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ కర్ణాటక స్వామి యాదవ్ మాజీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.

ప్రభుత్వ పాఠశాల విద్యతోనే విద్యార్థులకు అన్ని రంగాల్లో గుర్తింపు వస్తుందని అన్నారు, ప్రవేట్ స్కూలుకు పంపే విద్యార్థుల తల్లిదండ్రులు ఒక్కసారి ఆలోచించాలని కోరారు, వేలకు వేలు ఫీజులు వసూలు చేసి విద్యార్థులను సమాజంలో పనికి రాకుండా తీర్చిదిద్దుతున్నారని ప్రైవేట్ స్కూలు నడిపే యాజమాన్య సంస్థలను నమ్మి మోసపోయి విద్యార్థులకు మంచి భవిష్యత్తు లేకుండా చేయకూడదని తెలిపారు, తల్లిదండ్రులు ఒక్కసారి ఆలోచించి విద్యార్థుల భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో మంచి నాణ్యమైన విద్య అందిస్తున్నామని అన్నారు, ప్రభుత్వ పాఠశాలలతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో. ప్రధానోపాధ్యాయులు, భాతరాజు అంజయ్య, సుధాకర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎండి షాహిదా, పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి,టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు, పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం 3వార్డు అధ్యక్షుడిగా వట్టికూటి శ్రీనివాస్ నియామకం



**హుజూర్ నగర్, జూన్ 6,మనం న్యూస్ :** పట్టణంలోని 3వ వార్డు అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన వట్టికూటి శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు శుక్రవారం బీసీ భవన్ లో నియామక పత్రం అందజేసి మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఎత్తివేయాలన్నారు. బీసీలను క్షేత్రస్థాయిలో ఐక్యంగా తీసుకు రావాల్సిన బాధ్యత బీసీ నాయకత్వంపై ఉందన్నారు.బీసీల ఐక్యత కోసం వార్డుల వారిగా కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు,కాలువ వెంకటేశ్వ రావు,కడియాల అశోక్, వార్డు అధ్యక్షులు కొత్తూరి బ్రహ్మాచారి,బండి నాగేశ్వరరావు, శెట్టి శ్రీనివాస్,వేముల అఖిల్,కర్నే కృష్ణ,గంజి శివ,అనీఫ్,ఉప్పుతల లక్ష్మణ్, కొట్టు శేఖర్,ఓరుగంటి మధు, తదితరులు,పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి పథకం

**అడవిదేవులపల్లి, జూన్ 6,మనం న్యూస్ :** పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి పథకం వరం లాంటిదని తహసీల్దార్ రాగ్యనాయక్ అన్నారు.శుక్రవారం నాడు మండల పరిధిలో ని మొలక చర్ల గ్రామపంచాయతీ లోని రైతు వేదిక నందు జిలకరకుంట తండా గ్రామ పంచాయతీ లబ్ధిదారులకు ఆయన చేతులమీదుగా కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతం లో



ఆడబిడ్డలకు వివాహాలు చేయాలంటే నిరుపేద కుటుంబాలకు ఎంతో భారంగా ఉండేదని,ఇప్పుడు ఆ కష్టాలు లేకుండా ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వాలు పేదలకు ఆడబిడ్డాలంటే భారం కాకూడదు అని ఉద్దేశం తో ఈ పథకాన్నీ అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అర్హులున్న ప్రతి ఒక్కరు ఇటువంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.చెక్కులు అందుకున్న వారిలో హతిరాం నాయక్, పూలు,దేవి తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు శంకుస్థాపన

**త్రిపురారం, జూన్ 6 మనం న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ లో భాగంగా అర్హులైన నిరుపేదలకు పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమం త్రిపురారం మండలం లో బొర్రాయపాలెం గ్రామంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి,అనంతరెడ్డియువ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవికుమార్, వసంత అలాగే గ్రామ పార్టీ అధ్యక్షులు నక్క సైదయ్య బొర్రాయపాలెం గ్రామ కార్యదర్శి పెద్దలు గద్దల రామయ్య,బాలాజీ నాయక్,రేషన్ డీలర్ రామునాయక్,అలాగే కార్యకర్తలు తోటిపల్లి



జానకిరాములు,తోటపల్లి లింగయ్య,అలాగే కాంగ్రెస్ పార్టీ గ్రామ మహిళా కార్యకర్తలు మరియు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మొండి కత్తి నాగమ్మ,వెంకటయ్య పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఎస్ వి ఏ ఆర్ బడిబాట కార్యక్రమం విజయవంతం

**నాగార్జునసాగర్, జూన్ 6(మనం న్యూస్) :** శ్రీ వేమూరి అభిరామేశ్వరరావు ఆదర్శ ఉన్నత పాఠశాల పైలాన్ కాలనీ నాగార్జునసాగర్ నందు బడిబాట కార్యక్రమానికి పాఠశాల ప్రధానాచార్యులు పి శేషు అధ్యక్షతన బడిబాట కార్యక్రమం విజయవంతం చేయుటకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు ప్రతి ఇంటి తలుపు తట్టి ప్రభుత్వ పాఠశాలకు పిల్లలు పంపమని అభ్యర్థిస్తూ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమానికి గ్రామ సభ ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాల ప్రాతినిధ్యంతో, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతోమాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యాభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు హాజరై పాఠశాల అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు మరియు ఇతర అంశాల గురించి తమ యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలు చేసినారు.మన ఊరి పాఠశాలలో విద్యార్థుల నమోదుకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమం లో బి. సి సంఘం అధ్యక్షులు రాందాస్ ఓ. బి. సి కాంగ్రెస్ అధ్యక్షులు జంగయ్య పూర్వ ప్రధాన చార్యులు రాములు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర వ్యవసాయ విధానంద్వారా అధిక లాభాలు

● **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్, జూన్ 6 (మనం ప్రతినిధి):** కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర కార్యక్రమాన్ని చెన్నారావు పేట మండలం అమీన్బాద్ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని నర్సంపేట డివిజన్ రైతులు ఒక నెల వరి పంటను ఆలస్యంగా వేస్తున్నారని, ముందుగా వేయాలని సూచించారు. ముఖ్యంగా నీటి వనరులు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వరిని తొందరగా విత్తడం వలన అధిక దిగుబడి సాధించవచ్చని, తెగుళ్లు మరియు చీడ పీడలప్రభావం తగ్గించవచ్చని అలాగే ముందుగా వరి కోయవచ్చని వివరించారు. అలాగే, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు వాడాలని అలాగే రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్న సూచనలు చేశారు.రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణ,చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలను కూడా చేయాలని, సమగ్ర వ్యవసాయ విధానం ను అనుసరించాల్సిన అవసరాన్ని జిల్లా కలెక్టర్ వివరించారు. రైతుల ఆదాయాన్ని పెంచడమే కాక, వ్యవసాయాన్ని స్థిరీకరిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో 1.8 లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించబడినదని విషయాన్ని వారు మరోసారి గుర్తు చేశారు.అదేవిధంగా, చిన్న తరహా వ్యవసాయ యంత్రాల వాడకం ద్వారా పెట్టుబడి తగ్గించి దిగుబడి పెంచుకోవచ్చని వివరించారు. రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమం లో మరియు వికాసిత్ కృషి సంకల్ప అభియాన్ లోని శాస్త్రవేత్తల సలహాలను క్రమం తప్పకుండా పాటించడం ద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చని రైతులకు సూచించారు. వికశిత్ కృషి సంకల్ప్ జిల్లా నోడల్ ఆఫీసర్ డా. రాజన్న ప్రోగ్రాం కోఆర్డినేటర్, కేవికే మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు, కార్యాచరణ అంశాలు గురించి రైతులకు వివరించారు. కార్యక్రమం ద్వారా రైతులలో శాస్త్రీయ అవగాహన పెంపొందించి, మెరుగైన వ్యవసాయ పద్ధతులు అమలు చేయడం లక్ష్యమని చెప్పారు. అలాగే డా. తమ్మీ రాజు గారు పశు పోషణ, టీకాలు మరియు పరి శుభ్రమైన పాల ఉత్పత్తి గురించి వివరించారు.జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ ఖరీఫ్ సీజన్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, పచ్చి రొట్ట పంటలను సాగు చేయడం నేలలో భూసారం పెరుగుతుందని మరియు అధిక దిగుబడి రకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖజాయింట్ డైరెక్టర్, డా. బాలకృష్ణ , మాట్లాడుతూ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ క్రింద ఎవరైనా లోన్ తీసుకొని పశువుల పెంపకం చేపట్టాలి అని తెలిపారు.దామోదర్ రెడ్డి , ఏడిఏ, నర్సంపేట, శాస్త్రవేత్తలు డా. రాజు మరియు శతీష్ చంద్ర , స్థానిక మండల రెవిన్యూ అధికారి ఫణికుమార్ , మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి గార్లతో పాటు రైతులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

**భూభారతి రెవెన్యూ సదస్సుల పరిశీలించిన కలెక్టర్...**

అనంతరం చెన్నారావుపేట మండలం అమినాబాద్ లో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించి రైతులు అందించిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు.రైతులకు సులభతరమైన విస్తృత సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 20 వరకు జిల్లాలో వర్ధన్నపేట మినహా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ధరఖాస్తు కోసం వచ్చే వారికి కేంద్రంలో ఏర్పాట్లు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ ఫణి కుమార్, నాయబ్ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సమాజానికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

● **ఎంపీ రవిచంద్ర**

**వరంగల్,జూన్ 6(మనం బ్యూరో):** బక్రీద్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని,ఈ పర్వదినాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం ఘనంగా జరుపుకుంటుందని, ఈ మాసంలో పవిత్ర హజ్ యాత్ర కొనసాగుతుందని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి నాడు, నేడు, ఏనాడైనా ఆచరణీయం, అనుసరణీయం అని... ప్రేమ, శాంతి,సహనం, దయ,కరుణ,సత్యం గురించి ఉద్బోధించారని చెప్పారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయని,మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతికి కృషి చేశారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ప్రార్థనా స్థలాల మరమ్మతులు, ఆధునీకరణకునిధులు అందించారని,పేద కుటుంబాలకు నూతన వస్త్రాలు బహూకరించారని



ఎంపీ రవిచంద్ర చెప్పారు.ముస్లిం మైనారిటీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గాను పెద్ద ఎత్తున గురుకులాలను నెలకొల్పారన్నారు. బాల్య వివాహాలను అరికట్టడానికి, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు షాధీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి 1,00,116 రూపాయల చొప్పున సాయమందించారని ఎంపీ రవిచంద్ర వివరించారు.విదేశాలలో ఉన్నత కోర్సులు అభ్యసించే యువతకు 20లక్షల చొప్పున ఉచితంగా అందజేశారన్నారు.ఈ పర్వదినం సందర్భంగా తెలంగాణ ముస్లిం సమాజానికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.



## ఆయిల్ ఫామ్ సాగుతో స్థిరాదాయం పొందాలి

● **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ, జూన్6(మనం ప్రతినిధి):** ఆయిల్ ఫాం తో సుస్థిర ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.గురువారం కలెక్టర్ బచ్చన్నపేట మండల కేంద్రంలోని పి ఇందిర సాగు చేస్తున్న మూడు ఎకరాల ఆయిల్ ఫామ్ తోటను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫాం సాగు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని రైతులు నష్టపోవడం జరగదని అందుచేత రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలన్నారు.ఇప్పటివరకు జిల్లాలో 2 వేల మంది రైతులు సుమారు 7000 ఎకరాలలో సాగు చేస్తున్నారని ఈ ఆర్థిక సంవత్సరంలో 2025 26 కు గాను 3,500 ఎకరాల లక్ష్యంగా పెట్టుకొని 45 మంది రైతుల 1716 ఎకరాల ను గుర్తించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయిల్ ఫాం సాగు రైతులతో మాట్లాడారు కోతుల బెడద ఉండదని వడగండ్ల వానలు వచ్చిన ఆయిల్ ఫామ్ కు నష్టం ఉండదని తెలియ చెప్పారు.కలెక్టర్ వెంట ఆయిల్ ఫామ్ ఉద్యాన అధికారి రవికాంత్ ఆయిల్ ఫెడ్ ఫీల్ అధికారి శశి తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

● **నగర మేయర్ గుండు సుధారాణి**

● **కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే కలసి ప్రారభించిన మేయర్**



**వరంగల్, జూన్ 6(మనం ప్రతినిధి):** మెగా ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. శుక్రవారం బల్దియాలోని ఇండోర్ స్టేడియంలో 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా జిడబ్ల్యుఎంసి, మెడి కవర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో పారిశుద్ధ్య, మెప్మా సిబ్బందికి ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడేతో కలసి మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు మున్సిపాలిటీలలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతోపాటు కార్యక్రమాల అమలు చేయాలని ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 పేరుతో పట్టణ స్థానిక సంస్థల్లో జూన్ రెండవ తేదీ నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు 100 రోజుల ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన ఎలాంటి విపత్తులను ఎదుర్కొనే విధంగా వరంగల్ మహా నగర పాలక సంస్థ ను నిర్మించే దిశగా చేస్తున్న కృషి లో ప్రతిరోజు 'ఒక చర్చ ఒక మార్పు' అనే నినాదంతో ముందుకెళుతున్నామన్నారు. బల్దియాలో మౌలిక సదుపాయాలు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి ప్రజలే ముందు అనే నినాదంతో స్థిరమైన పట్టణాభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మేయర్ తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందనే ఉద్దేశంతో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు.ఈ వంద రోజుల కార్యక్రమాల భాగంగా ఈరోజు పారిశుద్ధ్య, మెప్మా సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా మెడికవర్ ఆసుపత్రి సహకారంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంప్ లో డయాబెటిక్ ఆర్థో కార్డియో జనరల్ ఆరోగ్య చెకప్ లతోపాటు దానికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వయంగా డాక్టర్ ఆయిన కమిషనర్ మేయర్ కు ఆరోగ్య పరీక్షలు చేశారు.కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరాన్ని పారిశుద్ధ్య కార్మికులు మెప్మా సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రేటర్ వరంగల్ నగరాభివృద్ధిలో నగర ప్రజలు భాగస్వాములై తమ వంతు సహకారం అందించాలని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ డైరెక్టర్ వినోద్, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, కమిషనర్ అదనపు కమిషనర్ జోన, డాక్టర్ రాజిరెడ్డి, ఎం హెచ్ ఓ రాజేష్, ఇంచార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఆర్టికల్చర్ ఆఫీసర్లు రమేష్, లక్ష్మారెడ్డి,బిడాక్టర్లు సూపర్‌వైజర్లు, బల్దియా సిబ్బంది, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## గోమాతల చెంతన విష్ణు సహస్రనామ
# పఠనం అభినందనీయం

**సభ్యులకు మేయర్ చేతుల మీదుగా ఐడీ కార్డులు పంపిణీ..**

**గోవులకు గోగ్రాసం అందచేసిన మేయర్ సుధారాణి..**



**వరంగల్, జూన్ 6(మనం ప్రతినిధి):** ఏకాదశి పర్వదినాన గోశాలలో గోమాతల చెంతన విష్ణు సహస్రనామ స్తోత్రం పఠించడం అభినందనీయమని వరంగల్ మహానగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన ప్రారంభించి ప్రతీ ఏకాదశికి గిర్మాజిపేటలోని గోవిందాద్రి గోశాలలో విష్ణుసహస్ర నామం పఠనం చేస్తున్న గ్రూపు సభ్యులకు ఐడెంటిటీ కార్డులు నగర మేయర్ సుధారాణి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మేయర్ గోశాలలోని గోవులకు పచ్చి గ్రాసం, దాణా అందచేశారు. అనంతరం మేయర్ సుధారాణి మాట్లాడుతూ భగవంతుడిని భక్తుడికి దగ్గర చేసే ఏకైక మార్గం విష్ణు సహస్రనామ స్తోత్రం పఠించడం అనే సూక్తిని నమ్ముతూ సభ్యులు ఆధ్యాత్మిక వాతావరణంలో గోమాతల చెంతన గడపడం ముదావహమ న్నారు. స్ఫూర్తినిచ్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తూ సభ్యుల గుర్తింపు కోసం సుమారు 100 మందికి ఐడెంటిటీ కార్డులు పంపిణీ చేసిన నిర్వాహకులను మేయర్ అభినందించారు. చివరగా మేయర్ సుధారాణిని విష్ణు సహస్రనామ పారాయణం గ్రూపు సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వరయోగుల లక్ష్మణస్వామి, పరాశరం శ్రీనివాసాచార్య, శివరామకృష్ణ, నిర్వాహకుడు గర్నెపెల్లి సుధాకర్, సభ్యులు దివ్వెల పూర్ణ, ఆకుల రజనీ ప్రవీణ్, ఎ.రవీందర్, బుచ్చన్న, జి.ప్రవీణ్, హరి, సంతోష్, నర్సయ్య, వెంకన్న, రామేశ్వర్, ప్రకాష్, సురేష్, శంకర్, జి.మాధవి, శార్వాణి, లక్ష్మీ, లావణ్య, రాధిక పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచుటకు కృషి చేయాలి

● **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ములుగు, జూన్ 6(మనం ప్రతినిధి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచుటకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు పాఠశాల విద్యాశాఖ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని




జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ బోధనను క్షేత్రస్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి, అలాగే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన తీరును క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తూ విద్యార్థుల నమోదును పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, గ్యాదరి రమాదేవి, గుళ్ళపెల్లి సాంబయ్య, వయోజన విద్య జిల్లా కోఆర్డినేటర్ వేణుగోపాల్, స్థానిక మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, ఝాన్సీ, ఉమాదేవి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి తో రైతుల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం



● **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా షేక్**

**జనగామ, జూన్6 (మనం ప్రతినిధి):** భూభారతి (ఆర్. వో. ఆర్) చట్టంతో రైతుల సమస్యలకు శాశ్వతంగా పరిష్కార మార్గాలు చూపుతాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సు ల నిర్వహణ తీరును పరిశీలించేందుకు కలెక్టర్ నరమెట్ట మండలం వెల్దండ గ్రామపంచాయతీ ను బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలోని హై స్కూల్ ను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులు పూర్తి చేసేటప్పుడు తమ సమస్యలను వివరించి చెప్పినప్పుడే పరిష్కారం లభిస్తుంది అన్నారు.దరఖాస్తు వ్రాసేటప్పుడు తగిన ఆధార పత్రాలను అధికారులకు చూపించాలని రైతులకు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు కూడా రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలని, రైతుల సమస్యలను పూర్తి వివరాలతో రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. సదస్సుకు వచ్చే ప్రతి ఒక్కరి వద్ద దరఖాస్తు స్వీకరించాలన్నారు. ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు అధికారులు తప్పనిసరిగా విధులలో ఉండాలని అవసరమైతే సాయంత్రం 6 గంటల వరకు ఉండి రైతు సమస్యలను పరిష్కరించాలన్నారు. దరఖాస్తు చేయడం కోసం వచ్చే వారికి హెల్ప్ డెస్క్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రైతులకు తెలియజేశారు.రైతుల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ చేయమని అన్నారు. ఈ సదస్సులో ఆర్డిఓ గోపి రామ్, నర్మెట, బచ్చన్నపేట తాసిల్దార్ లు రామానుజాచారి, ఫణి కిషోర్ రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

# భూ భారతి చట్టంతో ప్రజల భూ సమస్యలు దూరం



● **జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్**

**రఘునాథపల్లి, జూన్ 6(మనం న్యూస్):** నూతన భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరమవుతాయని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలంలోని మాదారం గ్రామంలో గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన భూ భారతి (ఆర్ఓఆర్ - చట్టం) రెండో దశ గ్రామ రెవెన్యూ సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ పాల్గొని, పరిశీలించారు.ఈ సందర్భంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సుకు అయన హాజరై మాట్లాడుతూ రైతులు, ప్రజల భూ సమస్యల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజల భూ సమస్యల దరఖాస్తులను తీసుకొని, వారికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భూ భారతి చట్టాన్ని అనుసరించి ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన భూ సమస్యలకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్)ను పర్యవేక్షించి, పలు వివరాలపై ఆరా తీశారు. ఈ రెండో విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు జూన్ 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ ఈ సదస్సులను సద్వినియోగించుకొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని వెల్లడించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ మోసిన్ ముస్తాబ ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవాన్ని ప్రణాళికబద్ధంగా విజయవంతం చేయాలి

● **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**ములుగు, జూన్ 6( మనం ప్రతినిధి):** జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి అటవీ, డిఆర్డి ఓ, నీటిపారుదల, వ్యవసాయం, హార్టికల్చర్, జిల్లా విద్య, మునిసిపల్ పట్టణ అభివృద్ధి అధికారులు, పోలీసులు, పశుసంవర్ధక, ఆరోగ్యం, వైద్య కుటుంబం, విద్యుత్తు, గిరిజన సంక్షేమం/ ఐ టి డి ఏ అధికారులతో వన మహోత్సవం కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సహజ సిద్ధమైన వాయువు, సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా ప్రణాళికబద్ధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అటవీ, నీటిపారుదల శాఖల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధిహామీ పథకం ద్వారా, పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ ద్వారా కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలలో దానిమ్మ, బొప్పాయి, నిమ్మ వంటి పండ్లు, ఇతర ఉపయోగకరమైన మొక్కలను నాటాలని తెలిపారు. అటవీ శాఖ సమన్వయంతో భూమి రకాన్ని నిర్ధారించి తదనుగుణంగా అవసరమైన మొక్కలను నాటాలని, ప్రహరీగోడ వెంబడి అలంకరణ మొక్కలు, లోతట్టు ప్రాంతాలలో పెరిగే మొక్కలను గుర్తించి నాటాలని తెలిపారు. రోడ్ల వెంట అవెన్యూ ప్లాంటేషన్లో భాగంగా రావి, మర్రి, పూలు, పండ్ల మొక్కలకు ప్రాధాన్యతనిస్తూ భూముల సంబంధిత శాఖల సమన్వయంతో ప్రయోజకరమైన మొక్కలను నాటాలని, , అటవీ, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో గ్రామపంచాయతీల వారిగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేసి పరిరక్షించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉద్యానవన శాఖకు కేటాయించే లక్ష్యాలకు అనుగుణంగా పొలం గట్లపై ఉద్యానవన మొక్కలు నాటడంపై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణనపై తాత్సారం తగదు

**చిగురుమామిడి, జూన్ 6 (మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రకటించినజనగణనలో కులగణన చేపట్టే ప్రక్రియను మార్చి 2027 సంవత్సరానికి వాయిదా వేయడం బీసీ సమాజాన్నిమోసం చేయడమేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ అభిప్రాయ పడ్డారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ పోరాటాలకు స్పందించి కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి పార్టీ ఆలస్యంగానైనా కులగణన చేపడతామని ప్రకటించడం హర్షనీయమని, ఆహ్వానించదగ్గ విషయమన్నారు. కానీ కులగణన చేపట్టే కార్యక్రమాన్ని మార్చి 2027 వాయిదా వేయడం పట్ల పలు అనుమానాలకు, సందేహాలకు తావిస్తుందన్నారు. ఈ అనుమానలాన్నింటిని నివృత్తి చేయాల్సిన భాద్యత కేంద్ర ప్రభుత్వానిదని ఆయన అన్నారు. బిజెపి పార్టీ తమకు అనుకూలమైన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ బిల్లు, వక్ఫ్ బోర్డు బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులాంటివి ఎలాంటి కాల పరిమితి లేకుండా అనతి కాలంలోనే పార్లమెంట్లో ఆమోదించారన్నారు. అలాంటిది కులగణనను రెండు సంవత్సరాల కాలం పాటు వాయిదా వేయడంలో ఆంతర్యమేమిటో అర్థంకాని అంశమన్నారు. రెండేళ్ల తర్వాత చేపట్టే కులగణనకు ఇప్పుడు షెడ్యూల్ విడుదల చేయడం బిజెపి పార్టీ రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తుందనడములో ఎలాంటి సందేహం లేదన్నారు. బీసీలు అత్యధిక సంఖ్యలో ఉన్న రాష్ట్రాలు బీహార్, ఉత్తరప్రదేశ్ తమిళనాడులలో రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ ప్రయోజనాల కోసమే కులగణన ప్రకటన చేశారనేది బీసీ సమాజానికి అర్థమవుతుందన్నారు. మీ పార్టీప్రయోజనాలు ఎలా ఉన్నప్పటికీ బీసీల



సంక్షేమం పట్ల అభివృద్ధి పట్ల నిజమైన ప్రేమ ఉన్నట్లయితే తక్షణమే కులగణన ప్రక్రియను ప్రారంభించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 42శాతం రిజర్వేషన్ల బిల్లు తమిళనాడు తరహా9వ షెడ్యూల్లో చేర్చి తక్షణమే ఆమోదిస్తూ చట్ట రూపంలోకితేవాలన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు ప్రత్యేక కమిషన్ వేసి పేదరికం ఆధారంగా ఈడబ్ల్యూఎస్ లో కూడా ఏబిసిడి వర్గీకరణ చేయాలన్నారు. మహిళా బిల్లు 33 శాతములో బీసీ మహిళలకు సబ్ కోట ఏర్పాటు చేయాలన్నారు. సమగ్ర కులగణన కోసం మరియు ఓబీసీలకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయాలని, దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి ఆరు నెలలలోపే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బీసీలను ఓట్ల కోసం, సీట్ల కోసం వాడుకోవాలని చూస్తే ఉపేక్షించేది లేదని, వచ్చే నెలలో జరిగే పార్లమెంటు సమావేశాల్లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తగిన కార్యాచరణతో ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# విజయోత్సవాలకు రెండు రోజులు ఆగలేకపోయారా?



- టీఎంసీ ఎమ్మెల్యే మనోజ్ తివారీ

**స్పోర్ట్స్ డెస్క్:** ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా తొక్కిసలాట జరిగి బుధవారం 11 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఇది పూర్తిగా నిర్వాహకుల తప్పిదమే అని మాజీ క్రికెటర్, ప్రస్తుత టీఎంసీ ఎమ్మెల్యే మనోజ్ తివారీ అన్నాడు. ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా తొక్కిసలాట జరిగి బుధవారం 11 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మాజీ క్రికెటర్, ప్రస్తుత టీఎంసీ ఎమ్మెల్యే మనోజ్ తివారీ ఈ విషయమై మాట్లాడాడు. ఇది పూర్తిగా నిర్వాహకుల తప్పిదమే అన్నాడు. పెద్ద సంఖ్యలో జనం గుమిగూడితే ఎదురయ్యే ఇబ్బందుల గురించి ఆలోచించకుండానే హడావుడిగా కార్యక్రమాన్ని నిర్వహించారని అతడు విమర్శించాడు. 'ఈ విజయోత్సవాలను ఎందుకు ఒకటి, రెండు రోజుల తర్వాత నిర్వహించలేదు? అప్పుడు సరిగా నిర్వహించడానికి సమయం ఉంటుంది కదా! అభిమానుల సంఖ్యను, భావోద్వేగాన్ని ముందుగానే అంచనా వేయాలి. వేడుకల కంటే మనిషి ప్రాణానికే విలువ ఎక్కువ. అది కేవలం పొరపాటు కాదు. ఘోరమైన తప్పిదం. దీనికి అందరు ఉమ్మడిగా బాధ్యత వహించాలి' అని మనోజ్ తివారీ అన్నాడు. అలాగే 2012లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ టైటిల్ గెలిచినప్పుడు జరిగిన విజయోత్సవాల గురించి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు. 'అప్పుడు మా ముఖ్యమంత్రి ఏ మాత్రం తొందరపడకుండా, ఓ రెండు రోజులు ఆగిన తర్వాత వేడుకలు నిర్వహించారు. అలాంటి ముందు చూపున్న నాయకత్వమే విషాదాలు జరగకుండా నిరోధించగలుగుతుంది. నేను ఇక్కడ అలాంటి ప్రణాళిక ఏదీ చూడలేదు. చిన్నస్వామి స్టేడియం లోపల ఆర్సీబీ వేడుకలు జరుగుతుంటే... వెలుపల జనాలు ప్రాణాలు కోల్పోయారు' అని మనోజ్ తివారీ ఆవేదన వ్యక్తం చేశారు.

# విజయోత్సవాల కంటే.. జనం ప్రాణాలు ముఖ్యం

- ఆర్సీబీ యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలి
- బెంగళూరు దుర్ఘటనలో ఆర్సీబీ యాజమాన్యంపై గంభీర్ ధ్వజం

స్పోర్ట్స్ డెస్క్: బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా (జూన్ 4న) జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనపై యావత్ క్రీడా ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ ఘటనపై టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా స్పందించాడు. మృతులకు సంతాపం తెలుపుతూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశాడు. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టీమిండియా ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు బయల్దేరుతున్న సందర్భంగా గురువారం బీసీసీఐ హెడ్ క్వార్టర్స్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఇందులో గిల్‌తో పా టు పాల్గొన్న గంభీర్ విలేఖరి అడిగిన ఓ ప్రశ్నకు బదులిస్తూ ఇలా అన్నాడు. ముందుగా నేను రోడ్ షోలకు వ్యతిరేకం. 11 మంది ప్రాణాలు కోల్పోవడం అంటే మామూలు విషయం కాదు. విజయోత్సవాల కంటే జనం ప్రాణాలు ముఖ్యం. రోడ్ షో విజయవంతంగా నిర్వహించే సామర్థ్యం లేకపోతే నిర్వహించకుండా ఉండాల్సింది. ఈ ఘటనకు ఆర్సీబీ యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలి. గెలుపు సంబరాలు చేసుకోవద్దని నేను అనను. కానీ, దానికీ ఓ పద్ధతి ఉంటుంది. ఇతరుల ప్రాణాలు రిస్క్ అయ్యే విధంగా సంబరాలు ఉండకూడదు. ఇంత ప్రాణ నష్టం కలిగించిన రోడ్ షోలను భవిష్యత్తులో నిర్వహించకూడదు. కాగా, ఆర్సీబీ 18 ఏళ్ల ఐపీఎల్ జర్నీలో తొలి సారి టైటిల్ సాధించిన విషయం తెలిసిందే. ఈ సీజ న్ ఫైనల్లో ఆ జట్టు పంజాబ్‌పై విజయం సాధించి, తమ తొలి ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ క్రమంలో ఆర్సీబీ



యాజమాన్యం తమ జట్టు గెలుపు ను ఘనంగా సెలబ్రేట్ చేసుకోవాలని భావించింది. ట్రోఫీ గెలిచిన మరుసటి రోజు బెంగళూరులో ఓపెన్ టాప్ బస్‌లో పరేడ్ నిర్వహించాలని ప్లాన్ చేసింది. అయితే దీనికి పోలీసుల అనుమతి లభించక పోవడంతో చిన్నస్వామి స్టేడియంలో ఆటగాళ్ల సన్మాన కార్యక్రమానికి పూనుకుంది. ఇది కాస్తా విషాదాంతంగా ముగిసింది. ఆటగాళ్ల సన్మాన కార్యక్రమం గురించి తెలిసిన వెంటనే లక్షల సంఖ్యలో అభిమానులు స్టేడియం వద్ద గుమికూడారు. స్టేడియం లోపలికి వెళ్లడానికి ఉచిత పాసులు ఇస్తున్నారని ప్రచారం జరగడంతో అభిమానులు ఒక్కసారిగా ఓ ప్రాంతం వద్దకు దూసుకువచ్చారు. ఈ క్రమంలో భారీ తొక్కిసలాట జరిగింది. ఇందులో 11 మంది ప్రాణాలు కోల్పోగా, 50 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో 13 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు గల యువకులు, మహిళలు, చిన్న పిల్లలు ఉన్నారు.

# ఐపీఎల్ 2025 బెస్ట్ జట్టు ప్రకటన

- కెప్టెన్ శ్రేయస్ అయ్యర్..

స్పోర్ట్స్ డెస్క్: ఐపీఎల్ 2025 సీజన్ జూన్ 3న జరిగిన ఫైనల్‌తో ముగిసింది. ఫైనల్లో ఆర్సీబీ పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఛాంపియన్‌గా అవతరించింది. ఐపీఎల్‌లో ఆర్సీబీకి ఇది తొలి టైటిల్. 18 ఏళ్ల ప్రస్థానంలో ఆ జట్టు మూడు సార్లు ఫైనల్‌కు చేరినా రన్నరప్‌తో సరిపెట్టుకుంది. నాలుగో ప్రయత్నంలో ఆ జట్టు టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. పంజాబ్ విషయానికొస్తే.. ఈ జట్టు 11 ఏళ్ల తర్వాత ఫైనల్‌కు చేరింది. రెండో ప్రయత్నంలోనూ ఆ జట్టుకు నిరాశే మిగిలింది. సీజన్ ఆధ్యంతం అద్భుతంగా రాణించినా పంజాబ్ తుది మెట్టుపై బోల్తా పడింది. కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఆ జట్టును గెలిపించేందుకు విఫలయత్నం చేశారు. ఫైనల్లో ఓడినా పంజాబ్ మంచి మార్కులే కొట్టేసింది. ప్రధానంగా ఆ జట్టు కెప్టెన్ శ్రేయస్ విమర్శకుల ప్రశంసలు కూడా అందుకున్నాడు. శ్రేయస్ ఐపీఎల్‌లో మూడు వేర్వేరు ఫ్రాంచైజీలను ఫైనల్‌కు చేర్చిన తొలి కెప్టెన్‌గా చరిత్రకెక్కారు. ఇదిలా ఉంటే, ఐపీఎల్ 2025 టీమ్ ఆఫ్ ద టోర్నమెంట్‌ను తాజాగా ప్రకటించారు. ఈ జట్టుకు సారథిగా పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఎంపికయ్యాడు. ఈ జట్టులో ఈ సీజన్ స్టార్లందరికీ చోటు దక్కింది. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాత్రం ఈ జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు.

ఈ జట్టులో అత్యధికంగా నలుగురు ఆర్సీబీ ఆటగాళ్లకు చోటు దక్కింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి సహా జితేశ్ శర్మ, కునాల్ పాండ్యా, జోష్ హాజిల్‌వుడ్ చోటు దక్కించుకున్నారు. వికెట్ కీపర్‌గా జితేశ్ శర్మ ఎంపికయ్యాడు. ఇంపాక్ట్ సబ్‌గా సీఎస్‌కే స్పిన్నర్ నూర్ అహ్మద్‌ను ఎంపిక చేశారు.



ఈ జట్టుకు ఓపెనర్లుగా విరాట్ కోహ్లి, గుజరాత్ ఆటగాడు సాయి సుదర్శన్ ఎంపిక కాగా.., వన్‌డౌన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఆటగాడు నికోలస్ పూరన్, నాలుగో స్థానంలో ముంబై విధ్వంసకర బ్యాటర్ సూర్య కుమార్, ఐదో స్థానంలో శ్రేయస్ అయ్యర్, ఆరో స్థానంలో జితేశ్ శర్మ, ఏడో ప్లేస్‌లో శశాంక్ సింగ్, ఆల్ రౌండర్ల కోటాలో కునాల్ పాండ్యా, స్పెషలిస్ట్ పేసర్లుగా బుమ్రా, హాజిల్‌వుడ్, ప్రసిద్ధ్ కృష్ణ ఎంపికయ్యారు.

ఈ సీజన్‌లో అత్యుత్తమ ప్రదర్శనలు కనబర్చిన ఆటగాళ్లతో ఈ జట్టు ఎంపిక జరిగింది. పంజాబ్ లోయర్ మిడిలార్డర్ బ్యాటర్ శశాంక్ సింగ్‌కు ఈ జట్టులో అనూహ్యంగా చోటు దక్కింది.

**ఐపీఎల్ 2025 టీమ్ ఆఫ్ ద టోర్నమెంట్..**

విరాట్ కోహ్లి, సాయి సుదర్శన్, నికోలస్ పూరన్, సూర్య కుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), జితేశ్ శర్మ (వికెట్ కీపర్), శశాంక్ సింగ్, కునాల్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా, జోష్ హాజిల్‌వుడ్, ప్రసిద్ధ్ కృష్ణ, నూర్ అహ్మద్ (ఇంపాక్ట్ ప్లేయర్)

# వేడుకగా అక్కినేని అఖిల్ వివాహం

- హాజరైన సినీ తారలు

సినిమా డెస్క్: నటుడు అఖిల్ అక్కినేని వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. తన ప్రియురాలు జైనబ్ రవ్జీతో ఆయన వివాహం ఒక పండుగగా జరిగింది. తన బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్‌బై చెప్పేశారు నటుడు అఖిల్ అక్కినేని. శుక్రవారం తెల్లవారు జామున ఆయన వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. తన ప్రియురాలు జైనబ్ రవ్జీతో ఆయన వివాహం వేడుకగా జరిగింది. హైదరాబాద్‌లోని నాగార్జున నివాసంలో జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, చిరంజీవి కుటుంబం, రాజమౌళి తనయుడు కార్తికేయ, దర్శకుడు ప్రశాంత్ నీల్, నటుడు శర్వానంద్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. జూన్ 8న రిసెప్షన్ జరగనుంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరగనున్న ఈ వివాహ విందుకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరు కానున్నారు.



**ఎవరీ జైనబ్..?**

ఢిల్లీకి చెందిన జైనబ్ థియేటర్ ఆర్టిస్ట్ మాత్రమే కాదు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ కూడా. ఇండియాలోనే కాదు దుబాయ్, లండన్‌లోనూ ఆర్టిస్ట్‌గా ఆమె రాణించారు. రెండేళ్ల క్రితం అఖిల్‌తో మొదలైన పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో ఒక్కటయ్యారు. జైనబ్ తండ్రి జుల్ఫీ రవ్జీ, నాగార్జున కుటుంబాల మధ్య కొన్నేళ్లుగా స్నేహ బంధం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి.



# మేం అనుకున్నట్టుగా జరగలేదు.. కానీ..!



- ఎమోషనల్‌గా ప్రీతి జింటా..
- ఐపీఎల్ సీజన్ ప్రయాణం అద్భుతం

**స్పోర్ట్స్ డెస్క్:** ఎలాంటి అంచనాలు లేకుండా ఈ ఐపీఎల్ సీజన్‌లో అడుగుపెట్టిన పంజాబ్ కింగ్స్ అద్భుతంగా రాణించారు. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ టేబుల్ టాపర్‌గానూ నిలిచారు. కానీ, ఫైనల్‌లో తృటిలో కప్‌ను చేజార్చుకున్నారు. అయితేనేం, ఆ జట్టును తక్కువ చేయలేం. ఈ నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ జట్టు సహా యజమాని, బాలీవుడ్ నటి ప్రీతి జింటా ఎమోషనల్ పోస్టు పెట్టారు. తాజా ఐపీఎల్ సీజన్ మేం అనుకున్నట్లుగా ముగియలేదు కానీ.. ఈ ప్రయాణం మాత్రం సూపర్ అంటూ సుదీర్ఘంగా రాసుకొచ్చారు.

''మా యువ జట్టు పోరాటం, ధైర్యం ఎంతో నచ్చింది. ఈ ప్రయాణం మేం అనుకున్నట్టు జరగనప్పటికీ.. అద్భుతంగా ఉంది. ఎంతో స్ఫూర్తినిచ్చింది. మా కెప్టెన్ జట్టును నడిపించిన తీరు.. ఈ ఐపీఎల్ అన్‌క్యాప్‌డ్ ఆటగాళ్ల ప్రదర్శన గొప్పగా ఉంది. ఈ ఏడాది కూడా ఎంతో ప్రత్యేకం. గాయాలు, ఇతర కారణాలతో కీలక ఆటగాళ్లను కోల్పోయాం. టోర్నమెంట్‌లో విరామం.. స్వరాష్ట్రంలో జరగాల్సిన మ్యాచ్‌లు ఇతర రాష్ట్రాలకు మారడం వంటి పరిస్థితుల్లో కూడా రికార్డులు బద్దలుకొట్టాం. దశాబ్దం తర్వాత పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో నిలిచాం. ఎంతో ఉత్సుకతతో నిండిన ఫైనల్‌లో చివరి వరకు పోరాడాం. మా వాళ్లు కప్పును ఇంటికి తీసుకెళ్లలేకపోవచ్చు కానీ.. వారు మా అందరి హృదయాలను గెల్చుకున్నారు. ఈ టోర్నమెంట్ అంతటా గొప్ప ప్రదర్శన చేసిన పంజాబ్ కింగ్స్‌లోని ప్రతి క్రీడాకారుడిని చూసి గర్విస్తున్నా. మా బృందంలోని ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజే స్తున్నా'' అని ఇన్‌స్టా పోస్టులో పేర్కొన్నారు. దీనిపై నెటిజన్లు స్పందించారు. ఈ పోస్టు చూస్తుంటే కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయని, 2026 కోసం వేచి చూస్తున్నామంటూ కామెంట్లు పెడుతున్నారు. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ.. ఐపీఎల్ తొలి టైటిల్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ముద్దాడిన విషయం తెలిసిందే.

# రాత్రి వేళ ప్రత్యేక సెట్లో.. పెద్ది



'పెద్ది'గా కథానాయకుడు రామ్‌చరణ్ ప్రేక్షకుల్ని పలకరించనున్నారు. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటున్న ఈ సినిమా తాజాగా హైదరాబాద్‌లో మరో కొత్త షెడ్యూల్‌ని ప్రారంభించుకుంది. ప్రత్యేకంగా సిద్ధం చేసిన సెట్లో పూర్తిగా రాత్రి పూట సాగే ఈ షెడ్యూల్‌లో రామ్‌చరణ్‌పై కీలక సన్నివేశాలతో పాటు ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఇది క్రీడా నేపథ్య అంశాలతో ముడిపడి ఉన్న బలమైన భావోద్వేగాలతో నిండిన యాక్షన్ డ్రామా. చరణ్ ఇందులో ఆట కూలీగా రా రస్టిక్ పాత్రలో కనిపించనున్నారు. ఇది వచ్చే ఏడాది మార్చి 27న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి సంగీతం: ఏఆర్ రెహమాన్, ఛాయాగ్రహణం: ఆర్.రత్నవేలు.



# మరోసారి 'హరిహర వీరమల్లు' వాయిదా!

**సినిమా డెస్క్:** పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తోన్న సరికొత్త చిత్రం 'హరిహర వీరమల్లు'. జ్యోతికృష్ణ, క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఏఎం రత్నం నిర్మాత. ఇప్పటికే ఈ సినిమా పలుమార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. జూన్ 12న ఇది విడుదలవుతుందని భావించిన అభిమానులకు మరోసారి నిరాశ ఎదురైంది. 'హరిహర వీరమల్లు' మరోసారి వాయిదా పడినట్లు టీమ్ తాజాగా అధికారికంగా ప్రకటించింది.

**ఫొటోగ్రాఫర్లపై ఆగ్రహం.. వైరల్ వీడియోపై రానా క్లారిటీ**

''అచంచలమైన ఓపిక, నమ్మకంతో 'హరిహర వీరమల్లు' సినిమాకు తోడుగా నిలిచిన అభిమానులు, శ్రేయోభిలాషులు, సినీ ప్రేమికులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. గతంలో ప్రకటించిన విధంగా జూన్ 12వ తేదీకి ఈ చిత్రాన్ని మీ ముందుకు తీసుకురావడానికి అవిశ్రాంత ప్రయత్నాలు చేస్తున్నాం. ఎంతో శ్రమించినప్పటికీ వివిధ కారణాల వల్ల ఆ రోజు సినిమాని విడుదల చేయలేకపోతున్నాం. కష్టమైనప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. పవన్ కల్యాణ్ ఇమేజ్‌ను దృష్టిలోఉంచుకుని దీనిని మరింత గొప్పగా తీర్చిదిద్దాలనేది మా ఆలోచన. ప్రతి ఫ్రేమ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నాం. అందుకే మేము మరికొంత సమయం తీసుకుంటున్నాం. మీ ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నాం'' అని టీమ్ ప్రకటించింది. సోషల్ మీడియా వేదికగా జరిగే ప్రచారాలను ఏమాత్రం నమ్మొద్దని కోరింది. సినిమాకు సంబంధించిన విషయాలను తామే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పింది. అంతే కాకుండా త్వరలోనే ట్రైలర్ రిలీజ్ కానుందని, విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తామని టీమ్ వెల్లడించింది. హిస్టారికల్ యాక్షన్ మూవీగా ఈ సినిమా సిద్ధమవుతోంది. నిధి అగర్వాల్ కథానాయిక. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. కీరవాణి స్వరాలు అందిస్తున్నారు. రెండు భాగాల్లో దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.



# ప్రేమకు వయసెందుకు.. మనసుండగా...

## పరివారక్ మనోరంజన్‌పై... అదితీ రావ్ హైదరీ...

ప్రేమకు వయసెందుకు, మనసే కదా ప్రధానం.. అంటున్నారు.. ప్రముఖ బాలీవుడ్ నటులు. అదేంటో చూద్దాం. ప్రేమకు వయసుతో సంబంధం ఉందా? అంటే.. 'లేదు.. వయసు కాదు మనసే ముఖ్యం' అంటున్నారు బాలీవుడ్ విలక్షణ నటుడు పంకజ్ త్రిపాఠి, అదితీ రావ్ హైదరీ. వీరిద్దరేంటి? ప్రేమ గురించి మాట్లాడుకోవడమేంటని అనుకుంటున్నారా? ఇదంతా రాబోయే సినిమా 'పరివారిక్ మనోరంజన్' కోసమే. పంకజ్, అదితీ జంటగా నటిస్తున్న చిత్రమిది. వరుణ్ వి.శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటిస్తూ.. ఇన్‌స్టా వేదికగా ఫొటోలను పంచుకుంది చిత్ర బృందం. ''లైట్స్, కెమెరా.. పరివారిక్ మ్యాడ్‌నెస్ మొదలైంది. లఖ్‌నవూలో చిత్రీకరణ ప్రారంభమైంది. మునుపెన్నడూ చూడని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రమిది''ని వ్యాఖ్యలు జోడించింది. వయసుతో సంబంధం లేకుండా ప్రేమలో పడిన ఓ జంట చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని తెలిపాయి చిత్ర వర్గాలు. ఈ సందర్భంగా అదితీ మాట్లాడుతూ.. ''నేను స్క్రిప్ట్ చదివినప్పుడు నవ్వకుండా ఉండలేకపోయా. ఇలాంటి కథలు చాలా అరుదుగా వస్తుంటాయి. ఊహించని మలుపులు, కామెడీతో అందరినీ మెప్పిస్తుందీ చిత్రం. పంకజ్‌తో కలిపి మొదటి సారి కలిసి పనిచేయడం సంతోషంగా ఉంద''ని చెప్పుకొచ్చింది. వినోద్ భానుశాలి, హిమాన్షు మెహ్రా నిర్మిస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.